



ఆంధ్రసచిత్రవార

పత్రిక

3-5-63

25 నయాపైసలు


అన్నపూర్ణా వారి
చదువుకున్న అమ్మాయిలు
నిర్మాత డి.మధుసూదనరావు B.A.
శ్రీ సారథీ స్టుడియోస్ హైదరాబాద్
దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు
నవయుగ విడుదల
61


శ్రేష్ఠతలో విశిష్టమైన కాఫీ
Fresh Fragrant & Delicious
ANDHRA
Coffee
Quality is our Motto
ఆహ్లాదమైనసువాసన
దివ్యమగురుచి
G.V. RAO. G.N.T.
ఆంధ్రా కాఫీ యిండస్ట్రీ
H.O. గుంటూరు-2.

తెరమీద-తెరవెనుక

"తారాపథాన్నందుకున్న అందాల భామ కృష్ణ కుమారి" అని వ్రాసేకంటే— "తారా పథాన్నందుకున్న సుకుమారి కృష్ణకుమారి" అని వ్రాస్తే అందం ఉట్టిపడేది.

రెడ్డి హేమగిరి శేషగిరిరావు (బొంబాయి.)

* * *

ఈ శీర్షికలో కుమారి కృష్ణ (సు) కుమారితో ఇంటర్వ్యూ చదివాను. ఈమె రకరకాల పాత్రలలో నటించిన ఎన్నో జానపద, పౌరాణిక, సాంఘిక చిత్రాలు వచ్చినా ఈ మధ్య ఈమె నటించిన భార్యాభర్తలు, కులగోత్రాలు చిత్రాలు ప్రేక్షకుల మన్ననలను ప్రభుత్వ బహుమతుల నందుకొని తెలుగు చలనచిత్రరంగంలో ఒక అత్యుత్తమ కథానాయకురాలిగా ఆమెకొక విశిష్ట స్థానాన్ని సమ

'గమనిక'

ఆంధ్ర సచిత్ర వార పత్రికలో పడిన 'కాలచక్రం' కథ రచయిత "రమ" దయచేసి వారి ప్రస్తుతం ఎడ్రసు తెలుపుతూ మాకు వ్రాయ గోరుతాము.

సంపాదకుడు,
ఆంధ్ర సచిత్ర వారపత్రిక.

కూర్చి పెట్టాయి. ఈ శీర్షికలోని వ్యాసాలు యువ నటీనటులు ఉత్సాహంతో ముందుకు పోవటానికి ఎంతైనా తోడ్పడుతాయి. కృష్ణకుమారి గారికి నా శుభాకాంక్షలు.

వర్ప భాను (ఖమ్మంమెట్టు)

మన ఉత్తమ హాస్యనటుడు శ్రీ రేలంగిని గురించిన వ్యాసము తియ్యగా, హాయిగా భలే మజాగా ఉందిలే.

ఇష్ట సత్యనారాయణ (నెల్లూరు)

కథలు

క్రిందటి రెండు వారములలో మీ వార పత్రికలో ప్రచురించిన శ్రీ ఆదివిష్ణుగారి "మనసు" చాల బాగుంది. ప్రస్తుత లోకాన్ని దృష్టి పథంలో పెట్టుకొని వ్రాసిన కథను చదవటం ఇదే మొదటి సారి. శంకరంవలె ఒక పుష్పాన్ని ఆశించి, అది పరాధీనమైందని తెలిసిన తరువాత చింతించి, విధి బలీయం వల్ల నలిగిపోతే మతిభ్రమించిన మనుష్యులు లేకపోలేదు.

యం. గోపాల కృష్ణమూర్తి (అనంతపూర్)

* * *

"బ్రతుకలేనివాడు" కథ చాలాబాగుంది. చక్కని శైలిలో వ్రాసిన ఈ కథను మళ్ళీమళ్ళీ చదవాలని అనిపిస్తుంది.

మహీపతి భుజంగా (ఖమ్మంమెట్టు)

19—4—63 [illegible]

ఉత్తరాలు

దించాము. శ్రీ పి. ప్రభాకర్ తీసిన ఫోటోలు చాలా ఆకర్షణీయముగా యున్నవి.

జిక్కిరావు (ఖమ్మం)

* * *

అలపాటి లక్ష్మీనరసింహారావుగారు కథ వ్రాయటంలో సంభాషణలను పాత్రోచితంగాను, రసవత్తరం గాను చిత్రించారు. సవీన ప్రపంచములో

జరుగు చున్న [illegible] చేసినారు.

బొప్పూరి రామారావు (సర్పరావుపేట

కార్టూన్


19—4—63వ తేది పత్రికలో 4 పేజీలో శ్రీ కృష్ణగారు వేసినటువంటి క్ష్టార కార్టూన్ చూడగానే అప్పుడే పరీక్షనుంచి ఎం వచ్చిన నా అలసటంతా ఒక్కసారిగా పోయి కనుక చిత్రకారునికి నా ధన్యవాదములు!

టి. నారాయణ (కర్నూలు)

తెరమీద-తెరవెనుక
వచ్చేవారమే!

- తెలుగు, తమిళం రెండు భాషలకు తానే మేటి నటియై రాణించిన తార ఎవ్వరు?
- బరువైన వేషాలను సులువుగా, గంభీరమైన పాత్రలను కరతలామలకములుగా నిర్వహించే తార అభిప్రాయాలు ఎలా వుంటాయి?

గృహిణిగా, తెర జీవితంలో రాణిగా, రాణించే ప్రఖ్యాత తార 'యింటర్వ్యూ' "సచిత్రవ్యాసం" లో చదవండి.



STUDIO Roopkala
తప్పక చూడండి
వాల్టా ప్రొడక్షన్సు
పరువు-ప్రతిష్ఠ
కథ, స్క్రీన్‌ప్లే & డైరెక్షన్
మానాపురం అప్పారావు
నిర్మాత
జూపూడి వెంకటేశ్వర్రావు
ఆంధ్ర సీడెడ్. నైజాం.. వాణీ రిలీజ్
TARAKA

ఆంధ్రసచిత్రవార పత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

*

శుక్రవారం : 3—5—63
శోభకృన్నామ సం॥ వైశాఖ మాసం॥ శుద్ధ॥ దశమి
సంపుటము 55 సంచిక 35
స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

*

ఒక సంవత్సరం చందా
వివరాలు


ఇండియా రూ. 13.00 ఇతర దేశాలు: ఓడమీద Sea Mail రు. 20.00. (విమానం ద్వార (Air Mail): బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు— రూ. 114.00. అమెరికా రూ. 176.50. ఆస్ట్రేలియా 135.00.)

*

విడి ప్రతి : 25 న.పై.
సంవత్సర చందా : 13-0-0.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7. తంబుచెట్టి వీధి, మద్రాసు-1



'గుమ్మడి.' (ఫోటో: ప్రభాకర్)

మనలోమాట

ఈ సంచికలో శ్రీ కేలంగి వెంకట్రామయ్యగారి పాత చిత్రాలలో బొమ్మలు మరికొన్ని వేశాము. వాటిలో కొన్ని ఇంతవరకూ అచ్చుకా లేదు. శ్రీ కేలంగి వేసిన 175 చిత్రాల జాబితా కావాలంటూ కొందరు వ్రాస్తున్నారు! ఇది మేము ఇవ్వలేము కాని ఆ చిత్రాలలో సుమారు ఇరవయితప్ప మిగిలినవన్నీ తెలుగువే.........

*　*　*

వచ్చేవారం తెరమీద-తెరవెనుక వ్యక్తినిగురించిన ప్రకటన ఈ వారం ఆంధ్రసచిత్ర వారపత్రిక 3 వ పేజీలో చూడవచ్చు

*　*　*

'తామర కొలను' నవల కన్నడ భాషనుంచి అనువాదం అనేవిషయం పాఠకులు గమనించాలి! సంభాషణ మూలంలో ఎలా ఉంటే తెలుగులో కూడా అలాగే ఉంటుంది..........

*　*　*

బొంబాయి సినిమా తారల వ్యాసాలు మరికొన్ని త్వరలో ప్రచురించ పోతున్నాము. వివరాలు వేరే ప్రకటనలలో ఇస్తాము!

'తెరమీద-తెరవెనుక' శీర్షి
'వర్థమాన' నటీ నటులను గు
వ్రాయటంలేదని కొందరు పా
వ్రాస్తున్నారు. 'చిత్రవ్యక్తులు'
శీర్షికక్రింద వీరిలో చాలామ
గురించి వ్రాసిన విషయం
మర్చిపోయి ఉంటారు!


*　*　*

లోకంపోక



'అబ్బాయిలూ! లంచాలు తి
అనేది ఒక కళ. అందులోకి
సారాయి చెయ్యడమంత గట్టి కళ
ఏమారివుంటే జైలు ప్రాప్తి తప్ప
జాగ్రత్త!'

విషయానుక్రమణిక



హిందీమూఢ వాది
ఉత్తరం
దక్షిణాంధ్రకు నెహ్రూ గారి హామీలు
బాం బూంయ్! సాయం! సాయం!
కాంగ్రెసు
హిందీ మూఢ ఆలోచనలు
కాస్త అంతరాత్మ బాధ వినవయ్యా!
అది నాకు లేదయ్యా!
లంచగొండితనం
లోక్ సభకు సమర్పించే ఆడిట్ రిపోర్టు విమర్శనాత్మకంగా ఉంది
దుబారా
ప్రభుత్వ సంస్థలు

ఇండియన్ ఆయిల్ కంపెనీ ఇండియన్ రిఫైనరీల పైన అంచనాల సంఘం నివేదిక తీరు

శ్రీకృష్ణ

సుమారు ఓ వందేళ్ల క్రిందటి సంగతి: డెర్బీ ప్రభువు గౌరవ ఎ. ఎఫ్. స్టాన్‌లీని బ్రిటిష్ ప్రభుత్వం ఆర్థిక మంత్రిగా నియమించుకుంది. దీనిపైన వ్యాఖ్యానిస్తూ శ్రీ గ్లాడ్‌స్టన్ "శ్రీ స్టాన్లీ నిజంగా తెలివైనవాడే కాని, డెర్బీ సంస్థానపు ప్రభువు పదవికి వారసుడైన వ్యక్తి ఆర్థిక మంత్రిగా పొదుపులకు అలవాటుపడే స్థాయికి దిగి—రాగలడా అని సందేహము" అన్నాడు. ఒకప్రక్క పన్ను చెల్లింపుదారులకు పుష్కలంగా డబ్బుండాలనే వ్యక్తి, ఇంకో పక్క పొదుపు చెయ్యాలనే పదవికి వస్తే ఏర్పడే చిక్కులు గమనించిన అంతర్యం శ్రీ గ్లాడ్‌స్టన్ వ్యాఖ్యలో కన్పిస్తుంది.

అయితే, ఆరోజుల పరిస్థితి మారిపోయింది. అధికమైన పొదుపు చేయాలనే ప్రయత్నాలలో పొదుపు సంగతి దేవు డెరుగు! అసలు విధులకే అవకతవకలు ఏర్పడుతున్నాయి. అంచనాలు సరిగా ఉన్నవో లేదో కొంచెం నిశితంగా పరిశీలిద్దామనే ఆసక్తి అటు బ్రిటన్ పార్లమెంటు సభ్యులకు గానీ, ఇటు మన పార్లమెంటు సభ్యులకు గానీ ఆవగింజంతయినా లేదు; అంచనా లన్నిటినీ ఏవిధమైన పరిశీలన లేకుండానే టూకీగా ఆమోదించటం తప్ప.

ఆర్థికమైన అంచనాలు, ఆడిట్ లెక్కలు సరిగా ఉన్నాయేమో పరిశీలించే బాధ్యతను ప్రభుత్వం పబ్లిక్ అకౌంట్స్ సంఘానికీ, అంచనాల సంఘానికీ అప్పగించింది. ఆ సంఘాల నివేదికలను తగినంత శ్రద్ధతో పరిశీలించకపోవటం జరిగింది. పార్లమెంటులో ఇంతవరకు కనీసం దాని ప్రసక్తైనా లేదు! ఈ పరిస్థితివల్ల ఈ సంఘాలు చాలా ఇరుకున పడిపోయాయి. స్వాతంత్ర్యానికి పూర్వపు రోజుల్లో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదికను తప్పకుండా కేంద్ర శాసన సభలో చర్చించేవారు. ఆ రోజులే వేరు మరి!

నూనె మంత్రిత్వశాఖకు కావలసిన పద్దులపై చర్చ జరుగుతున్న అదనులోనే అంచనాల సంఘం, ఇండియన్ ఆయిల్ కంపెనీ, ఇండియన్ రిఫైనరీస్ లిమిటెడ్‌లపైన నివేదికను సమర్పించింది.

ఇండియన్ రిఫైనరీస్ లిమిటెడ్ సంస్థపై నివేదికలో ఇలా అంచనాల సంఘం పేర్కొంది:

"నూనె, సహజ ఇంధనాల శాఖ కార్యదర్శి సాక్ష్యం చెప్తూ, పెట్రోలియం పరిశుద్ధికి, వర్తకానికి కలిపి, ఇప్పుడున్న రెండింటికి బదులు ఒకే సంస్థ ఉంటే బాగుంటుందనే సూచనను ఆమోదించారు."

ఇలాంటి ఏకీకరణంవల్ల ఒకే పరిశ్రమకు చెందిన రెండు శాఖల మధ్య ఇప్పటికన్న ఎక్కువ సహకారము, అపార్థ రాహిత్యము కలగటమే గాక, ఆర్థికంగా కూడా ఎంతో లాభం కలుగుతుంది. ఆ కార్యదర్శి చెప్పిన మాటలతో, ఇండియన్ రిఫైనరీస్ లిమిటెడ్, ఇండియన్ ఆయిల్ కంపెనీ లిమిటెడ్‌ల మేనేజింగ్ డైరెక్టర్లు కూడా ఏకీభవించారు.

"గుజరాత్ రాష్ట్రంలో కొయాలీవద్ద నెలకొల్పనున్న నూనె—శుద్ధి శాలను, నూనె—సహజ ఇంధన వాయువుల సంఘం నడుపుతుందని చర్చలో వెల్లడయింది. నూనె—శుద్ధి శాలలన్నీ ఒకే సంస్థ అజమాయిషీ క్రింద ఉంటే, పరిపాలన సవ్యంగా జరగటానికి వీలుంటుందనే అభిప్రాయాన్ని భారత నూనె—శుద్ధి శాలల మేనేజింగ్ డైరెక్టర్ వెల్లడించారు."

దక్షిణ భారతంలో ఏర్పడబోయే నూనె— శుద్ధి శాలను "ఒక సమైక్య నిర్వహణం క్రిందికి తీసుకు రావాలని" అంచనాల సంఘం కూడా సిఫార్సు చేసింది.

"అంచనాల సంఘం తాలూకు పరిశోధక సంఘం 1962 జులైలో నున్మతి నూనె—శుద్ధి కర్మాగారాన్ని సందర్శించినప్పుడు, ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టరు అంచనాల సంఘంకు వివరిస్తూ, కలకత్తాలాంటి తీర ప్రాంతంలో కాక, మధ్యలో నూనె పరిశుద్ధి శాలను నెలకొల్పటంవల్ల వివిధ యంత్ర పరికరాలను కలకత్తానుండి నున్మతికి తీసుకు రావటంతో సుమారు 60 లక్షల రూపాయలు అదనపు ఖర్చు తగిలిందని అన్నారు. పైగా, ఇక్కడి ఉత్పత్తులను అస్సాం బైటకు పంపే ప్రయత్నంలో రవాణా ఖర్చుల క్రింద సాలుసరి సుమారు రు. 90 లక్షలు నష్టం కూడా ఉంది."

"నూనె—శుద్ధి శాల మేనేజింగ్ డైరెక్టరు తమ సాక్ష్యంలో, బ్రహ్మపుత్రా నదికి వచ్చిన వరదలవల్ల పరిశుద్ధి శాలలో ఉత్పత్తులకు కూడా కొంత విఘాతం ఏర్పడినట్లు, సాంకేతికంగా చూస్తే, అసలు నున్మతిలో ఈ నూనె—పరిశుద్ధి శాలను నెలకొల్పనే కూడదనీ, అందుకు ముఖ్యమైన కారణం, అక్కడనుండి రవాణాలో జరిగే అత్యధిక వ్యయం అవసరమవుతుందనీ అన్నారు. ఇలాంటివి, ఇంకా తదితర కారణాలవల్ల పని సరిగ్గా జరక్క, గత ఏడాది రు. 70 లక్షల నష్టం ఏర్పడింది.

"ముడి—నూనె నిర్దేశంలో ఏర్పడిన మార్పు దృష్ట్యా, పరిశుద్ధి శాలలోని ఉత్పత్తి పథకంలో మార్పులు తీసుకురావలసిరావటం నిజంగా విచారించతగ్గ విషయం. ముడి—నూనె నిర్దేశంలో మార్పులు రావడం అసాధారణమేం కాదు గనుక, ఉత్పత్తి పథకాన్ని ఏర్పరచే—ముందుగానే ఈ విషయాన్ని నూనెశుద్ధి కర్మాగారం సలహాదారులు శ్రద్ధగా ఆలోచించి ఉండాల్సిందని ఈ సంఘం అభిప్రాయపడుతున్నది."

బరౌనీ నూనెశుద్ధి శాలను గూర్చి సంఘం ఇలా పేర్కొంది: "సంఘం ఎదుట సాక్ష్యం ఇస్తూ మేనేజింగ్ డైరెక్టరు, నూనె ప శాలను గంగానదికి ఉత్తరపు టొడ్డున నెల లని ప్రభుత్వం నిర్ణయించినట్లూ, ఇప్ప చోట నూనె పరిశుద్ధి శాలను నెలకొల్పాలని మిలా చేసిన నిర్ణయంవల్ల, మట్టి పనికి—1 కోట్లు, భారీ పునాదులకు. 20 కోట్లు, సి నిర్మాణానికి: 0.70 కోట్లు—మొ రు. 2.17 కోట్లు అదనంగా అయి తెల్పారు. అంటే, గంగానది ఉత్తరపుట నెలకొల్పాలనుకోవటంవల్ల మట్టి — రు. 76 లక్షలు, గట్టి పునాదులకు రు. లక్షలు అదనంగా కావల్సివచ్చింది. ఈ పరి శాలను ఇంకేచోటికైనా మార్చిఉంటే, ఈ నపు ఖర్చు నివారించ వీలయ్యేది. నాహర్‌కా బరౌనీ నూనె గొట్టాలతోపాటు ఇంకా ఏమైనా అనువైన స్థలాల కోసం ఇంకా ప నలు సాగించాలని రష్యనులు సిఫార్సు చేయ ప్రస్తుతం పరిశుద్ధిశాల నెలకొల్పినచోటు యమై అంతగా తృప్తి లేనట్లు కూడా సా ములో వెల్లడయింది."

"నున్మతి, బరౌనీలలో పరిశుద్ధిశాలలకు పడినంత పని కల్పించాలంటే, ఆయిల్ ఇండి లిమిటెడ్ సాలీనా హీనపక్షం 2.75 మిలి టన్నుల నూనె సరఫరా హామీ యివ్వాలని పరిశుద్ధిశాల సంస్థ స్పష్టం చేసింది. బ ఎండిపోవటంలాంటి వివిధమైన ఇబ్బ దృష్ట్యా అలాంటి హామీని ఇవ్వటానికి నిర చింది. అందువల్ల నూనెగనుల నుంచి ఎంత మవుతుందో అంతమాత్రమే నూనె పరిశుద్ధి సంస్థకు ఇవ్వగలమని చెప్పటం జరిగింది."

"నాహర్‌కాటియా, మొరాన్ నూనె— నుండి సుమారు 44.5 టన్నుల ముడి లభ్యమౌతుందనీ, అది నున్మతి, బరౌనీ, శుద్ధి శాలలకు సుమారు 15 సంవత్సరాల మాత్రమే వస్తుందని ఇప్పటి అంచనా. కున్న పథకం ప్రకారం పరిశుద్ధిశాలల స్తోమ 2.75 మిలియన్ల టన్నుల నుండి 4 మిలి టన్నుల వరకు పెంచటం జరిగితే, నూనె సు 11 సంవత్సరముల వరకు మాత్రమే వస్తు అంటే, కొత్తగా నూనె—గనులు కనిపెట్ట విదేశాలనుండి ముడినూనె దిగుమతి చేసుకోవ జరగకపోతే 11 ఏళ్ల తర్వాత ఈ పరిశుద్ధి శాలలు మూతబడి పోతాయన్నమాట."

ఇండియన్ ఆయిల్ కంపెనీని గురించి ఈ విధంగా వివరించింది "అంచనాల సంఘం." ఈ స్థాపించినప్పటినుండి నష్టమే వస్తో 1959-60లో రు. 28,808; 1960-61 రు. 260,714 లు; 1961 — 62

52-వ పేజీ చూ

కథ కాని కథ

దాగని నిజం

ఆ మధ్యన మా పక్కింటాయనికి అవసరంవస్తే రెండు రూ॥ లిచ్చాను. ఎన్నిరోజులకీ ఆయన తిరిగి యివ్వకుండా వుంటే మా తమ్ముడు ప్రసాద్‌ని పిలిచి 'ఆయన్నడిగి డబ్బు తీసుకోరా; కాని, నే నడగమన్నానని అనొద్దు' అన్నాను. మా తమ్ముడు సరేనని ఆయనతో 'ఏమండీ అర్జంటుగా 2 రూ॥ లు కావాలండి. మా అన్నయ్య డబ్బు యివ్వడం మర్చిపోయాడండి' అన్నాట్ట.

ఆయన సరేనని పర్సుతీసి 'అరే నా దగ్గర 5 రూపాయల నోటు ఉందయ్యా; చిల్లర లేదయ్యా' అంటే మా తమ్ముడు 'పరవాలేదులెండి. నా దగ్గర చిల్లర ఉంది. నేనిస్తాను. మా అన్నయ్య ఇందాక నాకు 3 రూ. లు యిచ్చి వెళ్లాడు' అని నాలుక కర్చుకున్నాట్ట. ఆయన సంగతి అర్థం చేసుకుని నవ్వాలేక నవ్వాట్ట. మా సంగతి సరేసరి.

మల్లిక్ (హైదరాబాద్)

* * *

రామ లక్ష్మణ

అవి నా చిన్నతనపు రోజులు మాకు తెలుగు పాఠములో మా పిలక మాస్టారు "శ్రీరామ జననము" అనే పాఠము చెప్పారు.

ఆ పాఠము ఇంట్లో చదువుతుండగా మా నాన్నగారు విన్నట్లున్నారు. ఒకరోజు మా ఇంట్లో వాళ్ళందరమూ కూర్చుని భోం చేస్తూండగా మా నాన్నగారు 'అబ్బాయీ! శ్రీరాములగారి అన్నదమ్ముల పేర్లేమిటి?' అని అడిగారు. నేను తడుముకోకుండా 'రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులు' అని జవాబిచ్చాను. అది విని ఇంట్లో వాళ్ళంతా ఆపకుండా ఫక్కున నవ్వారు. నాకు ఏమీ తెలీక 'షేక్స్‌పియర్' మొహం పెట్టాను. ఆయన నవ్వుతూ "రామ, లక్ష్మణ భరత ఎవరురా?" అని మళ్లా అడిగారు. నేను తికమకపడి శత్రుఘ్నుడు" అన్నాను.

కె. వెంకటేశ్వరరావు (సికింద్రాబాద్)

* * *

'హిందీ' రావడం

ఒకసారి మేము సెలవుల్లో మా ఊరు వెళ్లాము. ఒకరోజు నేను తీరుబాటుగా కూర్చోడం కనిపెట్టి మా మురళీ నా దగ్గరకు వచ్చాడు. వాడు రెండవ తరగతి చదువుతున్నాడు. కొంచెం తెలివైన బుర్రే. నన్ను చూసి 'పిన్నీ, పిన్నీ నాకు హిందీ తప్పులేకుండా వ్రాయడం వచ్చు' అన్నాడు. రెండు సంవత్సరాలు ఢిల్లీలో ఉన్నా హిందీ నేర్చుకోలేకపోయాను. వాడి కప్పుడే హిందీ ఎలా వచ్చిందా అని ఆశ్చర్యపోతూ వాడికి ఎక్కడలేని ప్రోత్సాహమిచ్చి వ్రాసి చూపించమన్నాను. వాడు పలక బలపం తెచ్చుకోటానికి కాబోలు పరుగెత్తాడు. ఎలా వ్రాస్తాడో చూద్దాం అని ఆలోచిస్తున్నానో లేదో వాడు విజయ గర్వంతో వచ్చి పలక చూపించాడు. చూచాను. నా ఆలోచన అనవసరంగా అంతదూరం పోయినందుకు నేనే సిగ్గుపడ్డాను. వాడు పలకమీద తప్పులేకుండా "హిందీ" అని వ్రాశాడంతే.

దినూక నిర్మలాదేవి (న్యూఢిల్లీ)

* * *

ఉత్తుత్తి బిల్లు

నేను, నా స్నేహితురాలు కుమారి విమల కలసి దీపావళి-నరకు కొనటానికై బజారుకు వెళ్లాము. ఆరోజు ముసురుపట్టింది. ఆదరా బాదరా ఏవో నాలుగు రకాలు కొనుక్కుని ఇంటికి బయల్దేరాము. రాబోయేముందు కాసిని కాఫీనీళ్ళు త్రాగిపోదామని అనుకొని ఆ ప్రాంతంలో ఉన్న ఒక కాఫీహోటలుకు వెళ్లాము. కాఫీ త్రాగినతర్వాత బిల్లు ఇవ్వండి అని ఇద్దరము అడిగాము. నా కివ్వమంటే నా కివ్వమని పోటీ పడ్డాము. సర్వరు ఏమీ మాట్లాడకుండా, చెరొక చీటి ఇచ్చాడు. తీరా డబ్బులు ఇవ్వబోతూ చూస్తే, ఒకటి వట్టి కాగితము. బలేపని చేశాడని నవ్వుకుంటూ బయటికి వచ్చాము.

కొల్లా సావిత్రమ్మ, (గుంటూరు) ★



వర్ధంతి సభలో ప్రసంగిస్తున్న రెవెన్యూశాఖమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి, వారి వెనుక కుర్చీలలో శ్రీ దేవులపల్లి రామానుజరావు, శ్రీ తెప్పగంతుల లక్ష్మణశాస్త్రి.

రాజధానిలో దేశోద్ధారకుని 25వ వర్ధంతి సభలు

సాయంసమయం. సూర్యకిరణాలు ఏటవాలుగా పడుతున్నాయి. అయినా వాటి తీక్ష్ణత తగ్గలేదు. శ్రీనివాస్ ఆంధ్రసారస్వత పరిషత్తు వైపుగా బయలుదేరాడు. ప్రాంగణంలో ప్రవేశించగానే, సన్నగా సన్నాయి — ధ్వని వినిపించింది. నాలుగడుగులు ముందుకు వేసి, సభ ఆవరణలోకి వెళ్లి కూర్చున్నాడు. నాదస్వర తరంగాలు గాలిలో తేలిపోతూ, మృదు మధురంగా, కర్ణపుటాలమీద పడుతున్నాయి. హృదయం నిండిపోయింది. మెల్లి మెల్లిగా వస్తున్నారు కవులు, గాయకులు, నాయకులు, ప్రముఖులు, పెద్దలు, పిన్నలూను. ఇరవై అయిదవ వర్ధంతి ఉత్సవ సభ జనమయ మయింది. పాతిక సంవత్సరాల క్రితం పరమపదించిన, మహోన్నత వ్యక్తి, సంస్థగా రూపొందిన ధార్మిక మనీషి అయిన కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి దివ్యస్మృతి సంస్మరణ సభ, ఉపన్యాసాలు ప్రారంభమయినాయి. వందేమాతరం వినిపించారు. అన్నీ శ్రద్ధగా వింటున్నాడు శ్రీనివాస్. పంతులుగారి పేరు ప్రతి వ్యక్తికి ఒక్కొక్కరూపంలో అత్యంత సన్నిహితంగా కనిపిస్తోంది.

ఫాలభాగాన విభూతిరేఖలు, విప్పారిన నేత్రాలు, మౌనముద్ర, భగవద్ధ్యానం చేస్తున్న వృద్ధ శ్రోత్రియుని ధవళ స్వరూపం, వెనువెంటనే గొప్ప సంస్కర్తగా, సామాజిక జీవితంలో అట్టడుగున పడిపోయి, అంటరానివారుగా అందరిచేత అవహేళింపబడుతూ అలమటిల్లుతున్న హరిజనుల బాధలో ప్రత్యక్షం.

నిలువెల్లా ఆంధ్రత్వం మూర్తీభవించి, తెలుగు భాషా సేవకు 'ఆంధ్రపత్రిక' సంస్థాపకులుగానూ, ఇంకోచోట హిందీ భాషోద్యమానికి అంకితం చేసుకుని, వినమ్రకృతామూర్తిగా సాక్షాత్కారం.

ధనార్జనాపరులుగా ఒకరికి కనబడితే, వదాన్యులుగా, దేశమంతటా తానే! స్వాతంత్ర్యం రూపొందించాలని తాపత్రయం, దేశాన్నంతటినీ ఉద్ధరించాలని దీక్ష; పండిన జాతీయత నిండిన తెలుగుతనం—ఇలాంటి వైవిధ్య భావాలు మూర్తీభవించిన వ్యక్తి పంతులుగారు.

సత్త్వగుణ—ప్రధానంగా రూపొందిన ఆయన మూర్తిలోనే, సరళత, శాంత స్వభావాలు ఉట్టిపడుతున్నట్లు కనబడతాయి. ప్రతివ్యక్తినీ, తన వాళ్లగా దగ్గరకు తీసుకుని, ఆప్యాయతగా ఆదరించగల సహనం, సౌశీల్యం ఆయనలో ప్రతిబింబించినాయి. కార్యదీక్ష, కార్యసాధనకు శక్తి, ఆసక్తి, ఆత్మవిశ్వాసం, అందరిమీదా నమ్మకం, ఆవేదనకు ఆరాటానికీ తగ్గట్టు ఆచరణ; ఆకాంక్షకు అనుగుణంగా అహర్నిశలు కృషి. స్వయంగా కవి, రచయిత; కోటి కవులన్నా, రచయితలన్నా గౌరవం, మన్నన. నవనీతమైన హృదయం, [illegible] శరీరం, దిట్టమైన మనస్సు.

జాతీయోద్యమంలో అప్పుడప్పుడు 'విరామ సమయం' వస్తూ ఉండేది! అంటే అనిశ్చిత వాతావరణం, అయోమయావస్థ; నిరాశ, నిస్పృహ. ఆ సమయంలో మనుష్యులు చెల్లా చెదరయిపోయి ఏమి చెయ్యాలో తెలీక, తికమకపడుతూ ఉండేవారు. అట్టి క్లిష్ట సమయంలో మనుష్యుల్ని, మనస్సుల్ని సమీకరించి, ధ్యేయాన్ని, లక్ష్యాన్ని ఉద్బోధిస్తూ వారిని కార్యోన్ముఖులుగా చేయటం సామాన్యమైన విషయం కాదు! అలాంటి గురుతర బాధ్యత స్వీకరించగల సామర్థ్యం పంతులుగారికే ఉంది! వారే ఆ సమయంలో ఆదుకోకపోతే, జాతీయోద్యమ స్వరూపం ఏ విధంగా ఉండేదో! ఇదొక్కటేమిటి! వారి చేతులతో 'సిరి' పోయని వారు ఆనాడు లేరంటే అతిశయోక్తి కాదేమో! అందువల్లనే, మహాత్మాగాంధీ అంతటివారే పంతులుగారిని 'విశ్వదాత' అని కీర్తించారు. కళాప్రపూర్ణులుగానూ, దేశోద్ధారకులుగానూ, పదిమందికీ కనబడవచ్చు కాని, వీటన్నింటినీ మించిందొకటి శ్రీనివాస్‌కు కనబడుతోంది. పంతులుగారు కారణజన్ములు. ఒక లక్ష్యం సాధించటానికి జన్మించిన అవతారం. అదే మాతృసేవ! ఇది సాహిత్యసేవ, సారస్వత సేవలకంటే మహోత్కృష్టమైనది. ఈ లక్ష్యసిద్ధికే రకరకాల ప్రక్రియలను వారు సాధనగా తీసుకున్నారు. చేపట్టినా, తుదివరకు కొనసాగించాలనే పట్టుదల వారిలో జీర్ణించిఉంది. వారు తలపెట్టిన ప్రతి పనిలోనూ కూడా, సూక్ష్మంగా అంతరార్థం ఇమిడే ఉంది. వారి దాతృత్వంలో, గాంధీజీ ప్రవచించిన ధర్మకర్తృత్వ సిద్ధాంతం, ఆచరణ రూపం దాల్చింది. ఆర్థిక వ్యత్యాసాలను తగ్గించటం ఇదొక సాధనగా ఉపకరింపబడింది. వారి ప్రయోజనకరమైన జీవితం. వారిని, [illegible]త్వ శృంగంగా అభివర్ణించటంలో యెంతో ఔచిత్యం ఉంది.

అయితే ఇలాంటి వ్యక్తికి తగిన 'ఉత్తమ స్థానం,' ఆంధ్రులు ఏర్పరచుకోలేకపోయారనే లోపం ఒకటి వ్యక్తమయింది. నిజమే! పరవాళ్లకు, మనవాళ్లను గౌరవించటమెట్లా తెలీదు! పంతులుగారిలాంటి వ్యక్తి ఉత్తర హిందూ దేశంలో జన్మించిఉంటే, ఈపాటికి బ్రహ్మరథం పట్టేవాళ్ళే! ఆరంభ శూరత్వం మన పెట్టింది పేరు; చిన్ననాటిలో పట్టుదల, పె విషయాల్లో 'విశాల హృదయం' (అంటే విడుపు మాట) ప్రకటించటం. నేతులు జారిపోయిన తర్వాత ఏమి చెయ్యాలా అని తాపీగా ఆలోచించుకోవటం. స్థిమితంగా ఆలోచన చేసి, నట్టిమాట కట్టిపెట్టేసి, మంచి పనొకటి చేసి చూపెట్టాయ్ అనిగా ఉద్బోధ! పంతులుగారు చేసిన సేవ ఇదే! ఇంకా వారికేదో ప్రతిష్ఠాం కావాలని అనే

—53 వ పేజీ చూడండి


ANUPAMA
అనుపమ చిత్రం
ఈడూ జోడూ
నిర్మాత: దర్శకుడు: తిలక్
సంగీతం: పెండ్యాల
పూర్ణా రిలీజ్
REVATHI
studio SARAGAM

హరివంశము

హారీత శివశర్మ

ఉజ్జయిని పర్వం - 18

ఆ మినాడు తెల్లవారినది. ఏడు గుఱ్ఱములతోడి పూన్చిన రథము పిచ్చుక కుంటు త్వరగా ద్రోలెనో ఏమో, ఆ హయముల ముట్టెలయందలి పెదవులనుండి చిందిన నురుగుల తుంపరలను పోలి, వెలుగులు దశ దశా విక్రాంతిగా వ్యాపించినవి. సాందీపని ఆశ్రమమున ఆ కాంతులు పెండ్లికి వచ్చిన బంధువుల సరోమోక్తులను పోలి కవోష్ణ కాంతి ధారా ధురీణములై మహాకాళనాథుని ఆలయ శిఖరస్థ బంగారు కుంభములమీద పెండ్లికుమార్తె హృదయాంతర్వర్తి ఆనందరేఖా సముద్దీప్త మందహాస రేఖావికీర్ణ సప్త ధాతు సంతాన ధారా మహాభిషేక సుందరకాంతి ధారాధురీణములై వెంగలించినవి. ఆ దినమున సూర్యుడట్లుగా విక్రమించుటను చూచి అమ్మవారు నవ్వినదో, ఆ నవ్వుల కాంతులు గర్భగుడినుంచి ఊర్ధ్వ దిశా వ్యాప్తిని పొందినట్లు, సూర్యుని కాంతి తరంగము పడి, స్వర్ణ కుంభములను తాకి, ప్రతిఫలించి, చొచ్చుకొని పో దారిలేక, పరావర్తము చెంది, రత్నములను సానబట్టువేళ వెదజల్లబడిన కాంతులవలె ప్రకాశించినవి. ఆ దినమున కోకిల కూతలో సూర్యదేవుని ప్రథమ వివాహ వేలామధువులు పంచమ స్వన సంకలితములై, గాంధార గ్రామమును ప్రదర్శించినవి. రెండు ఝాములగు వేళకు గాని, సూర్యుడు నడిమింటికి వచ్చు అభిజిద్వేళకు గాని, లగ్నము కుదరలేదు. లగ్నము వేళకు జరుగవలయు తతంగమెంతయో యున్నది. పెండ్లికుమార్తెచేత గౌరీపూజ చేయించవలెను. ఆచార్యాణి, పూజ ఇంటిలో గాక, గుడిలోననే జరుగవలయునన్నది. "స్వామి! అమ్మవారు ఇచ్చట స్వయముగా వేంచేసియున్నది. ఆమె ఇచ్చట యుండుట చూచి పరమశివుడు మహాకాళనాథుడై వచ్చినాడు. తల్లి మహత్త్వమట్టిది. ఆ తల్లి ప్రత్యక్షముగా నా దేవాలయమున వేంచేసి యుండగా, ఇంటిలో నామెను పూజించుట ఎట్లు?" [illegible] అనినాడు. ఆచార్యాణి పెండ్లికూతురునకు తలయంటి పోసినది. క్రొత్తబట్టలు, మహారాణి ఇచ్చిన చీనాంబరములు కట్టబెట్టినది. కాళ్లకు పారాణితో, శరీరమునందు మిత్రవింద దిద్దిన అంగరాగములతో, నొసటనుంచిన పెండ్లిబొట్టుతో, నామాక్షి నామాక్షి వలెలేదు. హిమవంతుడు శివున కర్పించబోవు కామాక్షి వలె నున్నది. ఇచ్చట పీటలమీద ఎవరు కూర్చుండి కన్యాదానము చేయవలయునన్న సమస్యయే లేదు. ఆచార్యు డాచార్యాణితో అనినాడు:

"ఓం! ఇది వాడు మనకు చేసిన ఉపకారములలో నొకటి. వాడో సర్వము సన్న్యసించినవాడు. పెండ్లికి కూడ నాగకుండా పోయినాడు. ఇది మన అదృష్టమనే నా యదృష్టము ననుభవించబోవుచున్నాను."

ఆచార్యాణి ఆనందమును పొందినది. అంతలో విచారమును గూడ పొందినది. మహానందుడే ఉన్నచో, ఎంత ఆనందపడెడివాడు. వాని కా అదృష్టము లేక పోయెనే అనుకొన్నది. మహానందుని భార్య కివియన్నియు పట్టినవా? ఆమె ఏమనుకొనుచున్నది. ఆమె నట్లు పరామర్శించినవారు లేరు. అట్టి పరామర్శను గూడ నామె వాంఛింపలేదు. పాత్రస్థానమున నుంచబడిన దానమువలె, తన ఈ కూతుర్ని పాత్రుని చేతియందుంచబడుచున్నది. అది వాని వలన సుఖించి, వానిని సుఖపెట్టిన చాలును. ఎచ్చటికో లేచిపోయిన భర్త, తిరిగి రమ్మన్న వచ్చునా! అనుకొన్నదో! ఆమె తను యున్న యెడకు ఆచార్య సాందీపని వచ్చియుండుట గమనించలేదు.

ఆయన "భగినీ!" అని సంబోధించినాడు.

ఆమె మాట్లాడలేదు. అవనత వదనయై నిలబడినది.

"భగినీ! మహానందు డిప్పుడు లేకపోయెనే యన్న విచార మందరకును ఉన్నది. కాని, వాడు ఎట్టివాడు? వానికి ఇది భార్యయని, ఇది కుమార్తెయని యున్నదా! వానికి సంసారమేలేదు. వాడెట్టు లింటిలో [illegible] నీకు వాడు లేడన్న విచారము కల్గుట సహజము. నాకును ఉన్నది. ఏమి చేతుము. భగినీ! నేను కన్యాధార పోయవలయు స్థితియుండగా నిది ఇట్లు జరిగినది. వాడు నా కా యదృష్టమును సమకూర్చి పోయెను. నేను నామాక్షి నెట్లు చూచుకొంటిని! కడుపున పుట్టిన సంతానమునకన్న నధికముగ చూచితిని. తల్లీ! అది అదృష్టవంతురాలు. దాని అదృష్టము లోకోత్తరమైనది. కావుననే శ్రీ కృష్ణునివంటి వాడు దానికి యున్నమైనాడు......"

ఆయన ఇట్లనుచుండగా నామె యాయన వంక నాశ్చర్యముగ చూచుచు నుండిపోయినది. ఆనందము చేతనో, ఆనందముతోడి కల్గు విచిత్ర విషాదముతోడనో నామె యేమియు మాటాడలేక పోయినది. మరియు నామె యాచార్యునితో ఎదుటపడి, ఎప్పుడు మాటాడి గూడ ఎరుగదు. కాశికలో నున్నప్పటి యామెకును, ఉజ్జయినిలోనున్న ఈమెకును ఏమి సంబంధము? ఇప్పు డామెలో నౌద్ధత్యము లేదు. ఎవడో తలకు మాసిన విరాగి తన భర్తయైనాడన్న ఏహ్యభావముతోడి నిరుత్సాహతాడితమైన ఆమె హృదయము, ఇప్పుడు విషాదముచేత, అధ్యారోప వస్తువు తొలగి, యదార్థము భాసించుటవలన కల్గు నొకానొక జ్ఞాన తరంగ తాడితమై, శ్లథము కాక, శ్లథము కాకపోవుట లేక విచిత్రమైన స్థితిని భజించుట యున్నది.

ఆమె అన్నది:

"అన్నగారూ! మీరు ఎట్లు చేసిన నేను కాదందునా, నామాక్షియన్న మీకును, వదినకును గల ప్రేమ నాకు తెలియుదా! నాకు ఈ మీ చెప్పుటయే మీయందలి ఔన్నత్యమునకు చిహ్నము.

ఆచార్యు డామెవంక ఆశ్చర్యముగ చూచెను. "భగినీ! నీ అభిమతమును పాలింతును" అనెను.

—హారీత శివశర్మ. ★



జరిగిన కథ

ఆఫీస్ ఉద్యోగి కృష్ణమూర్తి, అతని తమ్ముడు రమేష్ వైద్యవిద్యార్థి. భార్యపేరు శాంత. బాగా పెరిగిన చనువువల్ల రమేష్ వదిన శాంతను వేళాకోళం చేయటం, కపటంలేని దురుసుతనంతో కూడిన అతని మాటలకు శాంత ఒక్కొక్క ప్పుడు నొచ్చుకోవటం అలవాటు. శాంతకు తలనొప్పి బాధకలుగుతుంది. ఎన్నిమందు లిచ్చినా తగ్గదు. కొన్నిరోజుల పుట్టింటికి వెళ్లివుండి వస్తుంది.

4

"రమేశ్! మీ వదినకు ఏదైనా మందు చూడరా" అంటూ వాపోయాడు కృష్ణమూర్తి.

"పుట్టింట్లో రాజోపచారం జరుగుతూందని పెళ్లి నెలల తరబడ కూర్చుంటే మనమేం చెయ్య గలం" అన్నాడు రమేశ్ మోటుగా.

"ఇంకా నెలకూడా పూర్తికాలేదు" అంటూ గొణిగింది శాంత.

"దగ్గరదగ్గర నెల కావస్తోంది. ఆరోగ్యం బాగా లేనప్పుడు వెంటనే బయలేరటానికేం" అంటూ వదినమీద విరుచుకుపడ్డాడు రమేశ్.

"అయిందేదో అయింది. ఇప్పుడేం చేద్దామో చెప్పు" అన్నారు శేషగిరిరావుగారు.

"నా కేం తెలీదు. మీ ఇష్టం. ఏమైనా చేసు కోండి" అన్నాడు రమేశ్.

"నీ కివ్వాల్సిన ఫీజు నీకు ముట్టచెబుతాలే" అంది శాంత.

రమేశ్ కోపంగా వదిన మొహంలోకి చూసి ఊరు కున్నాడు.

అతడి కోపం తగ్గేసరికి పొద్దుకూకింది.

మర్నాడే శాంతను తీసుకుని హాస్పిటల్‌కు వెళ్లాడు రమేశ్. డాక్టరు ఆమెను పరీక్షించి హాస్పిటల్‌లోనే ఉండాలని చెప్పారు. శాంత అక్కడే ఉండిపోవటానికి ఏమాత్రం ఇష్టపడలేదు.

కాంతిహీనమైన కళ్ళను పెద్దవిగా చేసి రమే శుడివైపు చూస్తూ:

"ఊహుఁ" అంది.

రమేశ్ కూడా తన కళ్లను అంతే పెద్దవిగా చేసి వదినను బెదరించాడు.

"ఇక్కడ ఉండటం మంచిది. మేము పరీక్ష చేసి, చికిత్స చేయటానికి వీలుగా ఉంటుంది. తరు వాత వస్తే, మా బాధ్యతేమీ ఉండదు" అన్నారు డాక్టరుగారు.

"ఇక్కడే ఉంటారు" అన్నాడు రమేశ్ శాంతకు బదులుగా.

"ఆ మాట విని శాంతకు ఏడుపువచ్చింది.

"ఇంట్లో ఎవర్ని అడగక్కర్లేదా ?"

"నేను చెప్తున్నాగా చాలదూ ? ఎవర్నో ఎం దుకు అడుగటం? రేపు నేనే వచ్చి అడ్మిట్‌చేస్తాను."

రమేశుడి నిర్ణయం చూసి శాంతకు దిక్కు తోచలేదు.

దారిపొడుగునా మరిదితో దెబ్బలాడుతూనే వచ్చింది.

"నీకు నేనంటే పడదు. అందుకే నన్ను ఆస్ప త్రిలో పడేసి ఇంట్లో హాయిగా ఉందామనుకుంటు న్నావు. నేను అక్కడే చచ్చిపోవాలనే నీ కోరిక"

రమేశుడు అవేమీ పట్టించుకోకుండా:

'రోగుల మాట పట్టించుకోరాద" న్నాడు.

శాంతను ఆస్పత్రిలో చేర్పటం శ్రేయమై పోయింది. శాంత—ప్రతిఘటనను లెక్కచెయ్యకుండా సుశీలమ్మగారు, రమేశ్ బలవంతాన శాంతను హాస్పిటల్లో అడ్మిట్‌చేశారు. తన మాట వినకుండా హాస్పిటల్లో పడేశారన్న కోపంతో శాంత ఆరోజు అన్నంకూడా తినలా.

రమేశుడి కాలేజి, హాస్పిటల్ ఎదురుగానే ఉండ టంవల్ల తనకు తీరికున్నప్పుడల్లా వదినదగ్గరే కూర్చునేవాడు. ఆ వాతావరణం, హాస్పిటల్—జీవితం విసుగు—పుట్టించకుండా ఉండేందుకుగాను పత్రి కలూ, పుస్తకాల తెచ్చి ఇచ్చేవాడు.

ఓ సాయంత్రం రమేశ్ వచ్చేసరికి శాంత నిద్రపోయింది. పత్రిక చూస్తూ కూర్చున్నాడు.

"రమేశ్" — అనే పిలుపు విని, వదినవైపు చూశాడు రమేశ్.

"హాస్పిటల్‌లో ఉండటం కూడా ఓ విధంగా చాలా బావుంది."

"ఎందుకేమిటి ?"

"మునపటికన్నా ఎక్కువసేపు నిన్ను చూడ గలుగుతున్నాను. ఇంట్లో ఉన్నప్పుడు నువ్వు కన బడటమే గగనమయ్యేది."

—45 వ పేజీ చూడండి

ఆలసటా - ఆప్యాయతా

"హైమ"

సాధారణంగా మన దినచర్య పనులతో ప్రారంభమై, దానితోనే అంతమవుతూ ఉంటుంది. ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు, ఏదో ఒక పనితో కాలం గడిచిపోతుంది. చిన్న సంసారుల కాస్త విరామాన్ని తీసుకుంటార మధ్యాహ్నం వేళ్ళ సమయంలో. అది కూడా కరువౌతుంది పెద్ద సంసారం కలవారికి. ఇదంతా చూస్తుంటే, అసలు ఈ స్త్రీజాతే అందుకు ఉద్భవించిందేమో నన్న అనుమానం కలుగకమానదు. కాని మనం ఎన్ని పనులు చేసి ఎంత అలసట చెందినా, చేసిన పని సవ్యంగా, సక్రమంగా జరిగితే, దానివలన పొందే సంతోషం అలసటను దూరంచేస్తుంది.

"పాపం, ఉదయం లేచింది మొదలు ఎలా చేసుకుపోతోందో, పనులన్నిటిని, విసుగు లేకుండా" అనే అనునయ వాక్యాలు వింటే చాలు; మనస్సు ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కినంత విజయ గర్వాన్ని పొందుతుంది. "చేసిచేసి ఎంత బాధపడ్డావ్?" అంటూ, దగ్గరకు తీసుకుంటే చాలు; సంతోషంతో సప్త సముద్రాలను దాటి, స్వర్గలోకంలో విహరిస్తుంది మనస్సు. అందుకే అన్నారులా ఉంది: "ఆడదాని మనస్సు అతి సున్నితం" అని. అటు సంతోషం కలిగినా పట్టలేం; ఇటు దుఃఖం వచ్చినా ఆపుకోలేం.

అలసట చెందిన వారిని ఆప్యాయతతో పలుకరిస్తే, సంతోష డోలికలలో ఉయ్యాల లూగుతారు. ఆనందంతో పొంగిపోతారు. ఇప్పటికీ అలవాటుంది, ఒక పల్లెనుంచి మరొక పల్లెకు మనుష్యులద్వారా కబురు పంపటం; అలా వచ్చినవారిని ఆప్యాయతతో పలుకరించి మజ్జిగనీళ్ళిచ్చినా, వాటినే అమృతంలా సేవిస్తారు. పైగా ఘనంగా చెబుతారు కూడా; తిరిగివెళ్ళిన తరువాత.


కొందరున్నారంటే, ఎంత చేసినా తృప్తిచెందక ఏం లోపాలు దొరుకుతాయా, ఎలా అల్లరిచేద్దామా అని చూస్తూ ఉంటారు. అలా కించపరచటం వలన మనస్సులో పని చెయ్యాలన్న ఆకాంక్ష నానాటికి దిగజారిపోతుంది. "ఎంత చేసినా ఒకటేగా! పడే అక్షింతలు ఎలాగూ పడతాయ్" అంటూ, ఒక విధమైన నిరాశ హృదయంలో జనిస్తుంది. మరి కొందరున్నారంటే, చేసినది కొంతైనా ఘనంగా చెప్పి, ఎదుటివారికి సంతోషం కలిగేలా చేస్తారు. వారలా చెయ్యటంతో మన శ్రమనంతా మర్చిపోతాం. మనస్సులో ఉత్సాహం మరింత ద్విగుణీకృతమై, మర్నాడు రెట్టింపు పని అవలీలగా చేస్తాం.

మా బాబాయ్ సంసారం చూస్తూ ఉంటే ఈ విషయమే గుర్తొస్తుంది. ఆయనకు అర డజను సంతానం. తెల్లవారి లేచింది మొదలు రాత్రి పడుకునేవరకూ ఏదో ఒక పనితో సతమత మవుతుండేది పిన్ని. కనీసం మధ్యాహ్నం నడుం వాలుద్దామనుకున్నా క్షణం తీరిక ఉండేదికాదు. ఇంత ఇబ్బందిపడుతున్నా, సాయంత్రం బాబాయ్ వచ్చి [illegible] అంటూ, ఒకటే గొడవ చేస్తుండేవాడు. సాధ్యమైనంతవరకు పిన్ని అన్ని పనులు సక్రమంగానే చేసేది. కాని, ఒకరోజు తీరికలేక ఏదన్నా చెయ్యలేదనుకోండి. ఆ రోజు ఒకటే రభస. ఎంత గోల చెయ్యాలో అంతా చేసేవాడు. ఒకవేళ అడిగినవన్నీ చేసినా, అది బాగా లేదనో, ఇది సరిగా లేదంటూనో ఏదో ఒక గొడవచేస్తూ ఉండేవాడు. పిన్ని మనస్సు ఎంత క్షోభపడుతుందో ఆలోచించండి. చేసిన పనికి తృప్తి లేకపోగా, గొడవలు చేస్తుంటే ఎవరికి మాత్రం మనశ్శాంతి ఉంటుంది? ఇద్దరికీ ఉండదు. అలాంటి సంసారాల్లో సంతోషమనేది 'జన్మానికో శివరాత్రి' అన్నట్లుంటుందనటం నిస్సందేహం. ఈ రకంగా గొడవలు చెయ్యటం బాబాయ్ దినచర్యలలో ఒకటిలా అయింది. అలా కాకుండా, బాబాయ్ అప్యాయతతో చూస్తే, పిన్ని ఎంత సంతోషిస్తుందో అనిపిస్తుంది నాకు.

ఈ విధంగా కొందరు ఎంత చేసినా, యింకా ఏదో లేదని సాధిస్తూ ఉంటారు. మనం పడ్డ శ్రమకి కనీసం గుర్తింపైనా లేకపోతే, చాలా బాధపడతాం. అలాగే మన పిల్లలు కూడా. వాళ్ళు చేసిన పని ఎంత చిన్నదైనా "వెరిగుడ్"; ఎంత పని చేశావురా? అంటే చాలు; ఏదో ఘన విజయాన్ని సాధించినట్లు పొంగిపోతారు. అదే విధంగా మనం పనులు చేస్తున్నప్పుడు ఎవరైనా వచ్చి "లేచింది మొదలు నడుం వాల్చలేదు. ఇది నేను చేస్తాలే! కాస్త విశ్రాంతి తీసుకో" అంటే చాలు; మనం శ్రమనంతటిని మరచి మిగతా పనులు కూడా సంతోషంతో చేసుకుపోతాం. కాని, ముఖస్తుతికి ఉబ్బేసే మాటలు చెప్పేవారి విషయంలో కాస్త అప్రమత్తులమై మెలగాలి. కొందరున్నారంటే, ప్రతిరోజూ సాయంత్రం భర్త రాగానే మొదలుపెడతారు: అదిలేదు, యిది అంటూ. ఏదో ఒక — రోజంటే ఫర్వాలేదు. ప్రతిరోజూ అలా అంటూంటే వాళ్ళ మనస్సు ఉంటుందో మనం ఆలోచించాలికదా? ఇ వచ్చి వెళ్ళటమంటే వాళ్ళకి విసుగుగానే ఉంట అవసరమైతే తప్పదనుకోండి.

ఒక రోజు సాయంత్రం షికారుకి బ దేరాం; నేను, మావారు కలిసి. పార్కులో పల్చగా ఉన్నారు. సన్నగా వినపడుతోంది రేడి పక్కగా చోటు చూచుకుని కూర్చున్నాం. మా రుగా సూర్యనారాయణగారు కూర్చుని వేరు కాయలు టిఫిన్ చేస్తున్నారు. వారికి, మా ఒకే ఆఫీసులో పని. ఇద్దరూ స్నేహితులు, హితులు కూడా. ఆయనను చూడగానే "హ సూర్యం (వారిని మా వారు అలాగే పిలుస్తారు) టిలా వంటరిగా కూర్చుని ఫలహారం చేస్తున్నా ఇంకా యింటికి పోలేదా? ఆఫీసునుంచి స ఇక్కడికే వచ్చావా? మీ వాళ్ళని కూడా తీసుక బాగుండేదిగా?" అంటూ యిక్షప్రశ్నలు వే మావారు.

దూరంగా ఉన్నవారల్లా మా దగ్గరకు "ఏం చెప్పమంటావురా చిట్టీ. ఇంటికి పోవాల భయమనుకో వెళ్ళినప్పటినుంచి ఏదో ఒక గొ మనశ్శాంతి ఉండదు. అందుకే చీకటి పడేవ ఎక్కడో కాలక్షేపం చేసి, పదిగంటలకి చేరుకుంటాను. అప్పుడు నాలుగు మెతుకులు నో వేసుకొని పడుకుంటాను. అలా కాకుండా యిం త్వరగా చేరుకున్నామా, ఆ రోజు ఏదో గ అయిందన్నమాటే. నిజంగా మీ సంసా




అలసటా ఆప్యాయతా

చూస్తుంటే చాలా సంతోషంగా ఉందిరా" అన్నారు సూర్యనారాయణగారు.

ఆయన మాటలలోని మార్దవం మనస్సులోని బాధను వ్యక్తపరుస్తున్నది. ఇక అక్కడ కూర్చోలేక "వస్తానురా" అంటూ, చకచకా వెళ్ళిపోయారు. మాసారు పిలుస్తున్నా వినిపించుకోకుండా. నాకు చాలా జాలి కలిగింది ఆయన పరిస్థితి చూచి. మనస్సులో చాలా బాధపడ్డాను. పగలల్లా ఆఫీసులో సతమతమై—వచ్చిన వాళ్ళని ఆప్యాయతతో పలుకరిస్తే ఎంత సంతోషపడ్తారు? అలాగే మగవారు కూడా. "ఎంత పని చేశావ్?" అంటూ, కాస్త సానుభూతిచూపితే చాలు; మన శ్రమనంతటిని మర్చిపోతాం. అంతకన్నా మనకి కావాల్సిందేముంది ?

కాబట్టే సంసారంలో ఒకరి కష్టసుఖాలు మరొకరు ఎరిగి, ఒకరినొకరు ఆప్యాయతతో పలకరించుకుంటే "స్వర్గసీమను మరిపించు మా గృహము ఎప్పుడు" అనే నానుడి సార్థకమవుతుంది ★



గోళ్ళ పోషణ

శ్రీమంతులు కయితే ఏ పని ఉండదు కనుక చక్కగా గోళ్ళు పెంచుకుని అందంగా కత్తిరించుకుంటారు. ఆపైన నచ్చిన రంగులూ వేసుకుంటారు. కాని మధ్య—తరగతి మహిళలకి అటువంటి అవకాశాల్లు అరుదు. సాధారణంగా పనంతా వాళ్ళే చేసుకుంటారు. అందువల్ల ముఖ్యంగా కుడిచేతి వేళ్ళ గోళ్ళు బాగా పెరగక మట్టసంగా ఉంటాయి. అసలు ముందు, గోళ్ళు కొరుక్కోవటం గిల్లుకోటం, డబ్బాల మూతలు గోళ్ళతో తీయటం వంటి అలవాట్లు మానేయ్యాలి. తరువాత నెలకో, [illegible] రోజులకో ఒకసారి చిన్న కత్తెరతో కాని, గోళ్ళు కత్తిరించుకునే సాధనంతో కాని కత్తిరించుకోవాలి. ఎడమచేతికి కొంచెం 'షేప్' తీసుకోవచ్చును. ఇలా చెయ్యటంవల్ల గోళ్ళు గొగ్గులుగా ఉండక, చూడటానికి అందంగా ఉంటాయి. చేతులతో పని చేసేటప్పుడు వేళ్ల చివర్లకి అంటే గోళ్లకి ఎక్కువ రాపిడి తగలకుండా అరచెయ్యి ఎక్కువగా ఆనేటట్లు చూసుకోవాలి. ప్రయత్నిస్తే, ఇదేమంత కష్టంకాదు. బొగ్గులు తీయటానికీ, వేడి బూడిద లాగటానికీ చటుక్కున చెయ్యి పెట్టక కొంచెం ఓపిక చేసుకుని చిమ్టా లేకపోతే గరిట లాంటివి ఉపయోగించటం అలవాటు చేసుకోవాలి. ఇటువంటివి కొత్తలో కొంచెం కష్టంగా ఉన్నా, అలవాటయిపోతే చాలా సుఖంగా ఉంటుంది. ఇక గోళ్లల్లో దూరిన మట్టిని, నిర్లక్ష్యం చెయ్యక, పనంతా అయ్యాక పాత టూత్‌బ్రష్‌తో కాని, కుంకుడుకాయ. పిప్పితో కాని శుభ్రంగా తీసేసి, గోరువెచ్చటి నీరు, సున్నిపిండి ఉపయోగించి రుద్దుకుని, శుభ్రంగా తుడుచుకుని, కాస్త కొబ్బరినూనె రాసుకుంటే, ఎన్నాళ్లయినా గోళ్ళ అందం, వాటితోపాటు అరచేతుల అందం కూడా చెక్కు చెదరకుండా ఉంటుంది. నిత్యకృత్యంగా మనం వాడుకునే దోసకాయలూ, నిమ్మ, నారింజ కాయలూ కూడా సౌందర్య పోషకాలే. దోసకాయలూ, నిమ్మ, నారింజ కాయలూ తరిగాక, ఆ తొక్కలతో కొద్దిసేపు చేతులు రుద్దుకుని, ఆనక గోరువెచ్చని నీళ్లతో కడిగి తుడుచుకుంటే, అరచెయ్యి ఎంతో మృదువుగా ఉన్నట్లు తోస్తుంది. గోళ్లకి కూడా మెరుగు వస్తుంది. ఆకుకూరలు తినటం గోళ్లకి మంచిదంటారు. టొమేటో పళ్లు తినటంవల్ల కూడా గోళ్ల రంగు గులాబీకి తిరుగుతుంది.

ఈపైన చెప్పినవన్నీ కూడా అందరికీ అందుబాటులో ఉండేవి, చవకగా దొరికేవీను. కొద్దిపాటి ఓర్పు, శ్రమ కలిస్తే చేతులు అందంగానూ ఉంటాయి; దీనివల్ల ఆరోగ్యం కూడాను. సంవత్సరానికి ఒకసారైనా గోరింటాకు పెట్టుకోవటం గోళ్లకి ఆరోగ్యప్రదం. ఏమైనా చేతులకి దూమెరుగ్గా, కొబ్బరినూనె రాసుకోటం, చేతులు సాధ్యమైనంత వరకు పొడిగా ఉంచటం చాలా మంచిది.

కొందరికి ముఖంమీద రోమాంచం ఉంటుంది. కొందరు స్త్రీలకి చెంపలమీద జుట్టు ఒత్తుగా ఉంటుంది. దీనిని పెద్దలు 'మొగచెంపలు' అంటారు. పసుపు వాడకంవల్ల ఇటువంటివి పోతాయంటారు. నిజమే కాని, కొందరికి పసుపు 'ఎల్లర్జీ'వల్ల లేనిపోని బాధలు, అంటే ముఖంనిండా పొక్కులు లేవటం, వేడి చేయటం వగైరాలు సంభవిస్తాయి. అందువల్ల ఈ విధానం అవలంబించి చూడండి.

రెండు చెంచాల పిండిలో ½ చెంచా పసుపు, కొద్దిగా కొబ్బరినూనె లేక ఆల్మండ్ నూనె, అప్పుడే అరగదీసిన మంచి—గంధం ఒక చెంచా వేసి కలిపి ముద్ద చెయ్యాలి. (దీనిలో కొంచెం మీగడ కూడా కలిపితే మంచిది) దీనిని ముఖానికి రాచుకుని రుద్దాలి. తరువాత చన్నీళ్లతో ముఖం కడుక్కోవాలి. ఈవిధంగా వారానికి ఒకటి లేక రెండు సార్లు చేసి చూస్తే గుణం కనుపించవచ్చు. రాత్రి పడుకునేముందు తాజా పాలలో ముంచిన దూదిని ముఖంమీద కొద్దిసేపు ఉంచుకుంటే కూడా చాలా మంచిది.

స్త్రీలెప్పుడూ ముఖానికి మాత్రమే కాక, నూనె రాసుకోవటం అన్ని కాలాల్లోనూ మంచిది. శరీరం అంతా బట్టతో కప్పబడి ఉంటుంది కనుక పరవాలేదు కాని, ముఖం, మెడ, చేతులు—వీటిని గురించి ఎంత శ్రద్ధ తీసుకుంటే అంత మంచిది. ఇంటెడు పని చేసుకుని ఒక పది నిముషాలు స్వశరీరం కోసం ఉపయోగిస్తే అందమూ, దానితో ఆనందమూ పెరుగుతాయి.

అందమూ–ఆకర్షణా

ఛాయగారు వ్రాసిన ఈ వ్యాసం చాలా చక్కగా ఉంది. అందం ఉన్నా, అలంకరణ లేకపోతే ఆకర్షణ ఉండదు. చాలామంది అలంకరణలో శ్రద్ధ తీసుకుంటారు కాని, వారికి ఎలా అలంకరించుకోవాలో తెలియదు. అటువంటివారికీ ఈ వ్యాసం సరిపడ కొన్ని విషయాలైనా తెలుపుతుంది.

శ్రీ. ఉషాహేమచందర్ (హనుమకొండ)

* * *

వ్యాసములో ఒకే చిన్న లోపము. అదేమను భోజనాల సమయానికి లేతరంగు చీరలు ధరించమని వ్రాశారు. ఆవిషయు మేమంత సమంజసముగా లేదు. భోజనాల సమయానికి ఒక ప్రత్యేక చీర ధరించరని నా అభిప్రాయము. ఈ లోపము తప్ప మిగతా విషయము అన్నియు చాల చక్కగా రచించారు.

కుమారి కలిదిండి వెంకటరత్నం (కృష్ణాసిమెంట్ కాలనీ)

* * *

"అందమూ— ఆకర్షణా" ప్రతివారూ తప్పక చదువవలసినది. మంచి విషయములు రచయిత్రి వ్రాసినారు.

తుమ్మల బుల్లెమ్మ, వల్లూరి లక్ష్మీశ్వరి (అప్పికట్ల)

* * *

"కట్టు" విషయములో చీరెలు— జాకెట్ల సెలెక్షను, "బొట్టు" "జుట్టు" విషయాలలో ఆమె అభిప్రాయాలు నాకు నచ్చినవి. ఈ వ్యాసములోని విషయములు పాటించిన అందవికారులు అందముగను, అందవతులు మిక్కిలి అందముగను కనుపించవచ్చు.

కుమారి యం. ఈశ్వరమ్మ (పానగల్లు, నల్లగొండ)

* * *

ఈ విషయములు నేటి నవనాగరికతా లోకానికి బాగుగా ఉపయోగపడగలవు.

బట్టు భాస్కరమ్మ జాగ్రడపేట)

వంట చేయటంలో కొన్ని మెళుకువలు

"వంట చేయటంలో కొన్ని మెళుకువలు," వనితా లోకంకి ఎంతో మేలు చేకూర్చగలదు. కొన్ని కూరగాయలు వండటంలో నేను, అప్పుడప్పుడు చెడగొట్టడం తప్పేదికాదు. ఈ వ్యాసంవలన ఆ లోటును తీర్చినందుకు శ్రీ. ప్రభా కృష్ణమూర్తికి నా ధన్యవాదము అర్పించక ఉండలేకపోతిని.

ఇదే విధంగా ఎంతో మంది వనితలకు ఈ వ్యాసం మహోపకారి అయిఉంటుందని నా నమ్మకము.

ఎం. సరిసి (కంద్నా)

* * *

[illegible] (19—4—63) సంచికలో వనితా వాణి వంటలు చక్కగాను చేయు విధము శ్రావ్యా

వేయలేదు. మా అత్తగారు వియ్యము, మినప్పప్పు వేయించి పిసిరి చేస్తారు కాని, మీరు వేయలేదు. మీరు వ్రాసిన విధముగా చేసిన రుచిగా ఉండునా లేక మా అత్తగారు చేసిన విధముగా రుచిఉండునా? ఇది సరిగా తెలుపవలెనని కోరుచున్నాను.

రత్నమ్మ (కడప)

దాంపత్యజీవితంలో రాజీ

ఈ వారం కుమారి గొర్నెని కర్యాణిగారు వ్రాసిన 'దాంపత్యజీవితంలో రాజీ' అనే వ్యాసం నాకెంతో నచ్చినది. పెళ్లి కానిపిల్ల అన్ని కలలు కన్నా వాటిలో ఏ ఒక్కటీ తీరదు. కాని, పురుషుడు తాను ఊహించి నట్లుగానే వివాహం చేసుకుంటాడు. రాజీ అనేది మాత్రం ఒకరిలో ఉంటే సరిపోదు. భార్యలోను, భర్తలోను ఉంటే, దాంపత్య జీవితం సుఖంగా సాగుతుంది.

జి. సుగుణ (వెల్లూరు)

* * *

మానవ జీవితంలో ప్రతివారు— అందులో ముఖ్యంగా పెళ్లికావలసిన యువతీ యువకులు తమ రాని జీవితాన్ని గూర్చి చిత్రంగా ఊహించు కుంటూ— కలలు కనటం సహజం.... పరిస్థితుల ప్రాబల్యమువల్ల వారి ఊహలకు భిన్నంగా— వారి మనస్తత్వాలకు,వ్యతిరేక మనస్తత్వాలుగల వ్యక్తులతో వివాహమే గాని జరిగినట్లయితే— (తాము కనిన) కలలు నిజ—జీవితంలో.... వాస్తవిక జగత్తులో నిజం కావటం కష్టమని గ్రహించి— ఒండొరులు 'రాజీ'పడి, వారి దాంపత్య జీవితాన్ని మధురం చేసుకుంటారని ఆశిస్తున్నాను.

శ్రీమతి వాని (సామర్లకోట)

వంటలు

'లెమన్ జ్యూస్'


[రెండు పద్ధతులు]

నిమ్మకాయలు	2
పంచదార	4 టీచెంచాలు
నీరు	2 కప్పులు
కొంచెం ఐసుగడ్డలు	

నిమ్మకాయలను దొప్పను చేదు రాకుండా పిండి అందు చక్కెరను బాగా కలపండి. అప్ నీరు కలపండి. ఐసు ముక్క వేసుకొని త్రాగితే బాగుంటుంది

రెండో పద్ధతి: నిమ్మకా తొక్కుతీసి, ఒక జగ్గులో తొనా ఉంచుకొని దానికి చక్కె చేర్చాలి. దానిలో ఒక కప్పు మర తున్న నీళ్లుపోయాలి. చల్లారనివ్వా అప్పుడు రసం తీసి, దానికి ఒకక చల్లని నీళ్లు కలిసి ఐసు వేసుక త్రాగితే బాగుంటుంది.

చదువుల్రావు - బి. వి. సత్యమూర్తి



సత్యంవద(ధ)

న్యాయపతి రాజగోపాలం



విశ్వం పూర్తిపేరు విశ్వనాథం. సత్యం పూర్తిపేరు సత్యనారాయణ. ఇద్దరూ సమాన వయస్కులు. విశాఖపట్టణంలో బి. ఎల్. చదువుతున్నారు. హాస్టలులో ఇద్దరూ ఒకే గదిలో క్రిందటి సంవత్సరంనుండీ ఉండడంవల్ల ఇద్దరి మధ్యా స్నేహం బాగా కలిసింది. చదువు సమాప్తం అయింది. పరీక్షలు అవుతున్నై. వచ్చే మూడవ తేదీతో పూర్తి అవుతాయి.

మనం తెర ఎత్తేటప్పటికి రేపటి పరీక్షకు కావలసిన పుస్తకాలు తిరగవేస్తూ, ముఖ్యమైన విషయాలు పైకి చదువుతున్నాడు విశ్వం. గదిలో పచారు చేస్తూ, వింటున్నాడు సత్యం. ఇంతలో పోస్టుమాన్ వాళ్ళ గదిలోకి ఒక కవరు గిరవాటు వేసి వెళ్ళిపోయాడు. సత్యం దానిని తీశాడు. "శ్రీవారికి ఉత్తరం వచ్చింది" అంటూ విశ్వం చేతికి అందించాడు.

విశ్వం కవరు విప్పి చదువుతున్నాడు.

"ఏమిట్రా అంత దీక్షగా చదువుతున్నావ్? మీ నాన్న ఏమైనా పెళ్ళి సంగతులు వ్రాశాడా?" అని సత్యం అడిగాడు.

అవును అన్నట్టు తల ఊపాడు విశ్వం.

"గుడ్. ఏ ఊరు? ఎంతకట్నం? ఏం చదువుకుంది? ఎలా ఉంటుంది?" అని నాలుగు ప్రశ్నలు వేశాడు సత్యం.

ఉత్తరం చదవడం ముగించి చెప్పాడు విశ్వం: "నాకుకాదు—మా చెల్లెలి పెళ్ళి విషయం వ్రాశారు. మా నిర్మలను నువ్వు పెళ్ళి చేసుకోవాలని నా అభిప్రాయం. ఆ సంగతి నువ్వు గ్రహించే ఉంటావు. మా తండ్రిగారికి ఈ విషయం వ్రాశాను. వారు ఏమిటి వ్రాస్తున్నారంటే—"

"ఏమిటి వ్రాస్తున్నారంటే?" అన్నాడు సత్యం—విశ్వం ఉచ్చారణ, గొంతుక అనుకరిస్తూ.

"చదువుతా విను" అన్నాడు విశ్వం. "నీకూ, నిర్మలకీ ఇష్టపడితే—మీ అమ్మ లేనేలేదు—నీవూ ఇష్టపడితే, ఆ అబ్బాయికి తండ్రి లేడని వ్రాశావు కాబట్టి వాళ్ళ తరఫు పెద్దవారెవ్వరో ఎరుసు తీసుకో. తర్వాత సంగతి నేను చూచుకుంటాను."

"సరి సరి నా మీదకే తెచ్చిపెట్టావ్? ఇంతకీ పెళ్ళి గురించి నా అభిప్రాయాలు నీకు చెప్పడం, అహోరాత్రాలు మనం వాదించుకోవడం, జరిగాయా? నా గురించి అప్పుడే మీ తండ్రికి ఎందుకు వ్రాశావ్?" అని సత్యం అడిగాడు.

"నీ మొహం. నీ ఉద్దేశం నెరవేరడం మన ప్రస్తుత సాంఘిక పరిస్థితులలో కుదరదు. ఈ సంగతి నీతో ఎన్ని పర్యాయాలో నేను చెప్పాను. తనకు కాబోయే భార్యను—ఆమెకు తన కాబోయే భర్త అని తెలియనివ్వకుండా—కొన్నాళ్ళపాటు దగ్గరనుండి గమనించాలట. ఇది ఎలాగ వీలవుతుంది? ఇటువంటి పిచ్చి ఉద్దేశాలు పెట్టుకుంటే ఈ జన్మలో నీకు పెళ్ళికాదు" అన్నాడు విశ్వం.

"నాకు మాత్రం అది అతి ముఖ్యమైన షరతు. పెళ్ళి చేసుకోవడం అంటే, ఆజన్మాంతం మనకు కాబోయే భాగస్వామిని, అర్ధాంగిని ఎంచుకోవడం అన్నమాట. ఆమాత్రం జాగ్రత్త మనం ముందు తీసుకోవద్దూ. గుడ్డిగా గోతిలో పడమంటావా?" అన్నాడు సత్యం.

"అందుకే మనవాళ్ళు కుటుంబ సాంప్రదాయం అంత పట్టుదలగా చూస్తారు. మా చెల్లెలి గురించి అనేకసార్లు నేను చెప్పడం నువ్వు విన్నావు. మా నిర్మలవంటి యోగ్యురాలు నీకు తపస్సు చేసినా దొరకదు. నా చెల్లెలని నేనేమీ అతిశయోక్తి పలకడంలేదు" అన్నాడు విశ్వం.

"గట్టి చిక్కే తెచ్చిపెట్టావ్" అన్నాడు సత్యం.

"అనుకున్న ప్రకారం మనం బయల్దేరితే నిన్ను ఒకరోజు మా ఇంటివద్ద దింపి మా చెల్లెలిని నీకు చూపిద్దామనుకొన్నాను. కాని, మా నాన్నగారు నన్ను పదవతేదీవరకు ఇక్కడే ఉండవలసిందని వ్రాశారు" అన్నాడు విశ్వం.

"మళ్ళీ అదేమిటి?"

"నిత్యానందస్వామిజీ అనే వేదాంతి హరిద్వారంలో ఒక రున్నారు. వారు వ్రాసిన గ్రంథాలు ఈమధ్య మా నాన్నగారు చదివారు. అప్పటినుండి నిత్యానందస్వామివారిపైన ఒక గొప్ప గురుభావం ఆయనకు కలిగింది. వారి దర్శనం చేయాలని; వారిని మా ఇంటికి తీసుకువచ్చి కొన్నాళ్ళు ఉంచుకోవాలని, వారివలన తమ సందేహాలు తీర్చుకోవాలని మా తండ్రిగారికి సంకల్పం కలిగింది. వారిని మా ఇంటికి రమ్మని అభ్యర్థిస్తూ ఉత్తరాలు వ్రాశారు. ఇప్పుడు ఆ స్వామిజీ వస్తామన్నారట. తొమ్మిదవతేదీని వారు విశాఖపట్టణం వస్తారట. దివ్యజ్ఞాన సమాజంలో దిగుతారట. పదవ తేదీని మా ఊరు వస్తారు. నన్ను పదవతేదీవరకు ఇక్కడే ఉండి, వారిని మా ఇంటికి తీసుకురమ్మని మా నాన్నగారు వ్రాస్తున్నారు" అన్నాడు విశ్వం.

"అబ్బో పెద్ద గాథే. అయితే నువ్వు మూడవ తేదీరాత్రి రావడం లేదన్నమాట" అన్నాడు సత్యం కుర్చీలో కూర్చుంటూ.

పది నిముషాలు మౌనంగా కూర్చున్న సత్యం తలలో అకస్మాత్తుగా ఒక మెరుపు మెరిసింది.

"ఇంతవరకూ ఆ నిత్యానందస్వామి ముఖం కూడా మీ రెవ్వరూ చూడలేదన్నమాట." అన్నాడు సత్యం.

"లేదు"

"వారికి ఎవరైనా శిష్యులున్నారా?"

"ఏమో తెలియదు. బహుశ ఉండవచ్చు" అన్నాడు విశ్వం. సత్యం తలలో మెరిసిన మెరుపు ఏమిటో ఈపాటికి మీరు గ్రహించే ఉంటారు. పదవతేదీవరకు ఆ స్వామిజీ, విశ్వంవాళ్ళ ఊరు వెళ్ళరు. ఈలోగా తను స్వామిజీ శిష్యుణ్ణని వాళ్ళ ఇంట్లో ప్రవేశించవచ్చును. ఆ నిర్మలను తన ఉద్దేశం ప్రకారం "స్టడీ" చెయ్యవచ్చును. ఒకటి రెండు రోజులలో ఇక స్వామిజీ, విశ్వం, వస్తారనగా ఏదో మిష పెట్టి తను అంతర్ధానం కావచ్చును.

శ్రేష్ఠమైన ప్లాను. "నీ షరతు మన ప్రస్తుత సాంఘిక పరిస్థితులలో కుదరదు" అంటాడు విశ్వం. వాడి మొహం. ఎందుకు కుదరదు? భగవంతుడిచ్చిన మెదడు కాస్త సరిగ్గా పని చే సాధ్యం కానిది ఏదీ ఉండదు అనుకొన్నాడు

ఆ రాత్రంతా సత్యం ఎంత ఆలోచించి ప్లానులో ఏవీ లోపాలు కనపడలేదు.

2

విశ్వం—తండ్రి రామారావుగారు హాల్లో న్నారు. పక్కనే ఇంకొక కుర్చీలో కూర్చొని పుస్తకం చదువుతోంది నిర్మల.

"నమస్కారం! రామారావుగారి ఇల్లు ఇదే అంటూ ప్రవేశించాడు సత్యం.

"నమస్కారం. నేనే రామారావుని. దయచెయ్యండి" అని ఆహ్వానించి, సత్యం కూ న్నాక, "తమరెవరు?" అని అడిగారు రామ గారు. నిర్మల లేచి వెళ్ళి కాస్త దూరంగా చూస్తున్నది.

"నేను హరిద్వారంనుండి వస్తున్నా నన్ను నిత్యానందస్వామిజీ తమ వద్దకు చారు. నేను వారి శిష్యుణ్ణి. నా పేరు సత్యాన అని చెప్పాడు సత్యం.

రామారావుగారు, నిర్మల ఒకరి మొహం చూచుకొన్నారు.

"మీరు హరిద్వారంనుండి వచ్చి ఎన్ని అయింది?" అని ప్రశ్నించారు రామారావు

"ఇదే రావడమండి. నిత్యానందులవారు తేదీని ఇక్కడకు వస్తారు. ఆ మాట మీకు ముం ఉత్తరం వ్రాశామని కూడా చెప్పారు. వారికి నియమాలు, నిష్ఠలు ఉన్నవి. వాటికి అనుకూ ఇక్కడ ఏర్పాట్లు చేయించమని ముందుగా పంపారు" అన్నాడు సత్యం.

"ఇక్కడకు వెళ్ళమని నీతో వారు ఎ చెప్పారు?" అన్నారు రామారావుగారు.

ఏకవచన ప్రయోగం కొద్దిగా బాధ చింది సత్యానికి. "ఇవ్వాళకు మూడవ రో వారు చెప్పిన అర ఘంటలోగానే రైలు సండి" అన్నాడు.

"నువ్వు దొంగవా, మోసగాడివా?" అ రామారావుగారు పెద్ద గొంతుకతో.

"అంత అగౌరవంగా మాట్లాడుతున్నారేమి అన్నాడు సత్యం మొహం ఎర్రగా చేసుకొని.

"ఎందుకా? ఇలాగ రా" అని రామారావు సత్యం—చెయ్యి పట్టుకొని, హాలులోంచి గదిలోనికి ఉన్న కిటికీవద్దకు తీసుకువెళ్ళారు. " చూడు" అన్నారు.

లోనికి చూచాడు సత్యం. గదిలో ధ్యానము కూర్చుని ఉన్నారు స్వామిజీ.

"ఏమిటి చెప్తావ్ ఇప్పుడు?" అన్నారు రావుగారు, సత్యాన్ని తిరిగి కుర్చీలవైపు తీ వెళ్ళి.


సత్యం ముఖాన్ని నెత్తురులేదు. కాళ్ళలో కంపం ప్రారంభించింది. "ఏ—ఏమిటి చెప నాకే తెలియడంలేదే" అన్నాడు హీన స్వరం

"తెలుస్తుంది తెలుస్తుంది. పోలీసులనిపిల్చి గిస్తే బాగా తెలుస్తుంది. పోలయ్యా, పోలయ అని పిల్చారు రామారావుగారు. పోలయ్య వచ్చాడ

39 వ పేజీ చూడు

నికో
క్రిమిసంహార సబ్బు
పార్క్-డేవిస్ ఉత్పత్తి

మీ చర్మాన్ని, మొటిమలు, పొక్కులు, పేయడంనుంచి కాపాడి పరిశుభ్రంగా ఆరోగ్యంగా వుంచుతుంది. దీనితో నిత్యం తలదువ్వుకొంటే, దీని క్రిమిసంహారమురగ, చుండ్రు రాకుండా కాపాడుతుంది. నియమమైన నికో క్రిమిసంహార సబ్బు మీకు మూడు విధాల లాభం చేకూరుస్తుంది: అది పరిశుభ్రంచేయడం, క్రిములను నాశనంచేయడం, సంరక్షించడం. మీ చర్మానికి కావలసిన సంరక్షణ నిత్యంచేయండి.




NATIONAL PD 9162

—మొట్టమొదటి క్రిమిసంహార సబ్బు, నిత్య ఉపయోగానికి.

జీవిత సంగీత

రామలక్ష్మి



(గత సంచిక తరువాయి)

రామకృష్ణ కలకత్తాలో ప్రోగ్రామ్ యివ్వవలసిన రోజు వచ్చింది. అక్కడ జరుగుతున్న ఉత్సవాల్లో సంగీత సభలు కూడా ఏర్పాటుచేశారు. ప్లైట్ రాగానే రామకృష్ణ హడావుడిగా ప్రయాణ సన్నాహంలో అర్ధరాత్రి లేచి బయలుదేరాడు. మీనాక్షి జాగ్రత్తగా ఆరోగ్యం చూచుకోమంటూ పదిసార్లు చెప్పింది. రామకృష్ణకి మీనాక్షి హెచ్చరింపులు అలవాటే. అతను వెళ్తుంటే, అలా చూస్తూ విగ్రహ సదృశంగా చాలాసేపు నిలబడిపోయింది ఆమె. ఏమిటో తెలియని దిగులు హృదయాన్ని చింపి, ముక్కలు చేస్తున్నది. ఇటువంటి వేదన మీనాక్షికి చిరపరిచితమే. అయినా, ఎందుకో కొంత ఆ రోజు కొత్తదనమేదో తోచింది. ఆనాటి ఆఖరకు ఏదో విధంగా క్షణాల్ని లెక్కపెట్టుకుంటూ నిద్రపోయింది. ఆ కలత—నిద్రలో కూడా ఆమెకి సుఖం లేకపోయింది.

తూర్పుదిక్కున వెలుగు—రేఖలు కనిపిస్తుండగా మీనాక్షి కలత—నిద్రనుండి లేచింది. కొమ్మల్లో తెలిక—పిట్టలు తారాడుతున్నాయి. ఎప్పటిలాగే పనుల్లో లీనమయింది ఆమె. ఊపిరాడనట్లుగా తిరుగుతూ, అవ్యక్తంగా, యాంత్రికంగా, పని చేస్తున్నది. రాత్రినుండీ కాళ్ళు చేతులు నొప్పులుగా ఉన్నాయి. ఉన్నట్లుండీ గుండెల్లోకి ఎవరో పెద్ద రాయి ఎత్తుతున్నట్లవుతున్నది. పైగా, ఉపవాసం; శ్రీరామనవమి; ఆరాధన జరుగుతుంది ఆ రోజు. స్వస్థతగా లేనప్పుడు ఉపవాసం చేసి ఆరోగ్యం ఎందుకు పాడుచేసుకోవటం అని కొప్పడ్డగి సరస్వతి. అయినా, మీనాక్షి మొండిపట్టు వదలలేదు. మరొక సమయంలోనైతే, ఆమె ఏం అనుకునేది. కాని ఇప్పుడు అదేదో దోషం అనిపిస్తున్నది. తను భగవంతుడున్నట్లు ఉండలేదు చెప్తే

ఆ పొరపాటుకి రామకృష్ణ శిక్ష అనుభవిస్తాడేమోనని భయం— ఉపవాసానికి దౌర్బల్యం. ఉపవాసం విరమించటం మాన కోరదు.

అస్వస్థ చిత్తంతోనే పనులన్నీ చేయటం సాగించింది. తలనిండా స్నానం చేసింది. నుదుట నిండుగా బొట్టు పెట్టుకున్నది. సరస్వతి సహాయంతో సీతారామ విగ్రహాలను అలంకరించింది. రామచంద్రుడి మెడలో పువ్వుల హారము, సీతాదేవి కంఠంలో ముత్యాల సరమూ అమర్చింది. శ్రీరాముడు చిరునవ్వు నవ్వాడు. సీతాదేవి పెదవులు మరికొంచెం విరుచుకున్నాయ్— కాదు; అలా కనిపించింది మీనాక్షికి. 'ఏమిటే ఇలా నవ్వుతున్నావు రామచంద్రా, మా సీతకు కోపం వస్తున్నది' అన్నది నవ్వుకుంటూ.

భర్తతో కలిసి కూర్చుని పూజలు చేసింది. ఆరగింపు తా పూర్తిచేసుకుని భర్తకు భోజనం పెట్టి, తను ప్రసాదం తీసుకుందామని

38 వ పేజీ చూడండి



జరిగిన కథ

బెలూన్‌లో ప్రయాణ విధానం కనిపెట్టిన ఫాన్ఎగ్‌బర్గ్, ఆయన మిత్రుడు పాల్‌టర్ షెల్ట్, ఇతని బావమరిది మారిస్ స్పీడార్, పని మనిషి ఫిలిప్పిన్‌లు బెలూన్‌లో ధ్రువయాత్రకు బయల్దేరుతారు. గ్రీన్‌లాండ్‌కు తూర్పుగా ఉన్న ద్వీపం చేరక ఒకరోజపాటు నీటిమీద ప్రయాణం చేస్తారు. వారిని నీటి సింహాలు ఎదుర్కుంటాయి.

2

"రెండు నిముషాలా! ఆలస్యమయిపోతుందేమో! మళ్లీ దెబ్బ తీద్దాం రండి!"

గాయపడ్డ జంతువుల సంఖ్య ఎక్కువ అయింది. దెబ్బలు తగలని నీటిసింహాలు మూడింటికన్నా లేవు.

కాని, అవి తెప్ప క్రిందకి వెళ్ళి అక్కడ బీభత్సం చెయ్యడం మొదలుపెట్టాయి.

"దొంగజంతువులు మన్ని ముంచేద్దామని ప్రయత్నిస్తున్నాయి?" అని అరిచాడు మారిస్.

అప్పుడే బెలూన్ పైకి లేవటం ప్రారంభించింది. తమబారినితప్పించుకుని పోతున్న దానిని చూసి నీటిసింహాలు కోపంగా గర్జించాయి.

పాల్ మారిస్‌లు సంతోషంతో కేకలు వేశారు. కాని ఆ రాక్షస మృగాలలో ఒకటి బెలూన్ క్రింది పడవకి వ్రేళ్ళాడుతూ వారితో బాటే నీటిపైకి వచ్చింది. అప్పటికే అది ఒక గజం వరకూ నీటి బయటికి వచ్చేసింది. కోరలలో వేళ్లాడుతున్న దాని బరువుకి బెలూన్‌కి కట్టిఉన్న గొలుసులలో ఒకటి తెగిపోయింది.

ప్రయాణీకులకు భయం వేసింది. తక్కిన గొలుసులు కూడా తెగిపోవచ్చు! అప్పుడేం కావాలి? బెలూన్ గాలిలోకి ఎగసిపోతే దాని క్రిందిపెట్టె సముద్రంలో పడి మునిగిపోతుంది.

"అందరూ సాయపడండి! ఈ 'జోకర్' పని పట్టకపోయామా, మన పని అయినట్టే!" అని కేక వేశాడు పాల్.

దెబ్బలు వెయ్యటానికి సులభంగా ఉంటుందని అతను పెట్టి చుట్టూ ఉన్న బాల్కనీ మీదికి వెళ్ళాడు; చురుకుగా దెబ్బలు కురిపించాడు. కాని ఆ రాక్షస మృగం తన పట్టు వదలక గాలిలో ఎగిరిపోతున్నట్లు గ్రహించి బెలూన్ క్రింది పెట్టె తీవ్రంగా ఆడించడం మొదలు పెట్టింది.

కొంతసేపటికి బాల్కనీ చుట్టూ ఉన్న పిట్టగోడ ఊడిపోయింది. పాల్ గొడ్డలి పైకి ఎత్తి వీలయినంత బలం కొద్దీ నీటిసింహం తలమీదకొట్టాడు. అదే సమయానికి ఫ్రెడరిక్ దానికుడివైపు దంతం మీద గొడ్డలితో ఒక వేటు వేశాడు. మారిస్ కత్తితో దాని కుడికంటిలో పొడిచాడు.

అయినా ఆ మృగం దాని పట్టు విడవలేదు. దాని విజృంభణ కొంచెం తగ్గింది; బెలూన్ క్రిందిపెట్టె కుదుపు తగ్గింది. అంతే. అప్పటికే దాని దేహం బరువుకి మిగిలిన ఒక్క దంతంతో వేళ్లాడడం కష్టంగా ఉండి ఉండాలి.

"దీని చర్మం చాలా మందంగానే ఉంది!" అన్నాడు పాల్.

అని, తిరిగి తన భయంకరమైన గొడ్డలిని ఎత్తి ఆ దంతంమీద మరొకదెబ్బ వేశాడు.

అందరూ విజయోత్సాహంతో అరిచారు. నీటిసింహం దభేలుమని సముద్రంలో పడిపోయింది. దాని భారం వదలిపోయిన బెలూన్ బాణంలాగ గాలిలోకి ఎగసిపోయింది.

"ఈ వేగగమనం తగ్గించాలి!" అన్నాడు ఎగ్‌బర్గ్.

తన యంత్రసాధనం వద్దకు వెళ్లి బెలూన్ ఊర్ధ్వగమనాన్ని అరికట్టాడు.

తర్వాత బెలూన్‌ని తిరిగి క్రిందకు

దింపాడు. అదృష్టవశాత్తు వారు దిగినచోటికే ఒక అలకు అంతకు ముందు కట్టిఉన్న తెప్ప కొట్టుకు వచ్చింది. గాలి ఏమాత్రం వీయడం లేదన్నమాట!

* * *

మర్నాడు విశేషమేమీ లేకుండానే గడిచింది! ప్రయాణీకులు ఎంత హుషారుగా ఉన్నా అలసట తప్పలేదు. రెండు రోజులలోనూ ఇరవయినాలుగు మయిళ్లకన్నా సాగలేదు. అప్పటికి బెలూన్ 88 డిగ్రీల 52 సెకండ్ల అక్షాంశము మీద ఉన్నది.

విశ్రాంతి సమయం వచ్చింది. ఫ్రెడరిక్ చెప్పాడో లేదో మారిస్ ఫిలిప్పిన్‌లు తెడ్డువెయ్యడం మాని వేశారు. అంతకుముందు ఉన్న వారి ఉత్సాహం తగ్గింది. మారిస్ నిగ్రహం చూపించాడు కాని ఫిలిప్పిన్ ఉండబట్టలేక —

"అయ్యో! మనం ఎక్కడకయినా చేరిన ట్లేనా?" అని అడిగాడు మూల్గుతూ.

"ఆహా! రెండు రోజుల్లో మన లక్ష్యం సాధిస్తామనుకుంటున్నా నబ్బాయ్!" అన్నాడు ఫ్రెడరిక్.

"రెండు రోజులా!" అన్నాడు మారిస్. "నిజంగానే?"

"నిజంగానే" అని సమాధానం ఇచ్చాడు ఫ్రెడరిక్ చిరునవ్వుతో. "కావలిస్తే నువ్వే చూసుకో!"

ఇలా అంటూ, ఒక దూరదర్శిని మారిస్‌కి ఇచ్చి, ఉత్తరం దిక్కుగా చూపిస్తున్నాడు.

మారిస్ దానిని కంటికి ఆన్చి కొన్ని క్షణాల కాలం పరిశీలనగా చూశాడు. తర్వాత అలసటనంతా మర్చిపోయినట్లు సంతోషంగా కేకలు వేశాడు.

"భూమి! భూమి!" అని అరిచాడు. ఇది నిజంగానే భూమే! ఇంకొంచెం పైకిపోతూనూ మన భూగోళం ఇరుసు పైకి పొడుచుకుని కనిపిస్తుంది!... విజయం మనదే! విజయం!..."

మరునటిదినం ఏడుగంటలకే తెడ్లు వెయ్యటానికి పూనుకున్నారు, మళ్లీ.

సాయంకాలం ఆరు లోపల కనీసం ఇరవయి మయిళ్లయినా ముందుకు సాగాలని వారి ఉద్దేశం; కాని ఇంతలో ఒక చిక్కు వచ్చింది.

కొన్ని గంటల ప్రయాణం తర్వాత వారి 'పడవ' సముద్రంలోని ఒక ప్రవాహంలో చిక్కుకుంది. ఈ ప్రవాహం తూర్పు వైపుగా సాగిపోతోంది. దీనిలో కొట్టుకుపోకుండా ఉండటానికని చాలా ప్రయత్నం చెయ్యవలసివచ్చింది. ఇద్దరు చే[...] పని ముగ్గురు చెయ్యవలసివచ్చిం[...] అదీకాక ఉత్తరంగా వెళుతున్నా[...] కాబట్టి పడవకి ఒకవైపున తె[...] బలంగా వెయ్యడం అవస[...] అయింది. ఆపక్కన కట్టిఉన్న తా[...] దీనికి కొంచెం అడ్డు వచ్చాయి...

అయినప్పటికీ నావికులు త[...] ప్రయాస తగ్గించలేదు. రాత్రి [...] గంటలకి పన్నెండు మైళ్లు ప్రయా[...]ణం పూర్తి చేశారు. దీనికి వా[...] పడ్డపాట్లు ఎంతో చెప్పనలవికాద[...] బడలిక కొంత తీర్చుకున్న తర్వా[...] తమ ప్రయత్నం తిరిగి కొ[...]

—36వ పేజీ చూడ[...]

మా చిట్టి పాప

మధురాంతకం దొరస్వామి

చిన్నారి పొన్నారి మాచిట్టి పాప
మందహాసద్యుతుల మెరసేటి పాప!
అనసూయ అంతటి ఆదర్శ మహిళవై
ఉంటావు మాచిట్టి చిన్నారి పాప

కంటికీ మాయింటి కనకంపు బొమ్మవై
మింటిలో స్వర్గంబు ఇంటిలో స్థాపింప
స్వర్గసీమగ యిల్లు చేయుచుంటావు!
చిన్నారి పొన్నారి మాచిట్టి పాపా
మందహాసద్యుతుల మెరసేటి పాప—

నీ పాల బుగ్గలన్ చిన్నారి నవ్వులే
పారిజాతపు పూల పరిమళపు వరవళ్ళు...
కామధేనువులాంటి కమనీయ దృక్కులే
కాంచగల్గితి మికను ధన్యమైనది గృహము!
చిన్నారి పొన్నారి మాచిట్టి పాప
మందహాసద్యుతుల మెరసేటి పాప

విద్యావతిగ నీవు విఖ్యాతి గాంచుమా
భావిజీవితమందు భరతాంబ [illegible]వై!
చిన్నారి పొన్నారి మాచిట్టి పాప
మందహాసద్యుతుల మెరసేటిపాప!

గ్రహస్థితి

మేషంలో సూర్యుడు; వృషభంలో బుధుడు; కర్కాటకంలో అంగారక రాహువులు; మకరంలో శని కేతువులు; మీనంలో గురు శుక్రులు; సింహ కన్య తులలలో చంద్రుడు.

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారంలో గౌరవము, పలుకుబడీ బాగుంటవి. ధన విషయంలో మీరు అనుకుంటున్న పద్ధతిలో ప్రయోజనం కనుపించకపోవచ్చు. మీ క్రింద పని చేసే మనుష్యులతో పేచీలు రాకుండా చూచుకొనవలసిన సమయం. విలువగల వస్తువులు కొంటారు. ఎదటివారి ఆంతర్యాన్ని గ్రహించి మీ పనులను చక్కబెట్టుకొన గలుగుతారు. వారం రెండవ భాగంలో మీ ఆరోగ్యం బాగుండదు. ప్రయాణాలు అనుకూలిస్తవి. ధనాదాయం మామూలుగా ఉంటుంది. బంధుమిత్రులవల్ల ఖర్చులు పెరుగుతవి. సాధ్యమైనంత వరకు శ్రమను తగ్గించుకొనటానికి ప్రయత్నించండి. సాధారణ విషయాలను గురించి కూడా తీవ్రంగా యోచిస్తూ ఉంటారు.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

ఈ వారంలో అప్పుడప్పుడు మీ అభిప్రాయాలు మార్చుకొంటూ ఉంటారు. సహాయం చేయవలసినవారు చల్లగా వెనుకకు తప్పుకొంటారు. ఇతరులవద్దనుంచి రావలసిన ధనం సమయంలో వస్తుంది. మీ ప్రసంగాలతో అప్రయత్నంగా స్నేహితులను నొప్పించటం జరుగుతుంది. ప్రయాణాలు శ్రమకరంగా తోచగలవు. డబ్బుకు సంబంధించిన లావాదేవీలతో మొదటనే నిష్కర్షగా ఉండవలసిన సమయం. ఋణ బాధలను తగ్గించుకొంటారు. ఉద్యోగ వృత్తులలో ఎదటివారు మీ మాటను మిలముఖంగా ఆమోదించకపోవచ్చు. నిదానంమీద విలువ లభిస్తుంది. కుటుంబ విషయాలలో ఉత్సాహవంతమైన కాలం. విద్యా విషయములలో ప్రకాశించ గలుగుతారు. మంచి మిత్రులు లభిస్తారు.

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా., ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

బాహ్యవిషయాలలో చక్కగా రాణించ గలుగుతారు. ప్రస్తుతం ఖర్చులు మాత్రం మీ శక్తిని మించవచ్చు. మానసికంగా నిబ్బరము, సమయానుకూలంగా యోచన కలిగి వ్యవహారాలను చక్కబెట్టుకొన గలుగుతారు. కొన్ని సమయాలలో ఇతరుల సందేహాలను తీర్చవలసిన బాధ్యత మీపైన పడుతుంది. సంఘ కార్యాలు, ధర్మకార్యాల సమర్థతతో నెరవేర్చగలుగుతారు. స్వకార్య నిర్వహణలో మాత్రం సాధారణ చిక్కులను ఎదుర్కొంటూ ముందుకు పోవలసి ఉంటుంది. గాలివార్తలను నమ్మి, ఏ పనిలోను ధనం వినియోగించవద్దు. బంధుమిత్రులలో కొందరు మీ మాటను సమర్థిస్తున్నా మరొకప్రక్క మిమ్మలను నిరుత్సాహపరచేవారు కూడా ఉంటారు. ధైర్యంగా ఉండండి.



దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

3-5-1963 శుక్రవారము మొదలు 9-5-1963 గురువారము వరకు

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష.)

శ్రమకొద్దీ ఫలితం పొందగలుగుతారు. ఈ కాలంలో మనస్సు ఉత్సాహంగా ఉంటుంది. ఆర్థిక స్థితి బాగుంటుంది. మీరు ఎదురుచూడని శుభవార్తలు తెలుస్తవి. క్రొత్త క్రొత్త ఆలోచనలు వస్తూ ఉండటంవల్లనూ, కార్యభారం పెరగటంవల్లనూ అసౌఖ్యం కనుపిస్తుంది. అధికారులవలన మేలు కలుగతగిన సమయం. మీరు వ్రాసే ఉత్తరాలలోను, లెక్కలు మొదలయిన వానిలోను జాగ్రత్త, కార్యదీక్ష అవసరం. కుటుంబంలోనివారి ఆరోగ్యం గురించి ఆందోళన కలుగుతుంది. ఈ సమయంలో తొందరపడి ఎవ్వరి మాటను త్రోసివేయటం మంచిదికాదు. మిమ్మలను మోసగించటానికి అవకాశం నిమిత్తం ఎదురుచూచేవారు ఉంటారు.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

నిదానంగా ఉండవలసిన సమయం. అదృష్టం కలసివచ్చినట్లే కనుపిస్తుంది. అయితే చేతికి అందే వరకు నమ్మటానికి వీలు ఉండదు క్రమక్రమంగా శ్రమ పెరుగుతుంది. పదిమందిలో గొప్పగా కనుపించతగిన హంగులు ఏర్పడుతవి. ముందు ఆలోచన లేకుండా ఖర్చులను పెంచుకొని ముఖ్యమైన పనులలో చిక్కుపడతారు. పిల్లల మూలంగా సంతోషము, సుఖము లభిస్తవి. వారం రెండవ భాగంలో చార్త్రలు తెలుస్తవి. వృత్తిలో తలవని తలంపుగా కలిగే మార్పులు ముందు ముందు ధన స... సూచనలకు దారితీయవచ్చు. అంతస్తు కలవారితో స్నేహం లభిస్తుంది. ఇంతకుముందు అశ్రద్ధగా ఊరుకొన్న పనులను ఈ సమయంలో శ్రమపడి పూర్తిచేస్తారు.

ఈ వారము ధరలు

మిర్చి ధరలో గిరాకి లక్షణం కనుపిస్తుంది. ధనియాల ధర మందీలో ఉంటుంది. పెసలు, మినుముల ధరలలో పెద్ద మార్పు ఏమీ ఉండదు. వేరుశనగ నూనెధర తగ్గుతుంది. నూలు, నూలు వస్త్రాల ధరలలో కొద్ది తగ్గుదల కనుపిస్తుంది. కర్పూరం వెల కొద్దిగా పెరుగుతుంది.

* * *

కన్య :

(ఉత్తర 2, 3, 4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

ఇంతకుముందు కలిగిన చికాకులు, చిక్కులు బంధుమిత్రుల సహాయంతో తీరిపోతవి. ఏ పనిలోను ముందుగా ఆశ కనుపించదు. కాని, దైవికంగా కలిగే మార్పువల్ల గౌరవం దక్కుతుంది. ప్రయాణాలు చేస్తారు. ధనాదాయం మామూలుగా ఉంటుంది. కుటుంబంలో ఎవరికో ఒకరికి అనారోగ్య బాధలు కనుపిస్తూ ఉంటవి. మీ మాటలలో ఎదటివారికి సందేహం కలుగకుండా చూచుకొనటం అవసరం. శుభకార్య ప్రయత్నాలలో ఆలస్యం కనుపిస్తుంది ఇంతకుముందు మిమ్మలను ఇబ్బంది పెట్టినవారే మీ మాటను గౌరవిస్తారు. ఉత్సాహంతో ముందుకు పోగలుగుతారు.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

వృత్తిలో ధనము, గౌరవము—వీటికి లోటు ఉండదు. ఎడతెరపిలేని పనులు వచ్చిపడుతూ ఉంటవి. కుటుంబంలోనివారి అసంతృప్తిని తీర్చటం పెద్ద సమస్యగా కనుపిస్తుంది. మానసికంగా సుఖం తక్కువ. ఆస్తులమీద, వస్తువులమీద ధనం వినియోగిస్తారు. క్రొత్తవారిని స్నేహం చేసుకొంటారు. మీ ఆరోగ్యం బాగుంటుంది. ఇతరుల అసూయవల్ల వృధా మాటలు, అపవాదులు రాగల అవకాశాలున్నవి. ముందుగా ఫలితం ఊహించజాలని లాటరీ వంటి వానిలో దిగవద్దు. తలవని తలంపుగా ధనం లభిస్తుంది. వారాంతంలో కష్టవార్తలు వింటారు. పిల్లల మూలంగా సంతోషం లభిస్తుంది. తీర్థయాత్రలు చేస్తారు

* * *

వృశ్చికం :

(విశాఖ 4-వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

మీ కార్యక్రమాలు ఒక వరుసలో చక్కగా జరుగుతూ ఉంటవి. అందుకు కావలసిన హంగులు లభిస్తవి. అధికారులతో పరిచయం లభిస్తుంది. సంఘంలో చక్కగా ప్రకాశించటానికి తగిన అవకాశాలు లభిస్తూ వస్తవి. కుటుంబ సమస్య

...పరిష్కారమార్గాలు లభిస్తాయి. మీ ఆలో
చనలు, పనులు పదిమందినీ సంతృప్తిపరచగలవు. ఆదాయం బాగా వృద్ధి కాదగిన సమయం. శారీరకంగా కొంత అసౌఖ్యం సూచిస్తుందే కాని, విశేష బాధలకు అవకాశం లేదు. వారాంతంలో ప్రయాణము చేయవలసి రావచ్చు. కుటుంబంలో శుభ సంతోష వాతావరణం కనుపిస్తుంది. వినోద విషయాలలో పాల్గొంటారు.

*　　*　　*

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఇంతకుముందున్నటువంటి భయము, సందేహాలు తీరిపోయి, ధైర్యంగా ఏ పనినైనా చేయగలుగుతారు. కావలసిన ధన సహాయం లభిస్తుంది. దూరపు ప్రయాణాలు చేస్తారు. స్వయంగా ఆలోచించుకొనగల శక్తి లభిస్తుంది. సంబంధంలేని కలహాలలో ప్రవేశించవలసివస్తుంది. తలవని తలంపుగా వస్తువులు పోయే అవకాశా లున్నవి. వృత్తిలో ప్రశాంతంగా కాలం జరుగుతుంది. ప్రస్తుతంలో మీరు అనుకొన్నంత ఆదాయం కనుపించకపోవచ్చు. ఉష్ణ వాయు ప్రకోపాలవల్ల అనారోగ్యం కనుపిస్తుంది సూర్య నమస్కారాలు, అంగారక గ్రహ జపము చేసుకొనండి. క్షేమారోగ్యాలు లభిస్తవి.

*　　*　　*

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

మానసికంగాను, బాహ్య విషయాలలో కూడా ఓర్పుగా ఉండటం అవసరం. కుటుంబంలో అనారోగ్యాలు, ఆర్థిక చిక్కులు ఎదురుపడుతూ ఉంటవి. ఏవో కొన్ని పనులు అనుకూలించినట్లు కనుపించినా, మొత్తంమీద శ్రమ మాత్రం తప్పదు. కావలసిన ధనం ఆలస్యంగా వస్తుంది. బంధువుల కార్యభారం పెరుగుతుంది. విలువ యోగమైన మాటలతో మిమ్మల్ని నమ్మించి ఇబ్బంది—పెట్టేవా రుంటారు. కోర్టు కచేరీలలో అనుకూల సూచన లున్నవి. వారం రెండవ భాగంలో శుభవార్తలు తెలుస్తవి. దైవకార్యాలు అనుకూలిస్తవి.

*　　*　　*

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)


గతవారంకన్నా నెమ్మదిగా ఉంటుంది. ధనాదాయం పెరుగుతుంది. మీ విద్యను చక్కగా వినియోగించుకొనగలుగుతారు. కుటుంబంలో సంతోషదాయకమైన కాలం. ఆర్థిక స్థితి బాగుంటుంది. [illegible] మోసం చేయటాని... వారు ఉంటారు. కాని, దైవానుగ్రహ... మెల్లగా తప్పుకొనగలుగుతారు. తలవనితలం... ముఖ్య స్నేహితులకు దూరం కావలసివస్తు... మీ తొందరపాటువల్ల సుఖం తగ్గే అవ... లున్నవి. రాజకీయాలలో గౌరవం, కార్యసిద్ధి... స్తవి. అధికారుల ప్రోత్సాహం లభిస్తుంది. కార్యాలకు ఆటంకాలు రావచ్చు.

*　　*　　*

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవ...

మీ సంకల్పం సక్రమంగా నెరవేరతగిన సమ... సంఘంలో మంచితనంతో గౌరవం పొంద... వారు. అయితే ధన విషయంలో అదృష్టం... కల్పినట్లు కనుపించకపోవచ్చు. అన్ని రంగాల... అవసరమైన సహాయం లభిస్తుంది. కుటుం... యాలలో కొంత ఉద్రేకపూరితమైన వాతా... కనుపిస్తుంది. అయినా ఏ పనికీ యిబ్బంది క... వదు. స్నేహితుల నిమిత్తం మీ సౌఖ్యాన్ని ... కొనవలసివస్తుంది. పడమర, ఉత్తర ది... నుంచి శుభవార్తలు తెలుస్తవి. ఇంతకుమ... మిమ్మల్ని వివారపెట్టిన సమస్య ఈ సమయ... మీకు లాభిస్తవి.



వి. యస్. అవధాని.

చరిత్ర ధోరణి

ప్రజల స్థితిగతులు బాగుపడ్డానికి డబ్బు కావాలి, డబ్బును లభింపజేసే పొలాలూ, యంత్రాలూ కర్మాగారాలూ ప్రభుత్వ నిర్వహణలో ఉంటే ఎవరికి ఏమి కావాలంటే అది వారికి ప్రభుత్వమే ఇస్తుంది. అవసరాలకు సరిపోయేదానికంటే ఎక్కువ ఎవరి దగ్గరా ఏదీ ఉండదు. కనుక భాగ్యవంతులూ, పేదవారూ అనే వ్యత్యాసం ఉండదు. ప్రజల స్థితిగతులు బాగుపడుతవి.'' అని ఒక సిద్ధాంతము.

ఈ సిద్ధాంతం ప్రాతిపదికగా కృషిచేసి అభ్యున్నతి సాధించిన దేశము సోవియెట్ రష్యా. ఈ సిద్ధాంతము ప్రాతిపదికగా సంపదను ఎక్కువ చేసుకొనడానికి యత్నించుతున్న దేశము కమ్యూనిస్టు చైనా. లక్ష్యంలో తగాదా లేదు ఈ రెండు దేశాలకూ. లక్ష్యసాధనకు అనుసరించే పద్ధతులలో తేడా ఉన్నదని అనిపించుతున్నది లోకానికి. ఆ ఉభయ దేశాల నాయకులూ ఒకరిపై నొకరు ఇటీవల చేసిన విమర్శలు, విమర్శలనుబట్టి చూచినా పద్ధతులలో తేడాయే గాని, వైరుధ్యం ఉన్నదని వారు చెబుతున్నట్లు తోచదు.

"ఇది మాలో మా తగాదా. ఇతరులు జోక్యం పెట్టుకోరాదు... పెట్టుకున్నారా ... శాస్తి జరుగుతుంది'' అన్నాడు సోవియెట్‌రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్.

"దేశ కాల పరిస్థితులనుబట్టి మారుతవి ఎత్తుగడలు. లక్ష్యం మాత్రం మారదు. లక్ష్యం మారనంత కాలమూ సోషలిస్టు దేశాలన్నీ కలిసి పనిచెయ్యాలి; పనిచేస్తవి. వాటిలో వాటికి ఎన్ని తగాదాలు వచ్చినా పెట్టుబడిదారీ దేశాలతోనూ, వాటి ఏజెంట్లతోనూ యుద్ధం సంభవించితే సోషలిస్టు దేశాలన్నీ కలిసి పెట్టుబడిదారీ దేశాలను ఎదుర్కొంటవి'' అన్నాడు ఒక మార్క్సిస్టు ప్రముఖ వ్యాఖ్యాత.

రెండవ ప్రపంచయుద్ధకాలంలో ఇందుకు భిన్నంగా అమెరికా, బ్రిటన్‌లతో చేతులు కలిపినది సోవియెట్‌రష్యా. కనుక ఇప్పుడు భారతదేశంపై చైనా యుద్ధానికి దిగితే అమెరికా, బ్రిటన్‌లతో రష్యా సహకరించి చైనాపై యుద్ధానికి దిగుతుందని భ్రమపడరాదు.

"అట్టి రోజు రానేరాదు'' అని బ్రిటన్‌లో కొంత పత్రిక యజమాని శ్రీ రాయ్ థాంప్సన్‌తో మాటాడిన సందర్భంలో స్పష్టం చేశాడు శ్రీ కృశ్చేవ్.

"సరదాకోసం అప్త మిత్రులు పోట్లాడు కుంటారు. చైనీయులతో ఎప్పుడూ స్నేహంగానే ఉంటాము మేము...... బ్రిటన్, అమెరికా, తదితర దేశాలలోని శ్రామికులందరూ కలిసి ఒకేఒక పెద్ద కుటుంబంగా ఏర్పడే రోజు తప్పకుండా వస్తుంది.... అంతేకాని అమెరికా, బ్రిటన్, సోవియట్ రష్యా కలిసి చైనీయులను ఎదిరించే రోజు మాత్రం ఎన్నటికీ రాదు'' అని విశదం చేశాడు రష్యా ప్రధాన మంత్రి.

అయితే మరి రష్యాతో కూడా చైనాకు సరిహద్దు తగాదా వస్తే ? అది వేరే సంగతి. తగాదా వస్తే సూచనలు వార్తలు వెలువడుతున్న మాట నిజమే. అట్లా అనిపించడం కూడా కమ్యూనిస్టుల ఎత్తులలో ఒకటి గాదన్న నమ్మకం ఏమిటి ? "సోదర రాజ్యానికి'' "ఆసరను'' సోవియట్‌రష్యా వదలివేయలేదని ఎందుకని అనుకోవాలి ? మనం నష్టపడ్డది చాలక ఈ విధంగా నష్టపడేవారు ఇంకా కొంతమంది ఉన్నారను కోవడం చవకబారు సంతృప్తి.

భారత దేశానికి సంబంధించినంతవరకూ పరిశీలించవలసిన అంశం ఇదే— "రష్యా చైనాల మధ్య నిజంగా తగాదాలున్నవా ? ఉంటే, ఆ తగాదాలు భారతదేశానికి ప్రయోజనకరంగా పరిణమించు



క్రుశ్చేవ్.

తవా ? రష్యా—సహాయం విషయమై భారతదేశం ఆశపెట్టుకొనడం సమంజసమా ?

ఇంతవరకూ లభించిన ఆధారాలను బట్టి పై ప్రశ్నలకు సమాధానాలివి : "స్వార్థ ప్రయోజనంకూడా ఉంటేతప్ప చైనాను వదలి భారతదేశాన్ని సోవియట్ రష్యా బలపరచదు. ఎంటే కమ్యూనిజం వ్యాప్తికి ఉపయోగపడగలదని భావించితే మాత్రమే చైనాతో వస్తే యుద్ధంలో భారతదేశాన్ని బలపరుస్తుంది రష్యా. అట్లా బలపరచడంకూడా 20వ శతాబ్దపు మార్క్సిస్టుల ఎత్తులలో ఒకటి మాత్రమే కాగలదు.

"సహ—జీవన విధానమే మార్క్సిస్టుల ఎత్తులలో ఒకటి అయినప్పుడు రాజకీయాలలో ఖచ్చితమైన నియమంనే వేమీ ఉండవు. ముందు ఏమి జరుగబోతుంది అనే అంశముపై ఖచ్చితమైన నిర్ణయాలు అసంభవము.

"మిగ్ విమానాలనుసప్లయ్'' చేస్తున్నది కనుకనే భారత దేశమంటే సోవియట్ రష్యాకు అభిమానం కలదనే వాదన హేతువాదనే కాజాలదు. "అభిమానం''కూడా కమ్యూనిస్టు దృక్పథంలో సాధనమే. దేనికి అభిమానించడం ? ఆప్తమిత్రులను కనిపించడానికి. ఆ భ్రమలో పడే దేశం పాశ్చాత్య రాజ్యాలనుంచి విడిపోతుంది. ... వలసినంత సహాయం సోషలిస్టు రాజ్యాల... రాదు. ఫలితంగా ఒంటరి అవుతుంది ఈ ... పడే రాజ్యము. అట్టి దశలో దానికి కమ్యూనిస్టు శరణ్యం— ఇదీ ఈ అభిమానం తాత్పర్యం చరిత్ర చెప్పిన పాఠం.''

* * *

భారత భూభాగంపై చైనా దురాక్రమణ ... వచి. వాస్తవానికి ఈ దురాక్రమణ ఒక్కరోజులో జరగలేదు. కొంచెం కొంచెముగా కొంతకాలం భారత భూభాగమను వంచుకొన్నది చైనా. ... క్రమణ జరుగుతున్నదని పార్లమెంట్‌లోనూ, బయటా ఉపన్యాసాలు జరిగినవి.

ఆ ప్రసంగాలు సోవియెట్ రష్యా చెవు సోకేదనడానికి దాఖలాలు లేవు. భారత భూ... మును చైనా ఆక్రమించుకొంటున్న ... మాస్కోకు తెలియదనడం రాజకీయ ...



మావో.

అవుతుందేమో గాని, వాస్తవం మాత్రము ... వాస్తవ మేమిటంటే "మన కాళ్ళమీద నిలబడడానికి'' యత్నించలేదు. అసలు ఆ ఆ... చేయలేదు సరిగదా, మనకు "కాళ్ళు'' ఉన్నవో, లేవో; ఉంటే, ఎట్లా ఉన్నవో స్థితిలో ఉన్నవో ? ఎంతదూరం పరుగెత్తగలిగిన సత్తా వాటికి ఉన్నదో ఇంతకా పరామర్శించుకోలేదు మనము.

తీరా నిలబడవలసిన సమయం వస్తే వెనక్కి పరుగెత్తవలసివచ్చినది. లేదు ... పరుగెత్తడంలేదు అన్నాము కొంతకాలము. పరుగెత్తడమే కాదు అన్నాము. అంటూ ... ఏదైతే జరుగదని ఇంతకాలమూ అను... వచ్చామో అదే, జరిగినది. దీనికి "మిత్రద్రో... అని పేరు పెట్టాము.

మనకు నిజంగా మిత్రులైనవారు మ... అవసరాంతం పైనిక పరికరములను పంపి... వారు ఎట్లా మనకు సహాయపడడము. కను...

—36 వ పేజీ చూ

దేశ రక్షణకై ఆయుధాలు
ఎంత అవసరమో ఉత్పత్తి కూడా అంత అవసరమే!



విస్తారు ఉతికే బట్టలన్నియు మెరిసే తెల్లగాను, పరిశుభ్రంగాను వుంటాయి! సర్ఫ్‌యొక్క ఉతికే అధిక శక్తివల్లనే. ముద్దల కొలందీ మరగ! మీ షర్టులు, చీరలు, రవికెలు, పిల్లల బట్టలు, ప్రతిదీ అమిత తెల్లగాను, అతి శుభ్రంగాను వుంటుంది. సర్ఫ్‌తో ఇంట్లో ఉతుక్కోండి.

సర్ఫ్ అమిత తెల్లగా ఉతుకును

ఎపి. 28-140 టి.

హిందూస్థాన్ లీవర్ ఉత్పత్తి

దొంగ బంగారం వ్యాపారి

రోనాల్డ్ బ్రూకర్

4

కరాచీ చేరగానే విమానంలోనుంచి ఉరికాననే చెప్పాలి. నా సూట్‌కేస్‌తోబాటు ఆకుపచ్చని హోల్డాల్ ఒకటి తీసుక వెళ్ళటం నాకు అలవాటు.

విమానం—ఉద్యోగుల సామాన తనిఖీ చేసే గది వేరుగా ఉంటుంది.

తక్కినవారంతో వెళ్ళిన తర్వాతనే నేను ఆ గదికి వెళ్ళాను.

కస్టమ్స్ ఉద్యోగులలో చాలామందితో నాకు పరిచయం ఉంది. ఎప్పుడు అటు వెళ్ళినా, వారికి విస్కీ సీసాలు చవకగా అమ్మటం అలవాటు చేసుకున్నాను. (విమానంలో సిగరెట్లు; సారాయి కలిసిన పానీయాలు 'సుంకం' లేకుండా అమ్ముతారు.)

ఈసారి మూడు సిగరెట్ల పెట్టెలు, అయిదు విస్కీ సీసాలు వారిముందు పడేశాను.

వారంతా వాటిచుట్టూ మూగుతూ ఉండగా పక్క గదిలోనుంచి ఒక కూలీ వచ్చి హడావుడి లేకుండా నా సూట్‌కేసుని ఒక ట్రాలీమీద వేసి, లాక్కెళ్ళిపోయాడు.

ఇదంతా అతి సులువుగా జరిగిపోయింది.

అబ్దుల్ పద్ధతులంటే నాకుండే గౌరవం ఎక్కువయింది.

కాని, ఆ కూలీ అటు పోయాడో లేదో మరొక తలుపు తెరుచుకుని ముగ్గురు అధికారులు లోపలికి వచ్చారు. వారిలో ఒకతను, "ఎక్కడివా రక్కడే నుల్చోండి!" అని అరిచాడు.

అతనే బి. ఓ. ఎ. సి. సెక్యూరిటీ ఆఫీసరయిన శ్రీ డగ్లస్ బుకనాన్ అని వెంటనే గుర్తుపట్టాను. అతనితోబాటు, కరాచీ పోలీసు శాఖకి చెందిన శ్రీ షా ఉన్నాడు. కస్టమ్స్‌లో పని అతను చూసుకుంటూ ఉంటాడు.

మిగతా కస్టమ్స్‌వారు మొహాలు తేలవేశారు. నేనో? వణుకుతూ అక్కడే నుంచుని ఉండిపోయాను.

"ఓహో! బ్రూకర్" అన్నాడు పోలీసు అధికారి, "ఇది నీ సామానేనా?"

అవునన్నట్లు తల ఊపాను. "చూస్తారేం, తనిఖీ చేసుకోండి! కావలసినంత వెతకండి!" అన్నాను ధైర్యంగా.

రెండు గంటలసేపు వెతికారు. ఆ తర్వాత ఏడు గంటలు నన్ను పరీక్ష చేశారు.

ఇక ఫరవాలేదనుకున్నాను. వారికేమీ చిక్కలేదు.

అంతే; వారొక 'బాంబు' పడేశారు. 'బాస్' తో నాకున్న సంబంధం వివరాలన్నీ వారికి తెలుసు.

ఒక క్షణం వారిని నమ్మలేదు నేను.

కాని, వారికి నిజంగానే అంతా తెలుసు.

నేను నిర్దోషినని అరుస్తూనే ఉన్నాను. నన్ను కరాచీ జెయిలుకి లాక్కుపోయారు. అక్కడ నాకు పెద్ద 'షాక్' తిన్నట్లయింది.

ఆ జెయిలులో మరి ముగ్గురు బి. ఓ. ఎ. సి. స్టువార్డులను పాకిస్తానీ అధికారులు పెట్టారు—పీటర్ క్విన్, జార్జి నెల్డ్‌స్ట్రక్, టామ్ విల్కిన్‌సన్.

వారు చేసిన నేరా లేమిటో నాకు తెలియలేదు. ఒక విషయం మాత్రం నా మెదడులో కాలిపోతున్నట్లనిపించింది.

దొంగ రవాణా నేరస్థులకు "మరణశిక్ష" విధించే హక్కు అక్కడి ప్రభుత్వంవారికి ఉంది.

ఇక కారాగృహంలో పరిస్థితి చాలా భయంకరంగా ఉంది.

ఒక్కొక్కరికీ వైద్య పరీక్ష చకచకా జరిపి, కొన్ని వందలమంది పాకిస్తానీ బందీలున్న ఒక మెరాబా లోకి తీసుకుపోయారు.

వారందరూ తిండికోసం కీచులాడుకుంటున్నట్లు కనిపించింది.

మేము కనిపించగానే మామీద పడ్డారు. మా జేబులలోఉన్న సిగరెట్లకోసం ఎగబడ్డారు.

నా జేబులో కొన్ని పిప్పరమెంట్లున్నాయి. అరడజనుమంది వాటికోసం ఒక యుద్ధం చేశారు.

వారంతా—మాలాగే 'క్లాస్'—3 ఖయిదీలు.

తెల్లజాతివారిని ఈ తరగతిలో సాధారణంగా కలిపారు.

ఆ రాత్రి మా గదులు చేరుకునేసరికి ప్రాణం లేచివచ్చినట్లనిపించింది. వాటిలో ఏ విధమయిన ఫర్నిచర్ గాని, పక్కలు గాని లేవు.

కనీసం ఆ గుంపుని తప్పించుకోగలిగామనుకున్నాము.

నిద్రమట్టుకు పట్టలేదు. అందరికీ వాంతులు పట్టుకున్నాయి.

మర్నాడు విరేచనాలు కూడా పట్టుకున్నాయి.

రెండవరోజు జెయిలు డాక్టరు గదిలోకి పోయేందుకని కాచుకుని కూర్చుని ఉన్నాను—హఠాత్తుగా భయంకరమయిన కేకలు వినిపించాయి.

మా సావిడిని కలయచూశాను. ఒక చిన్న గది కనిపించింది. అప్పుడప్పుడు గాలిలో పైకి లేస్తున్న కొరడా కనిపించేది. ఎవరినో దండిస్తున్నారు.

ఒక ఖయిదీ నన్ను సమీపించాడు: "తర్వాత మీరే సాహెబ్! కొరడా మీమీద పడి తీరుతుంది" అన్నాడు సంతోషంగా.

నేను ఎవరికోసం ఈ పాట్లన్నీ పడుతున్నానో వారంతా సుఖంగా జీవించడమా? నేనేమో జెయిలులో కుళ్ళి చావటమా? ఈ ఆలోచనలు కలిగాయి నాకు. దొంగ రవాణా చేసినందుకు మరణశిక్ష విధిస్తారు.


'బాస్' నాకే విధమయిన సహాయమూ చేయడని నాకు తెలుసు. బెయిరుట్‌లో హాయిగా సుఖాలు అనుభవిస్తూ ఉండి ఉంటాడు. అతని ఏజంట్లలో ఒకడు పట్టుబడితే అతని కేం?

కావలసినంతమంది ఏజెంట్లున్నారు. కావలసినంత బంగారం ఉంది.

నాకు మాత్రం ఇది జీవన్మరణ సమస్య. పరిసరాలేమో భయంకరంగా ఉన్నాయి.

* * *


కొరడా దెబ్బలు తింటున్న బందీ బా...
—34 వ పేజీ చూ...



ఏమండీ......వారం రోజులనుంచీ అ...
కొరుక్కుతింటున్నా మందీయరేమండీ...

తెర మీద
తెర వెనుక

వీరాజీ




ఈ గుండు హాస్యం గుండు కాదు. నిజం గుండే, హాస్యం కోసం చేసుకున్నది కదూ. అందుచేత మీరు నవ్వాపుకోలేక పోతున్నారు. ఔనా? కాని ఈ రేలంగి ఎందులోనో చెప్పండి చూద్దాం...



ఇలా వుండేవాడు 'రేలంగి' ఒకప్పుడు. ఇప్పుడు కూడా యింత 'యంగ్' గా వుంతటాన్ని మీరు వేరే పేజీలో చూస్తారుగా.

పాత్రకు 'పుట్టుగుణం' లేక పోయినా శ్రీ రేలంగి పెట్టుగుణం "హాస్యం" గా ఉంటుంది. రాణిస్తుంది. వస్తువూ, వేషం, పాత్రైనా హాస్యమనే తాళింపు రేలంగి ఎప్పుడూ కొత్తగా వేస్తూనే ఉంటారు గనుక తమాషౌతుంది—పైగా మరో సంగతి అతనిది ఎప్పుడూ "తెనుగు హాస్యం" తెలివైన హాస్యం అవడంచేత ప్రేక్షకులు తృప్తినీ పొందుతున్నారు.—"హాస్య చక్రవర్తివి" అనీ అతణ్ణి మెచ్చుతున్నారు.

"చిన్నపిల్లలదగ్గర నేర్చుకోడం"

అపారమైన పరిశీలనాశక్తి, చిన్న పిల్లలను చూసి నేర్చుకోవాలనే కుతూహలం—యివీ శ్రీ రేలంగి నిత్య నూతనమైన నటనలోని రహస్యం. మనుమడూ, మనుమరాలూ ఉన్నారు. ఆ యిద్దరితో ఆడుకుంటూంటే ఓ 'ట్రిక్' 'ట్రిక్' అనిపించే ఐడియాలు వస్తాయట శ్రీ రేలంగికి.

"ఇమిటేషన్ ఆఫ్ లైఫ్" కన్నా, పెద్ద 'ట్రిక్' ఏముంటుంది ? నటుడి టెక్నిక్‌లో. కాని శ్రీ 'రేలంగి' ఉద్దేశంలో మాత్రం "నిజాన్ని నిజమంత యిదిగాను, కాస్త భిన్నంగానూ చెప్పడంలోనే విశిష్టత ఉన్నది."

"ఉదాహరణకి ఫోరుగా ఏడిస్తే తెరమీద గాని, స్టేజిమీద గాని, కొంచెం ఎబ్బెట్టుగా ఉంటుంది. కాస్త కంట్రోల్డుగా చూపాలి ఫీలింగ్".

అలాగే తను ధరించే పాత్ర వయస్సు, వృత్తి అది నివసించే పరిసరాలు వీటినిబట్టి ఉంటుంది నటుడు ఎంత మితంగా లేదా ఎంత అతిగా నటించాలి అనే 'కిటుకు'.

'వసంతకుడు' వేసినా, 'నారదుడు' వేసినా, 'తలారి రాముడైనా' 'చాకలి తిప్పడైనా' 'పోలీసు కానిస్టేబులే' కాన్లీ, లేదా, "రెండు చింతలు" వేషమే సరి,—ఏది వేసినా రేలంగిని హాస్య చక్రవర్తివే నన్నారు జనం. అందుకు కారణం అతని అనుభవాలనుంచీ; కష్టాల గట్లు, అదృష్టాల అధ్యయనాల మెట్లు ఎక్కుతూ చేసిన తపస్సునించీ; 'హాసం' పిండి 'మధురసం' గా ఆయన ప్రేక్షకులకు ఆనందాన్ని యిచ్చారు యిస్తున్నారు

హీరో 'బావమర్ది'—హీరోయిన్ అన్నయ్య లేదా హీరోయిన్‌లకు పెళ్ళికానీక లోలాగ వేషం అయితే దాని సంగతి వేరు. హీరో మామగారు, హీరో నాన్నగారు లేదా యిలాంటి రిలేషన్ బాపతు అయితే అక్కడ చూపించే నటన వేరు.

ఏనుగెక్కించిన కథ


జర్నలిస్టులు ఏనుగ నెక్కించి సన్మానం చేశారు. అందరూ "హాస్యరస చక్రవర్తి" అన్నారు. ఎందరెన్ని అన్నా రేలంగి అన్వేషణ కొత్త హాస్యానికై కొత్త మార్గాలూ - చేస్తూనే వున్నారు. ఒకొక్కసారి ఆయన పికారులోనో వెళ్తున్నప్పుడు 'పాత'ది తనకు 'చక్రవర్తివనే' బిరుదు నిచ్చిననీ, ఆయన 'కానిస్టేబులు' 'మారిబాసు' 'భావకవి' "లాయరు" 'రాజాగారి బావమర్ది' తిక్కశంకరం, లాంటి పాత్రలతో ముచ్చటించుకుని తన లోతనే గతానేక మధురానుభూతిక లోనైపోతారు.

పాత్రోచితమైన నటన

శ్రీ రేలంగి పాత కొత్త తార లందరితోను, పెడిగానూ, కలిపిడిగానూ కూడా నటిస్తూ వున్నా వస్తున్నారు. 'హీరో' హీరోయిన్‌లకన్నా

చిన్నవాడిగానూ, పెద్దవాడిగానూ కూడా నటించడం — రెండుసార్లూ 'శేషయ్య' అగుపించడమూ ఒక్క రేలంగికే చెల్లింది.

నడక, చూపు, ఉచ్చారణ మొదలు కూచోడం, నించోడం వరకూ అన్నీ 'పాత్ర', అది ఉన్న 'వాతావరణం' బట్టి మారిపోతాయి. కొత్త హాస్యం ఇందులోంచే వస్తుంది.



గిరిజతో 'ఆరాధన'లో — సౌభాగ్యంగా ఈ అమ్మాయి ఈ 'హాస్యా'నికి మంచిజోడీ.

శ్రీ రేలంగికి మన తెనుగులో తిరుగులేని ఖ్యాతి ఉన్నది. కాని, హిందీలో కూడ మన ప్రతిభను చాటాలి అనే కోరిక కూడా ఎక్కువగా ఉన్నది. మన్నితంగా ఓ చూపుతోనూ, ఓ నవ్వుతోనూ గుబులు గుబులుగా నవ్వు తెప్పించగలిగినా నటునికి భాషా భేదాలు, రాష్ట్రాంతరాలు అడ్డు రావనే అనుకోవాలి—

చిన్నప్పట్నించి శ్రీ రేలంగికి పరిశీలనాశక్తి, జ్ఞాపకశక్తి ఉన్నాయి. సాధారణంగా మనిషి సర్దాగా ఉన్నా ఒక్కోసారి కోపం రావడం కద్దు. అయితే జాస్తి కోపం దాచుకుని సాధన పట్టటం, సాధించడం లాంటివేం ఎరుగ రాయన. వెంటనే 'ధాం ధూం నాన్సెన్స్ ఫూల్, ఇడియట్'' అంటూ, పనివాళ్ళమీద మీరిపోడంతో తర్వాత ప్రశాంతంగా, నిర్మలంగా నిజ రూపంలోనికి వచ్చేయడం'' ఇదే ఆరోగ్యప్రదమైన సూత్రం కూడాను.

"నాటకాలతోనే చిన్నతనం"


శ్రీ రేలంగికి నాటకాలాడుతూ తిరగడం "బొంగరా లాడుతూ తిరిగే" చిన్న వయస్సులోనే అలవాటు అయిపోయింది.

ఆడవేషాలు వేసే రేలంగిని అందంగా ఉన్నావని అందరూ అన్నట్లే ఆ రోజుల్లో కాని ఈ 'సుందరాంగి' 'మయూరాగుడు' అనే ఓ వేషం ఓసారి డ్రామాలో అబ్సెంట్ అవగానే 'ఆడంగి' నుంచి 'రేలంగి' గా మారి, ధరిమిలాన 'సింధూరాణి' లో చిన్న హాస్యంగా జొరబడి తర్వాత చిత్రానికి చిత్రంగా చిత్రాతి చిత్రంగా సాగిపోతే పైగా రాణిస్తున్న శ్రీ వెంకట్రామ

పాత్రల్ని పోషించడం కష్టము. కాని, అటువంటి 'బ్యాక్ గ్రౌండ్' ఒక్కొక్క పాత్రకి అది చూపేవారు.

"గుబులు గుబులుగా గుండె అదిరేగా" పాట సొంతమే; అలాగే ఆతని హాస్యమూ సొంతమే!

అంజలీదేవితో 'పక్కింటి అమ్మాయి' లోను సావిత్రితో "మామకు తగ్గ అల్లుడు" లోను హీరోగా వేసిన రేలంగి అన్ని రకాల పాత్రలూ



శివాజీ నేషనుగో హాకీ ఆకిరత్నుడు ము..నాన్ గవస్కర్‌తో కరచాలనం చేస్తూ.

హాస్యంగా వేయమన్నారు తాను ఒప్పుకున్నాని ఒప్పుకున్నారు.

నాటకంలో వేయడంమీద చాలా గురి ఉన్నది శ్రీ రేలంగికి. నాన్నగారికి, తానే ఒక 'ట్రూపు' తయారుచేసి వెళ్ళను గాని, ఎక్కడికక్కడ ప్రజావాహిని ఈలలు కొడుతూంటే ప్రాణం లేచివచ్చినట్లుంటుందని చెపుతారు. ఆ జనాన్ని శ్రీ రేలంగిని పాతపాటలైన డైలాగులు కొట్టినిమ్మంటారు నాలుగో: "అమ్మగో" అని అనడంతోనే విరగబడి నవ్వేస్తారు జనం.

"తప్పు తప్పు" మొదలు "కసా పిసా పసా"...

"జంబులకడి పంబా" వంటి ఎన్నో ఊతపదాలు ఇంకా—ఇంకా ఉన్నాయి. ఈ "ఆపేక్షనే తట్టుకోవాలా? నాటకం ఎలాగా?"

"సినిమాలనాటకంలో నటన వెంటనే చెప్పకోడితే, నొప్పితెలిపినంత తేలిగ్గా రియాక్షన్ చూపెడుతుంది. పైగా దీనికి రీటేకులు, రిపేరులు అక్కర్లేదు— … లేదా "వింగ్" లోకి పారిపోవడమో తప్పదు" అంటారాయన.

నాటకాల ప్రాణంగా, ఆనే కలగాపదిగా వడిన సంవత్సరాలున్నాయి; శ్రీ రేలంగి—ఆయనకు నాటకాలతో ప్రఖ్యాతి గాంచినవారందరితోను … కీర్తి ఉన్నది.

"నాటకం నటుని … చేయగలది. సినిమాకు మళ్ళీ అక్కడ రీటేకులూ, రిపేరులూ …"—

సినిమా: నాటకం

సినిమా … ప్రాణాలు, కనకాలు ఉంటాయి. ప్రతి 'షూటూ' రిపేరు చేస్తారు—

ఆగాపేటా మళ్ళీ తిప్పారు. పైగా గుక్క తిప్పకుండా పాడితే, చైతాయను కత్తిరించి మరీ తిప్పారు.

నాటకమైతే "రంభ" పాడిన పద్యాన్ని మళ్ళీ 'డైలాగ్'లా ఎత్తుకొనుమని 'వన్స్‌మోర్' కోరే సదుపాయం వచ్చిందో, గొంతెత్తవల్సిందే." "నటుని ఒకటిని పనికిరాని గుండెనిబ్బరం తప్ప దేవుడు కూడా … పిండ అతన్ని రక్షించలేడు" — శ్రీ రేలంగి అంటా

రంగాల్లోను అనుభవం ఉంది; ప్రజ్ఞ ఉంది, అందువల్ల ఈ మాటలకు విలువా ఉంది.

కాని, సినిమా నటునికి పాపులర్ అయినకొద్దీ— కాస్త ఆత్మారావం, విలుగురిలోనికి వెళ్ళినప్పుడు ఆయుటపనే మార్గం చూసుకొని మరీ వెళ్ళడం తప్పదు.

"ఇదే రేలంగికి ప్రేక్షకుల ఆపేక్ష అంటే చాలా ఇష్టం."—

అంతే కాదు.

"హాస్య రసాల వృష్టి"


'కానిస్టేబులు 441' అగ్గిరాముడులో ఆంధ్రా వని వంటా కురిసి నవ్వించిన పాత్ర. కానిస్టేబులు వేషంలా, లాయర్ వేషంలా కొత్తగా ఒప్పించడం రేలంగి ప్రత్యేకత. ఒడిసంతులు వేషం వేసినా … పెళ్ళికాను? వేషం వేసినా … ప్రయోజనాత్మకమైనదే.

రేలంగి 'పెళ్ళిచేసి చూడు, ఇలవేలుపు, మాయా బజార్, రోజులు మారాయి' లాంటి ఫేమస్ … సినిమాల్లో ప్రేక్షకుల కడుపుల చెక్కలయ్యేట్లాంటి నవ్వును ప్రదర్శించారు. … నటించినా, … చేస్తున్న … సంఖ్య! … వేసిన సినిమాలు, … ప్రేక్షకులను నవ్వించేవేం.

పూర్తిగా … "…" … "గిరిజ" లాంటి, చిన్నవాని వెంట …



దొంగాటకం నాటకంలో
చిన్నప్పుడు రేలంగి.



సక్కుబాయి సినిమాలో ఎప్పుడేనా సరే హాస్యం హాస్యమే
ఆరనం పేరు రేలంగియే !!

తెరమీద - తెరవెనుక

తల్లి, అమ్మాయిగానూ శ్రీ రేలంగి వేశారు— సూర్యకాంతంలాంటి, సంధ్యలాంటి విలక్షణ నటీమణుల ప్రక్క జీవితంలోని రెండో మలుపు (భార్యాభర్తలు, ఇరుగు పొరుగు) లోని లోపాలను వేషంలోను వేశారు. పైగా ఒకే నటి ప్రక్కన (సూర్యకాంతం) రకరకాల పాత్రలను భర్తగా, అల్లుడుగా, కొడుకుగా కూడా వేరుగా, క్షేమంగా నటించడంతో ఆయనకు ఆయనే సాటి. (ఉదా : సంసారం, ఇలవేలుపు, సిరిసంపదలు మొదలగునవి చూడండి.) అన్నీ సన్మానాలే.

శ్రీ రేలంగికి సన్మానాలు, సత్కారాలు, హారాలు చాలా వచ్చాయి. జీవితంలో అన్ని రకాల 'పాత్ర ధారణ', దానికి దానంతా కూడా వచ్చాయి. కాలో సినిమాలు పూర్తి చేసుకున్నప్పుడు కళ్ళలెప్పుడంతా కలిసి మద్రాసులో సినిమాను ఎక్కించి మరీ సత్కరించారు. కళాకారులంతా సన్మానించారు. అయితేనేం ఇంకా కొత్తదనం కోసం ఇంకా మంచి ఉదాత్తమైన పాత్ర కోసం ఈ నటుని ఆశయం ఉవ్విళ్ళూరుతూనే ఉన్నది.


"తృప్తి అనే మాటకు అర్థం ఫుల్‌స్టాప్ కాదుగా ...." అంటా రాయన.

"క్లిష్టమైన గంభీరమైన పాత్ర వేయాలనుంది"


"హంచ్ బాక్ ఆఫ్ నాటర్‌డామ్" లో క్వాసీమోడో పాత్ర లాంటి ప్రత్యేకత గల క్లిష్టమైన గంభీరమైన పాత్రను ధరించాలని శ్రీ రేలంగికి ఉద్దేశ మున్నది. ఈ నటుడు యివాళ అలాంటి నూతన ఉద్దేశాన్ని కలిగియుంటున్నారు అంటే చాలదా? అతనిలోని కళాతృష్ణకు తార్కాణం. ఇవాళ బద్దకానికా, ముసలివానిగా, గూని వానిగా ఉండే క్వాసిమోడో పాత్రను ధరించాలని తెర పోయినా, ఆయన సరదా తీరుస్తున్నారు. కాని, నటుని లోని వేప్పురం అలాంటిది.

నిజంగా "చార్లెస్ లాటన్" 'ఆంథొని క్విన్' వంటివారు 'క్వాసిమోడో' గా నటించినందువల్లనే ఆ పాత్రకూ, పాత్రధారికీ కూడా విశిష్టత వచ్చింది.

'చిక్కు శంకరయ్య', 'సుబ్బారాయుడు', 'మల్లి శెట్టి', 'దొంగరాముడు', 'పాతాళభైరవి', 'ఇల్లరికం' యిలా వెనకా ముందూ అన్నివేళలా విజయ పరంపరలు ఉన్నా, ఈ నటునికో కించిత్ ఉపేక్ష గాని, గర్వంగాని లేదు. కొత్త పాత్రలు వేస్తూనే ఉత్సాహం తీర్చుకోవడం గాని లేదు—అదే గొప్ప తనం



"జగమే మాయా" కానయ్యా "నిద్రాదేవి నన్ను వరించింది"—
[రేలంగి "దాంపత్యం" లో]



మాంత్రికుడి మాయలోపడ్డ హాస్య మాంత్రికుడు [పాతాళభైరవి]

తాడేపల్లిగూడెంలో ఈయన ఆధునికంగా అందంగా కట్టిన సినిమా థియేటర్ కూడా 'బాబు' (వాళ్ళ పిల్లవాడి), శ్రీ... ఉన్నాయి. శ్రీ రేలంగికి భవిష్యత్తుమీద, గతం మీద కూడా మంచి అభిమానమూ, నమ్మకమూ ఉన్నాయి.

కష్టపడేవారంటే సానుభూతి, గర్వంతో విర్రవీగేవారంటే అయిష్టమూ ఉన్నాయి. కోడంబాకంలో 'రేలంగి గార్డెన్స్' అనే అందమైన తోట ఉంది. జీవితంలో తాను కోరుకున్నవీ, అందుకొని అనుభవించవలసినవీ అన్నీ లభ్యమైపోయాయి.

తిరుపతి వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి ఈయన 25 వేలు విరాళ మిచ్చారు. శాశ్వత సెనేటు సభ్యుడు.

వినయమూ ఏదో ఒక సన్మానమూ, సంబరమూ గల రేలంగి జీవితం నిండుగా సంబరంగా గడుస్తున్నది. అనా ఈ నటునిలో నిర్విరామ కృషి, నిరంతర పరిశ్రమా ఉన్నాయి. ఇంకా సాధించాలి అనీ, తెలుగు హాస్యానికి ఇంకా విశిష్టతను ఒనగూర్చాలి అనే ఆకాంక్షా ఉన్నాయి—

శ్రీ రేలంగితో మాట్లాడుతూఉంటే, గడియారాలు పరుగెత్తుతాయి. కాలం ఇట్టే కరిగిపోతుంది. తోట వేసుకున్న పూల రేకుముక్కల్లా, చేత

తెరమీద—తెరవెనుక

శ్రీ రేలంగి పై విషయాలు చెబుతోంటే హాస్యన-టుడైనాడనీ, ఆయన కష్టజీవనీ అనిపిస్తుంది:

"వ్యాపారం కన్నా కళారాధన మంచిది"

"ఇంతవరకూ ఇన్ని ఏళ్ళ అనుభవాలు ఉండీ నిర్మాణ రంగంలోకు దిగరాదా?" అన్నాను నేను.

"అమ్మ బాబోయ్! తప్పు! తప్పు! అప్పుడు నేనింక "పేను పేను" 'మనశ్శాంతి' 'మనశ్శాంతి' అంటూ పారిపోవాలి. కాల్షీటు టైముకి, వచ్చినంత కళ గాయాలి..... నిర్మాణం వద్దు. నాకు ఉన్నది, నలుగురు తిన్నదీ—ఇదే నాకు తృప్తి..." అన్నారాయన వెంటనే జోరైన భయంతో—


శ్రీరేలంగి హాబీలలో కొన్ని ఇవి: రేడియోసెట్లు మొదలు, టేపురికార్డర్ దాకా ఏదో ఒకటి రిపేరు చేసే యత్నించడం; మొక్కలను పక్షులను ఆదరించడం, తోచినంతవరకూ నలుగుర్ని నవ్వించాలని ప్రయత్నం చేయడంతో—కాక, మరో హాబీ కూడా ఉంది. అది లలితసంగీత హిందోళం'. అంటే 'హై స్కూల్' చదువే కాని 'కల్చర్' కూడా ఉందిట మరి.

వంటవాళ్ళ మరాకీ కథ

అందరూ ఆయనలాగే వంటవాళ్ళు మాత్రం ఉద్యోగాలు ఒప్పుకోవటంలేదట. వీళ్ళింట ఈయన వేళ గల అయిన వాళ్ళను ఆదరించడం అనే హాబీ వల్ల, వంటవాళ్ళు మాత్రం తట్టుకోలేక పరారీ అవుతూ ఉంటారు. "వచ్చినా ఎక్కువ, వంటవాళ్ళు కూడా జాస్తియే" అని వాళ్ళ అభియోగం ఉన్నదని పెద్దలు చెప్తారు. అందుకే శ్రీ రేలంగికి మాత్రం ఒక్కడే సుమారుగా, అటువంటి ఆయన ఉంచుకొన్నారు.




నవనవ లక్ష్మిని చుక్కలు చూపిస్తుంటే విరసమైనా 'హాస్యం'గానే ఉంటుంది. [కుంకుమరేఖలో]



వద్ద ఆల్బావోలు చుక్కలా మాయం అవి పోతుంది. కాని, దాని ముద్ర మాత్రం అక్కడ శాశ్వతంగా మన మనస్సుల్లో ఉండిపోతుంది.

శ్రీ శోభన్ బాబు ఇప్పుడు పది పదిహేనుకు పైచిలుకు సినిమాల్లో నటిస్తున్నారు. ఈ సంస్థ తీసిన ఈ 'పొట్టి ప్లీడర్' ద్వారా పెంపికి త్వరగానే కొట్ట వచ్చాను. అప్పటికీ ఆయన ఇప్పటిలాగే 'యంగ్' గానూ హాసీగానూ ఉండాలని "పిల్లాడా", పిల్ల ఆయనను ప్రోత్సహించాలని ఆశిస్తున్నాను.★





నేను దొంగబంగారం వ్యాపారిని

27-వ పేజీ తరువాయి

గిలగిల కొట్టుకుంటున్నాడు. ఏమి నేరం చేసి ఉంటాడో అనుకున్నాను.

నన్ను కూడా పోకు దొరికిందంటే, అలాగే దండించేందుకు వార్డర్లు ఆత్రంగా ఉన్నారని నాకు తెలుసు.

పాకిస్తాన్‌వంటి బీద దేశంలో బంగారం దొంగతనంగా వ్యాపారం చేసేవారిని ఎంతగానో అసహ్యించుకుంటారు.

నేను దొంగ బంగారం వ్యాపారిని.

మా చుట్టూ ఉన్న కటకటాలను చూస్తే వళ్ళు జలదరించింది.

ఒక ఖయిదీని కొరడాతో కొట్టించేముందు పరిపడ్డంత గుంపు చేరేవరకూ దండన ప్రారంభించరు. అంతలో ఆ నిర్భాగ్యుడు భయంతో వగం చచ్చి, రక్షించమని దేవుడిని ప్రార్థిస్తూ ఉంటాడు. మిగతా ఖయిదీలు నవ్వుతూ అతని చుట్టూ మూగుతారు.

కొరడా ప్రయోగించే గార్డు ఒక దీర్ఘకాయుడు. కొరడా విదిలిస్తూ ఉంటే అతని ముఖంమీద సంతోషం ఉట్టిపడుతూ ఉండేది.

ఇంతలో తక్కిన గార్డులలో ఇద్దరు ముగ్గురు ఏడుస్తున్న ఖయిదీ మీదపడి, వాడిని తేవదీసి దిగంబరుడిగా చేసేస్తారు. అక్కడి వారంతా వికటంగా నవ్వుతారు.

కొందరు అతనిని తంతారు, కొడ్తారు. నేల మీద 'ఆకారంతో'ఉన్న ఒక కొయ్య నిర్మాణానికి ఈ ఖయిదీని కడ్తారు—మనిషి కూడా సైఆకారంతో ఆ కొయ్యకి అంటుకుపోతాడు.

కొరడా దెబ్బలు పడేముందు, కట్టిన వ్యక్తిని ఇంకా ఏడిపిస్తారు. అతని నడుంచుట్టూ, నల్లగా 'నైలాన్' వంటి గుడ్డ పేలికను కడ్తారు. అక్కడివారంతా అవహేళనగా నవ్వుతారు. దానితో పాపం ఆ బందీ పూర్తిగా క్రుంగిపోతాడు.

ఒక్కొక్క దెబ్బ పడేముందు కొద్దిగా ఆలస్యం చేస్తారు. దెబ్బకోసం ఎదురు చూస్తున్న వ్యక్తి బాధ ద్విగుణీకృతం అవుతుంది.

నేను చూసిన మొదటి దండనలో 20 దెబ్బలు పడ్డాయి. (చట్టం ప్రకారం ఇంతకన్నా ఎక్కువ వెయ్యరాదు.)

దెబ్బలు తిన్నవాడు స్పృహ కోల్పోయాడు.

"ఏం చేశాడని కొరడా దెబ్బలు వేశారు?" అని అడిగాను ఇంగ్లీషు కొద్దిగా వచ్చిన ఒక తోటి బందీతో.

"వాడా? చాలా చెడ్డవాడు. ఇవాళ వంటఇంట్లో నుంచి ఒక బంగాళాదుంప దొంగిలించాడు!"

నాకు భయం, అసహ్యం, ఆశ్చర్యం ఒకేసారి కలిగాయి. బంగాళాదుంపకోసం ఇంత చేసినవాడు బంగారం దొంగిలించే మనిషిని ఏం చేస్తారు?

ఇంగ్లాండ్‌లో నా భార్యను తలుచుకుని బాధపడ్డాను. దురాశ ఎంతకి దారితీసిందా అని దుఃఖించాను.

మూడు వారాలు నరకయాతన అనుభవించాము మేము ముగ్గురం.

అప్పుడు పాకిస్తాన్ మిలిటరీ పరిపాలనక్రింద ఉంది. అంటే మా కేసు విచారణ మిలిటరీ కోర్టులో జరుగుతుందన్నమాట.

ఈ పరిపాలన క్రింద మాకు మరణశిక్ష విధించే అవకాశం ఉంది.

మా సావిడిలోనే ఉన్న ఉరికంబం ఈ విషయం మర్చిపోకుండా చేసేది.

అసలు అంతవరకూ ఈ నరక కూపంలో జీవించగలిగితే.

పగలువూట మెరాబాలో గడిపేవారం. మా గదిలో ఉండటం దుర్భరంగా ఉండేది. పాయిఖానా బదులు మా ముగ్గురికీ ఒక బక్కెట్ ఇచ్చారు. దానినుండి వచ్చే దుర్వాసన ఇంతా అంతా కాదు.

గార్డులలో కొందరు మమ్మల్ని విపరీతంగా ఏడి పించేవారు.

టోజో అనే ఒకడు ఇందులో ఆరితేరినవాడు. గార్డులు అందరి దగ్గరా రెండడుగుల పొడవుగల బెత్తాలుండేవి. వీటిని అడవి కుక్కల మూత్రంలో నానవేసి, ఎండబెట్టేవారు—దెబ్బవేసిన చోట చర్మం పగిలితే బాధ మరింత అధికంగా ఉండేది.

ఏమీ తోచక, మేము పని ఏదయినా ఏర్పరచ మని అడిగాము. జయిలులో తివాసీ అల్లేవారికి ఉన్నుని ఏకులుగా తీసి ఇచ్చే 'ఉద్యోగం' ఏర్పాటు చేశారు. ఈ అల్లికపని చేసేవారిలో ఒకడు టోజో కోపానికి గురి అయ్యాడు. టోజో ఒక గంటసేపు అత వీపు పిర్రలమీద తన బెత్తంతో కొడుతూనే ఉన్నాడు. చివరికి చర్మమంతా చిరిగిపోయి, నెత్తురు ప్రవ హించింది.

అంతసేపూ ఆ 'సాలెవాడు' మాట్లాడకుండా మగ్గంపక్కనే కూర్చుని ఉండిపోయాడు.

నేను మాత్రం ఆగలేకపోయాను లేచి నుంచుని గార్డుమీద కేకలు వేశాను.

ఒక్క క్షణం తన చెవులనే తను నమ్మలేకపోయా డు. తర్వాత అమాంతంగా నామీద పడ్డాడు. ఏదేదో ఉర్దూలో చెప్పాడు.

అతని భాష నాకు తెలీదు కాని, అతని వైఖరి స్పష్టంగా అర్థం అయింది. నోరు మూసుకుని కూర్చున్నావా సరి; లేదా కొరడా దెబ్బలు ఖాయం. కూర్చున్నాను.

ఇది జరిగిన తర్వాత టోజో నన్ను కూడా తరచూ కొడుతూ ఉండేవాడు.

ఇలా కొన్ని రోజులు గడిచాయి.

ఉన్ని ఏకుల. చేస్తున్నప్పుడూ, సావిడి ఎర్రమట్టి మీద నడుస్తున్నప్పుడూ ఒకే ఆలోచన నాదిలేది నా బుర్రలో: "నే నిక్కడ కుళ్ళి చస్తూ ఉంటే నేను సహాయపడ్డవారంతా నా సహాయంవల్ల గడిం చిన లాభాలను హాయిగా అనుభవించటమా?"

'బాస్' ఇల్లు నా కళ్ళకు కట్టినట్లే ఉండేది. బెయిరుట్‌లో బ్రిస్టల్ హోటలికి 50 గజాల దూరంలో ఉండేది.

కొంచెం ప్రమాదం అధికంగా ఉండే పని చెప్పే ముందు అక్కడికి పిలిచేవాడు తన అనుచరులని, 'బాస్', నేను మొదటిసారిగా అక్కడికి వెళ్ళినప్పుడు అదిరిపోయాను.

ఒక మహారాజ భవనంలాగ ఉండేది.

గోడలకి ముఖమల్ అల్లికలు వేళ్ళాడేవి.

నేలమీద దట్టమయిన తివాసీలు.

ఎక్కడ చూసినా రత్నాలు మెరిసేవి—కుర్చీల చేతులకి, పటాల ఫ్రేములకి.

బల్లలకి పయితం విలువ గల రత్నాలు పొదిగారు.

ఒక గాజుపెట్టె నిండా వజ్రాలు ధగధగ లాడు తూండేవి.

'బాస్ !' ఉపన్యాసం కూడా ధగధగ లాడింది.

నన్ను పొగిడాడు. తన అనుచరులలో అతి విశ్వాసపాత్రులలో ఒకడినని చెప్పాడు. ఇలాగే పను లన్నీ సక్రమంగా చేస్తే నేనూ త్వరలో అయిశ్వర్య వంతుడ నవవచ్చునని చెప్పాడు..

ఆ రాత్రి తన పెద్ద కారులో నన్ను హోటలులో దింపించాడు—50 గజాల దూరంలోనే ఉన్నప్పటికీ !

'బాస్' కి ఇది ఒక అత్యంత లాభదాయకమయిన వ్యాపారం.

వ్యక్తులకి అపాయాలు సంభవిస్తే అది అతనికి అనవసరం. బెయిరుట్‌లో బంగారం వ్యాపారం తప్పు కాదు.

అప్పుడప్పుడు అతని బంగారం దొంగతనంగా రవాణాచేసే దేశాలలో అధికారులచేత బడితే మాత్రం ఏమిటి ? మొత్తంమీద లాభమేగా ?

అదీకాక ఒక్కొక్క వ్యక్తి ఒకతడవ కొంత బంగారం మాత్రమే తీసుకుపోగలడు. అతను పట్టు బడ్డాడా, 'బాస్' అతని సంగతి మర్చిపోతాడు, అంతే.

బెయిరుట్‌లో ఎన్ని వాగ్దానాలు చేస్తే ఏమి ? కరాచీలో అవేవీ పనికిరావుగా ?

అన్నిటికన్నా మోసం, 'బాస్' ని ఎవరూ ఏమీ చెయ్యలేరు.

బెయిరుట్‌లో అతను నేరస్థుడు కాదు.

ఇంతలో ఒక వార్త విని క్రుంగిపోయాము.

ఈజిప్టు నుంచి ప్రెసిడెంట్ నాసర్ వస్తున్నా డుట. కరాచీలో నావద్ద బంగారం బట్వాడా చేసు కునే వ్యక్తి అక్కడ ఈజిప్టు ప్రతినిధులలో ఒకడు. అందుచేత, ప్రెసిడెంట్ నాసర్‌కి తెలి యరాదని, ఈ వ్యవహారమంతా అణగతొక్కి వేస్తున్నారు.

అంటే, మా గతి ఏమిటో తెలియటానికి ఇంకా ఎంతకాలం పడుతుందోనని ఆలోచించడం మొదలు పెట్టాము. (సశేషం)



"పార్టీలో వారంతా అమెరికాకి పోతున్నారు. కాబినెట్ మీటింగులు వాషింగ్‌టన్‌కే మారుస్తారేమో!"

స్థితికోశనంలో యుద్ధవుబెత్తు. ఇకముందు సంగతి ఏమో కానీ ఇంతవరకూ సోషలిస్ట్ రాజ్యాల పీఠాధిపత్యం రష్యాదే కనుకనే భారత దేశంపై చైనా దురాక్రమణ ప్రారంభంలో మౌనం వహించినది సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "ప్రావ్దా".

"అంతలో పరిస్థితిని సోవియెట్ సిద్ధాంతులు సింహావలోకనం చేశారనడానికి దాఖలాలు లేవు. చైనా తనంతట తాను యుద్ధ విరమణ చేసినది. దానితో ఊపిరి తిప్పుకో గలిగినారు సోవియెట్ సిద్ధాంతులు. చైనా ప్రతిపాదనలు సమంజసంగా ఉన్నవని వ్యాఖ్యానించినారు. "ఈ ఎత్తును క్యూబా సమస్య సందర్భంలో సోవియెట్‌రష్యా—హైరానతో ముడిపెట్టడం శుద్ధ అవివేకం" అన్నాడు ఒక పాశ్చాత్య రాజకీయ వ్యాఖ్యాత.

సోవియెట్‌రష్యా వైఖరి ఇండియా—చైనా సరిహద్దు తగాదా పరిష్కారానికి దోహద—పడుతుందని అభిలషించడం "గుంటదగ్గర కాచుకు కూర్చున్న నక్క" పద్ధతే అవుతుంది.

వారిలో వారికి లక్ష తగాదా లుండవచ్చు. ఒకరి నొకరు మింగేద్దామని ఎదురు చూస్తూండ వచ్చు తరుణం కోసం. కానీ ఈ తగాదాలూ, ఈ రగడలూ కూడా కమ్యూనిస్ట్ రాజ్యాల రాజకీయంలో సాధనములే గానీ, తద్భిన్నములు గావు. ఈ సాధనములు — ఉపాయములతో వారు సాధించదలిచే లక్ష్యము కమ్యూనిజమ్—దాని వ్యాప్తి.

ఈ వాస్తవం మన రాజకీయ పండితులకు తెలియనిది కాదు. అయినా భారత ప్రభుత్వ వాదన మాస్కోకు ఇప్పుడు బాగా అర్థమైన వడంలోని తాత్పర్య మేమిటి ?

"కమ్యూనిస్టులు కానివారి పట్ల కమ్యూనిస్టుల సహానుభూతి, సద్భావమూ ఒక ఎత్తు. ఈ మాటకు అర్థం ఇది—మేము కూడా మా సోదరులతో బాటు మీమీదికి దండెత్తి రాకపోవడమే మేము మీకు చేయగల సహాయము."

చరిత్ర ధోరణి

25—పేజీ తరువాయి

భారతదేశానికి ప్రస్తుతం కావలసినది సైనిక సహాయము; సైనిక బలము; శత్రువును తిప్పి కొట్టగల బలము. ఈ సహాయం ఎవరి నుంచి వచ్చినా, భారతదేశం తీసుకొనవలసినదే. అట్లా తీసుకునే హక్కు ఉన్నది భారతదేశానికి. కానీ, దేశరక్షణకు, శత్రువును తిప్పికొట్టడానికి "ఇదుగో, మాకు ఈ సహాయం కావాలి" అని మిత్రులకు స్పష్టంగా చెప్పలేని దుస్థితిలో ఉన్నాము మనము.

మన దేశరక్షణకు ఎట్టి ఆయుధములు అవసరమో, విదేశీయులు తెలియజేస్తున్నారు మనకు. మంచిదే; అలీన విధానం అడ్డు రాలేదు. సంతోష పడవలసిన సంగతే అంతవరకూ.

సైనిక సహాయం లభించుతుంది. సరయిన పద్ధతిలో ఆయుధాలను తరుణంలో వినియోగించాలి. సోవియెట్‌రష్యా ఏమనుకుంటుందోనవే భయం సరిహద్దులలో జీర్ణించుకుపోతే, చరిత్ర పునరావృతం అవుతుంది. వృథా అవుతుంది మూట లభించే సహాయము.

"స్పష్టమైన విధానాలు కమ్యూనిస్టేతర శత్రువులకు కలుగకుండా అయోమయం కలిగించడానికే అట్టి రాజ్యాలపట్ల తన స్నేహాన్ని వినియోగించాలి కమ్యూనిస్టు రాజ్యాలు" అన్నది కమ్యూనిస్ట్ వేదవాక్కులలో ప్రధానమైనది.

పాశ్చాత్య రాజ్యాల చెలిమిని సందేహించి, రష్యా గుప్తహస్తం ఇండియా—చైనా తగాదాను పరిష్కరించుతుందని ఆశ పెట్టుకొనడం కమ్యూనిస్టులు వాంఛించే అయోమయాన్ని ఆహ్వానించడమే అవుతుంది.

"ప్రతిపక్షంగా ఉన్నంతకాలమూ సిసలైన జాతీయవాదులుగా, జాతీయవాదు లందరికంటె మిన్నగా జాతీయవాదమును జపించడమే కమ్యూనిస్టుల ఎత్తు—కర్తవ్యము."

ఇరవయ్యో శతాబ్దంలో జాతీయత అంటే అసలు ఏ దేశము మీదా, ఏవిధంగానూ ఆధారపడకుండా ఉండడం కాదు. పరిపాలనా నిర్వహణలో సంపూర్ణ స్వాతంత్ర్యం ఉండాలనటంలో మార్పు లేదు. పరిపాలనానిర్వహణలో ఆర్థికాభ్యున్నతి కృషికి ఎంత ప్రాముఖ్యం ఉన్నదో, దేశరక్షణకుకూడా అంత ప్రాముఖ్యము ఉన్నది; ఇంకా ఎక్కువ ప్రాముఖ్యం కూడా ఉంటుంది. ఆర్థికాభ్యున్నతి కృషిలో పాశ్చాత్య దేశాల సహాయం తీసుకొనడం వివిధ దేశాల పరస్పరాశ్రయ విధానానికి నిదర్శనము. దేశరక్షణ విధానాలకు కూడా అవసరమే ఈ పద్ధతి.

అయితే ఎట్టి రాజ్యాలను మనం ఆశ్రయించాలి ? మన ఆశయాలకు అనుగుణమైన రాజ్యాలనే ఆశ్రయించాలి. మార్క్సిజమ్ అనే ఆశయం మన ఆశయం అయితే, రష్యాపై ఆశలు పెట్టుకొనడంలో తప్పులేదు. మార్క్సిజమ్—పోనీ, కమ్యూనిజమ్ మన ఆశయమని ఫ్యాషన్‌గా అంటే ప్రయోజనం లేదు.

"కమ్యూనిజం వ్యాప్తిని ఎదిరించాలి. లేదా కమ్యూనిస్టులతో చేతులు కలిపి పనిచెయ్యాలి. ఈ రెండూ గాక, తటస్థంగా ఉండడం సాధ్యంకాదు" అన్నాడు లార్డ్ అట్లీ.

"పూర్తిగా కమ్యూనిజాన్ని ఆమోదించనైనా ఆమోదించాలి. లేదా పూర్తిగా తోసెయ్యాలి. అంతేగాక కమ్యూనిజమ్‌లో కొంత స్వీకరించి, కొంత పరిత్యజించడం సాధ్యంకాదు. కమ్యూనిజమ్‌లో ప్రధానాంశమైన గతితార్కిక వాదంలోని తమాషా అదే. పదాల గారడీతో ప్రాణాలు తియ్యవచ్చు."

తస్మాత్ జాగ్రత్త !!!

★

సాగించారు. వారి కష్టాలు ఇంకా అధికం అయ్యాయి. ప్రవాహం తీవ్రతను అతిక్రమించ లేకపోయారు.

మర్నాడు, నేల నాలుగు మైళ్ళ లోపుగానే ఉందనగా పడవకి మరొక ప్రవాహం తటస్థించింది. ఇది మొదటి ప్రవాహమంత వెడల్పుది కాకపోయినప్పటికీ వేగం దీనికే ఎక్కువ! నావికులు మాత్రం అధైర్యపడలేదు. ఫ్రెడరిక్ చుక్కాని పట్టుకుని పడవని 45 డిగ్రీలుగా ఉండేటట్లు తిప్పాడు.

మారిస్, పాల్‌లు చాలా కష్టపడి తెడ్లువేశారు. కాని, అది ప్రవాహం తీవ్రతకి సమూలా? పడవ-బెలూన్‌తో సహా—ఇటూ అటూ

బెలూన్‌లో ధ్రువయాత్ర

21—వ పేజీ తరువాయి

వెళ్ళేది. ఒకసారి మారిస్ అలిసిపోవలసి వచ్చింది. అలిసిపోయిన అతని చేతులలోనుంచి తెడ్డు జారిపోయింది.

ఫాన్ ఎగ్‌బర్గ్ వెంటనే తెడ్డు తను తీసుకుని మారిస్‌ని చుక్కాని పట్టుకోమని చెప్పాడు. పడవ-గమనం 'యథాస్థితి'ని అందుకుంది. అదృష్టవశాత్తు, ఈ ప్రవాహం పెద్దది కాదు. ఒక మైలు ముందుకి సాగిన తర్వాత దానిని తప్పించుకో గలిగారు.

ఆపైన మూడు మైళ్ళూ ఎలా సాగిపోయారో తెడ్లు వేసిన వారిని అడిగినా చెప్పలేకపోయేవారు. వారికి తెలియకుండానే వారి కళ్ళు మూతలు పడిపోయేవి. వారు సమీపించే భూభాగం వారికి సరిగ్గా కనిపించనే లేదు. ఎలాగయితే నేమి, ఏడున్నర గంటలనగా పడవకి నేల తగిలింది.

తీరం, కొంచెం ఏటవాలుగా ఉంది. నీటికి మూడు అడుగుల అవతలగా తెప్పని ఈడ్చుకు పోయారు. ఆతర్వాత టెంటులోపల బెంచిల మీద పడిపోయారు పూర్తిగా అలిసిపోయి.

కొంత తేపిరిపీల్చుకున్న ప్రయాణీకులకి వారి ఆకలి తెలిసివచ్చింది. కోకో కప్పు, బిస్కట్లతో బాటు వైన్ కొంచెం తీసుకునేసరికి ఫిలిప్సిక్ నిద్రపోయాడని తెలిసింది! ఇతను

బెలూన్‌లో ధ్రువయాత్ర

బెలూన్‌కి కాపలా ఉంటానని బయట ఉండిపోయాడు. ఫాన్ ఎగ్‌బర్గ్ ఇతన్ని లేపపోయాడు. అతని ప్రయత్నం ఫలించలేదు! ఫిలిప్పిన్ మూలిగాడు కాని కళ్లుమాత్రం తెరవలేదు. ఇదంతా గమనిస్తున్న పాల్ అతన్ని పట్టుకుని, అలాగే లేవతీసుకుని పడవ బయటకు తీసుకుపోయి నుంచో పెట్టాడు. అప్పటికి ఫిలిప్పిన్‌కి మెలకువ వచ్చింది. నిద్రమత్తుగానే అందరిసీ చూడటం ప్రారంభించాడు!

"ఇదుగో విను!" అన్నాడు అతనితో అతని యజమాని. "మేము నిద్ర పోతున్నంతసేపూ కాపలా కాయడం నీవంతు. ధ్రువప్రాంతానికి వచ్చేశాం. భూమి ఇరుసు కూడా ఇక్కడే! ఇప్పుడు మాకు కనీసం తొమ్మిది గంటలు నిద్ర అవసరం. గుర్తుంచుకో-తొమ్మిది గంటలు. దీని తర్వాత ఇంకా మేమెవరం లేవక పోయామా-అంత పనీ జరగచ్చు!-నువ్వే లేపెయ్! ఏమయినా బెలూన్‌ని ఒక కంట కనిపెడుతూనే ఉండు. ఇంతలో ఏదయినా ప్రమాదం వస్తే మమ్మల్ని లేపు జాగ్రత్త! అర్థమయిందా!"

"ఆ!ఆ!" అని అరిచాడు ఫిలిప్పిన్. "అంతా బాగా అర్థమయింది."

ఫ్రెడరిక్ మాట్లాడకుండా వెళ్లి తన బెంచిమీద వాలిపోయాడు. పాల్ అతన్ని అనుసరించాడు. మారిస్ మాత్రం నేలమీదనే ఒక కంబళీ కప్పుకుని, పడుకున్నాడు. నిమిషాలలో అందరూ నిద్రలో మునిగి పోయారు. ఉరుమితే కూడా మెలకువ వచ్చేది కాదేమో వారికి. ధ్రువం దగ్గర ఉరుములే కనక వినపడితే!

ఫిలిప్పిన్, ఒక్కడూ బాల్కనీ మీద నుంచుని, క్రమంగా కోలుకున్నాడు. దొరికిన ఫలహారమంతా తిని, కావలసినంత వైన్, గిన్ సేవించాడు. అప్పటికి ఫిలిప్పిన్‌కి హాయిగా ఉన్నట్లనిపించింది. హాలాండులో సాధారణంగా అందరూ కాల్చే పెద్దపైప్ (Pipe ఒకటి తీసి ముట్టించాడు. దానిని కాలుస్తూ పరిసరాలను పరిశీలించటానికి ఉపక్రమించాడు.

పరిసరాలు అచ్చు ఎడారిలో ఉన్నట్లు ఉన్నాయి. ఉత్తరం దిక్కుగా కనుచూపుమేర వరకూ భూభాగమే కనిపిస్తోంది.

ఇదంతా ఫిలిప్పిన్‌కి నచ్చలేదు. ముఖం చిట్లించాడు. హఠాత్తుగా అతనికొక ఊహ కలిగింది.

"నాకు బుర్ర లేదు కాని, మా యజమానులని ఇంతదూరం లాక్కొచ్చిన

ఈ ప్రొడ్యూసర్‌గారి స్క్రిప్ట్ వ్రాసే రచయిత దగ్గర ఒక సెక్రటరీ (స్త్రీ) పని చేసేది. ఆవిడ చాలా చురుకుమనిషి. పని చాలా చక్కగా చేసి ఉంచేది. ఒకరోజు ఆమె సెలవుకి దరఖాస్తు పెట్టుకుంది. 'ఎందు'కని రచయిత అడగ్గా, "ఈ సంవత్సరం ఆగస్టులో నే పురుడు పోసుకోవలసివస్తుంది....." (ఆమెకి అంతకుముందే వివాహం అయింది.)

"ఈ ఆగస్టేనా! వచ్చే ఆగస్టు వరకూ ఆగలేవా?" అని అడిగాడు రచయిత కంగారుగా.

అసలు విషయం మర్చిపోయా!-ధ్రువానికి వెడుతున్నామని ఫాన్ ఎగ్‌బర్గ్‌గారు చెప్పారు; మరి రెండు గంటలలో అక్కడికి చేరుకుంటామేమో నన్నారు. అక్కడేదయినా వింత కనిపిస్తుందేమో!— భూమి ఇరుసు! అదేదో తమాషాగానే ఉండి ఉంటుంది!—"

అది కనిపిస్తుందేమోనని ఆకాశం వైపు పరీక్షగా చూశాడు. ఏమీ కనిపించ లేదు.

"ఛా! అదేమయిందో!" అనుకున్నాడు. కాని ఇంతలో ఒక ఊహ తట్టింది. "దూరదర్శినితో చూడలి గావును! అయినా వాటి ఉపయోగంకూడ ఇంతేగా! నేనూ శాస్త్రవేత్తనవుతాను. ధ్రువం దగ్గర భూమి ఇరుసు చూసేస్తా!—ఆహా!"

పెట్టెలోపలికి పోయి ఒక దూరదర్శిని తీసుకువచ్చాడు. బయటికి వచ్చి జాగ్రత్తగా అన్నిదిక్కులూ పరిశీలించటం ప్రారంభించాడు. వెంటనే ఏమీ అగుపించలేదు. కొద్దిగా నిరాశచెందాడు.

"ఆశ్చర్యంగా ఉందే!" అని గొణుగుకున్నాడు "నా కంట్లో ఎంత ఇరుసు దాక్కుని ఉందో ఇక్కడా అంతే ఉంది!— ఇంకొంచెం ఎత్తు ప్రదేశంమీదనుంచి చూస్తే కనిపిస్తుందేమో? ఇది పట్టిచదును నేల! కాదు! అవతల ఆ రాయి మీద నుంచుంటే? ఏదయినా కనిపించచ్చు!..."

కాని ఫిలిప్పిన్ ప్రయత్నం అంత సాఫీగా గడవలేదు. రాయి ఎక్కుతూ ఉండగా జారిపడ్డాడు. చేతిలో దూరదర్శినికూడా జారి అవతలకి దొర్లిపోయింది.

అదృష్టవశాత్తు పెద్ద దెబ్బలేమీ తగలలేదు. అక్కడక్కడ కొట్టుకుపోయింది, అంతే.

లేచి నుంచుని, కాళ్ల వణుకు తగ్గిన తర్వాత దూరదర్శినికోసం వెతకగా అదీ దొరికింది. దానికేమీ ప్రమాదం జరిగినట్లు లేదు. ఫరవా లేదనుకుని తిరిగి శిలారోహణ సాగించాడు. త్వరలోనే శిఖరం చేరుకున్నాడు.

కంటికి ఏమీ కనిపించలేదు. క్రిందనుంచి చూచినట్లే ఉంది. అందుకని దూరదర్శినిలోనుంచీ పరిశీలన ప్రారంభించాడు.

ఉత్తరం దిక్కుగా ఆకాశాన్ని గాలించాడు. ఏమి ఆశ్చర్యం! ఎంత సంతోషం! ఒక సన్నని రేఖ కనిపించింది. రేఖకి ఇరువైపులా ఇంద్రధనుస్సుకి ఉన్నట్లు రంగులు కనకగా కనిపిస్తున్నాయి. భూమిలో ఈ రేఖ ప్రారంభమయిన ఈ రేఖ ఆకాశాన్ని అంటుతోంది!

(వ శేషం

జీవిత సంగీత

19 వ పేజీ తరువాయి

...గ్గరకు వెళ్ళింది మీనాక్షి. అనుకోకుండ కాళ్ళు తడబడినాయి. అంతవరకు ఒక మాదిరిగా ఉన్న శరీరానికి ఒక్కసారిగా నీరసం క్రమ్ముకొచ్చినట్టు అయింది. అక్కడున్న గోడలు, కిటికీలు, పటాలు, విగ్రహాలు ఒక్కమారుగా గిరగిర తిరిగిపోయాయి కళ్ళముందే. అలా అవుతూ దేవోనని లీలగ భావిస్తూనే ఉంది మీనాక్షి. ఆ పరిస్థితిలో ఒక కాళ్ళల్లో బలాన్ని కూడదీసుకోలేకపోయింది. "సరస్వతీ! కళ్ళు తిరుగుతున్నాయి" అంటూనే నేలమీద పడిపోయింది. కొన్ని నిముషాలలో జరిగిపోయిన ఆ సంఘటనను ఎవరూ ఊహించలేదు. ముందు గదిలో పేపరు చూస్తున్న భర్త, అవతలిగదిలో ఉన్న సరస్వతి పరుగెత్తుకు వచ్చారు. పడి ఉన్న మీనాక్షిని చూడగానే, ఇద్దరి గుండెలూ దడదడ కొట్టుకున్నాయి. మీనాక్షికి స్పృహ తెలియలేదు. మామగారు కోడలు కలిసి ఆమెను తెలివిలేని సమయంలోనే మంచంమీదకు చేర్చారు.

కొన్ని క్షణాలు గడిచాయి. మీనాక్షి మొహంపై నీళ్ళు చిలకరించగానే, ఆమె కళ్ళు మెల్లిగా విడివడ్డాయి. ఆ కళ్ళల్లో విపరీతమైన అలసట, మరి కొంత కన్నీరు కూడా దాగి అస్పష్టంగా కనిపిస్తున్నాయి. కష్టంగా పెదవుల కదుపుతూ 'రామకృష్ణా!' అంది మీనాక్షి నీరసంగా; అంటూ ఉండగానే, కనుకొనల్లో కన్నీరు పెల్లుబికింది. అకస్మాత్తుగా వెక్కటం ప్రారంభించింది మీనాక్షి. సరస్వతి హృదయాన్ని స్థిమితపర్చుకుంటూ ఉపచారాలు చేస్తున్నది. లోలోపల సరస్వతికీ, మీనాక్షి భర్తకూ కంగారు తగ్గటం లేదు. మీనాక్షి ఎప్పుడూ అటువంటి ఉద్వేగకరమైన స్థితిలో లేదు. పైగా క్షణాలు గడుస్తున్నకొద్దీ ఆవిడ పరిస్థితి అధ్వాన్నమవుతున్నది. వళ్ళంతా చెమటలు క్రమ్ముతున్నాయి. మాట చెప్పలేనంత [illegible]తుగా వస్తూ ఉంది.

మీనాక్షి భర్త తొందరగా డాక్టరుకు ఫోను చేశాడు. కాని, ఇంట్లో అతను లేడు. హాస్పటల్లో కూడా అటువంటి వేళ ఉండరు డాక్టర్లు. ఎలా? డాక్టరు నెవర్నయినా తీసుకువద్దామంటే ఈవిధంగా ఉంది భార్య. ఆవిడని వదలి వెళ్ళాలో ఏమో తెలియలేదతనికి. దగ్గర కూర్చొని తల నిమురుతూ, తగ్గిపోతుందని ధైర్యం చెప్పసాగాడు. అయినప్పటికీ మీనాక్షి వదనంలో అపనమ్మకం ఎక్కువయింది. గద్గదికంగా, దైన్యంగా "నేను మరి బ్రతకనండీ! .... బ్రతకను.... బ్రతకాలని లేదు కూడా .... ఎంతో వేగంగా వెళ్ళిపోవాలనుంది —కాని .... కాని .... సరస్వతీ! ...." నేత్రాంచలాల్లో నిలచిఉన్న కన్నీరంతా ఒలికిపోయింది.

"సరస్వతీ! నా బిడ్డని .... నా రామకృష్ణని మళ్ళీ చూడలేను. అదే .... నాకు అదే .... కష్టంగా ఉంది .... రామూ .... కృష్ణా .... ఎక్కడ ఉన్నావు?" వెక్కివెక్కి ఏడ్చింది.

ఇక నిలవలేకపోయాడు మీనాక్షి భర్త. డాక్టరును తీసుకురావటానికి అక్కణ్ణించి ఆదరాబాదరా తడబడుతూ, పైన కండువా వేసుకు సరిగా [illegible] ఇవతలికి. మీనాక్షి [illegible] పిలవలేదాయన.

"సరస్వతీ ! .... ఆయన ఎందుకు వెళ్లారు ... నాకు తెలుస్తూంది. ప్రత్యేకం. దగ్గరగా రావ్మా. ... జాగ్రత్తగా చూసుకో నీ భర్తను.... రాము ఆరోగ్యం ....'' మీనాక్షి అలా అన్నీ అప్పజెప్తూ ఉంటే, సరస్వతి మనసు బాధపడిపోయింది. అలా అనవద్దని ఎంత చెప్పినా, మీనాక్షి ధోరణి మార లేదు.

ఉండి ఉండి చలిస్తున్న మీనాక్షి మనసు మళ్లీ చంచల మయింది. ఆవిడ కళ్లల్లో తిరిగి నీరు చిప్పిల్లి, వణుకు చెంపల మీదుగా జారిపోతూ ఉండగా హీనస్వరంలో మాట్లాడుతున్నది:

"సరస్వతీ ! రామకృష్ణ లేకుండా పోవడం నా దురదృష్టం ..... నే నంత పుణ్యం చేసుకోలేదు. చిన్నప్పటినుండి నన్ను వెంటాడుతున్న అభాగ్యమే ఇప్పుడు విలిచిపోయింది ...... మొదటినుండీ భగవంతుడు నన్ను చిన్నచూపే చూశాడు సరసాతీ!.... కానియ్యి. చేసిన పాపం యిక్కడితో వదిలించనీ— కానీ, కానీ .... రాము లేని బాధను భరించలేకుండా ఉన్నానమ్మా ! మళ్లీ ఎక్కడ చూస్తాను ?"

సరస్వతి దుఃఖాన్ని ఆపుకోలేక మొగాన్ని కొంగు అడ్డం చేసుకుని ఏడ్చింది. మీనాక్షి కనురెప్పలు బాధగా వణుకుతూ వాలాయి. ఆమెకు ఎదురుగా విచారంగా కూర్చుంది సరస్వతి.

"పాపం! ఆయనకు తల్లి—స్థితి ఇలా ఉందని తెలియదు .... ఎంత దూరం వెళ్లారో ఈపాటికి. టెలిగ్రామ్ ఇవ్వటానికయినా వీల్లేనట్టయింది. అత్తయ్యకి ఆయనంటే ప్రాణంకన్నా ఎక్కువ. ఆయనకీ అంతే .... శ్యామశాస్త్రి కృతులు పాడుతుంటే, అమ్మే నా కళ్లకు కనిపిస్తుంది అని తనతో చాలాసార్లు చెప్పారు. అటువంటిది .... ప్చ్. భగవంతుడు హృదయాలను ప్రేమలతతో బంధించి బలవంతంగా విడదీస్తా డెందుకో ? ....'' సరస్వతి ఆలోచిస్తున్నది. కానీ, ఆమె తలచినది తప్పేనని తేలిపోయింది కొన్ని నిమిషాల్లో.

తెల్లవారుఝామున రామకృష్ణ స్టేషన్‌కు చేరే సరికి అతను వెళ్లవలసిన ట్రెయిన్ అప్పుడే దాటిపోయింది. రామకృష్ణకు మీనాక్షి వల్లనే కొంత చాదస్తం అలవడింది. తత్సంబంధమైన ఉద్రేకాలే అతనివి. తిరిగి యింటిముఖం పట్టడమేమిటి—పొద్దున్న పది గంటలకు మరో బండి ఉన్నది—మధ్యలో మారాల్సిన బండి అయినా అందులోనే పోవచ్చు అని నిశ్చయించుకున్నాడు. అంతవరకు ఎల్లాగో ప్లాటుఫారంమీద, వెయిటింగ్ రూములోను, బుక్‌స్టాల్‌లోను కాలక్షేపం చేశాడు రామకృష్ణ. తీరా పది గంటలు కావస్తుంటే ఎక్కవలసిన రైలు మరో రెండు గంటలు లేటని ఎవరో చెప్పారు అతని వాలకం చూసి. రామా ఇదేం కర్మ అనుకుంటూనే, ఆ రెండు గంటలు గడిపేశాడు. అప్పటికీ రైలు వచ్చే సూచన కనిపించకపోగా, విసుగెత్తింది. ఎలాగూ తప్పేదే తప్పింది —రాత్రికే ప్రయాణం బావుంటుంది అనుకుంటూ కృతనిశ్చయుడై వెనుదిరిగాడు.

ఆ రావటం రావటం ఇంట్లో పరిస్థితి చూస్తూనే అతని గుండె జారిపోయింది. చుట్టూ కొందరు ఆడవాళ్ళు, మధ్యగా మంచంపైన స్పృహలో లేని మీనాక్షి; కళ్లద్దుకుంటున్న సరస్వతి .....

"ఏమయింది ? అమ్మా ! ఏమిటి ?'' అంటూ తీవ్రంగా కొట్టుకుంటున్న గుండెతో అందర్నీ తోసుకుని మీనాక్షిపై వాలిపోయాడు.

భగవంతుడు పంపినట్లు వచ్చిన రామకృష్ణని చూసి ఆశ్చర్యపోయింది సరస్వతి ఆ విచారంలోనే. శరీరంపైన బరువుగా తోచగానే, మెల్లగా అతి ప్రయత్నంతో చూసింది మీనాక్షి. రామకృష్ణ ఉన్నాడు ఎదుట; మీనాక్షి నేత్రాలు ఆనంద పూరితాలైపోయినాయి. ఆ వాత్సల్యం చూసి ప్రపంచమే కదిలిపోతుందేమో ! రామకృష్ణను హృదయానికి హత్తుకుని కలతలన్నీ విస్మరించింది. బాధనూ, ఉనికినే మరచింది. ఎలా వచ్చాడు రామకృష్ణ అనే ఆలోచనే లేదు. ఆలోచించే స్థితి ఆమె నుంచి ఎప్పుడో దాటిపోయింది.

"ఏమయిందమ్మా ? ఏమిటి ? మాట్లాడవూ ?'' రామకృష్ణ—హృదయం బద్ధలయింది. కన్నీటి కెరటాలు కట్టలు త్రెంచుకున్నాయి. తన మీద పడి ఏడుస్తున్న రామకృష్ణ చేతిని బలహీనంగా, దగ్గరకు తీసుకుని ముద్దుపెట్టుకుంది మీనాక్షి.

"రామూ ! ఏడవకురా ! నేను .... చచ్చిపోతే మాత్రం .... అప్పుడు అందరిలా .... నిన్ను మరచిపోతా ననుకున్నావటరా ? .... నీ దగ్గరే ఉంటాను చిన్నీ—తండ్రీ ! ఒకమాట. నీకు కూతురు పుడితే నా పేరు పెట్టినా పెట్టకపోయినా గాని—దాన్ని సంగీత విద్వాంసురాల్ని చెయ్యరా ....''

జలజల రాలిపోతున్న కన్నీళ్లను అరికట్టలేక పోయాడు రామకృష్ణ.

"అమ్మా! తెలుసుకున్నాను.... అంత అదృష్టవంతుణ్ణయితే ఇంకేం కావాలి నాకు—నాకోసం నువ్వు నోములు నోచావు .... నీకోసం నేను పూజలు చేస్తాను తప్పకుండా ....'' మీనాక్షి కళ్లు మూసుకునే, రామకృష్ణ చెంపలను మృదువుగా తుడిచి ఆయాసంగా నవ్వింది:

"ఎందుకు నాన్నా ! ఇలా బాధపడతావు .... అన్నీ తెలుసుకున్నాను .... ఇంకేనా నీకు తెలిసింది? ఊరుకో ఇక .... ఈ జీవిత సంగీతాన్ని ఆనందంగా ముగించివేయాలి ! నా తండ్రివి కదు ! పరమాత్ముడు .... అదిగో .... రామూ! పాడవూ ?''

రామకృష్ణకి మీనాక్షి —భాషా,భావమూ తెలుసు. 'పరమాత్ముడు వెలిగే ముచ్చట' అనే త్యాగరాజ స్వామి—కృతి పాడటం మొదలుపెట్టాడు. తానే పాటనై, రాగమై, భావమై, అనుభవమై కలిసిపోయాడు రామకృష్ణ. ఆ సమయంలో మీనాక్షి అలసిపోతూ, కళ్ళు తెరిచి చూచింది. రామకృష్ణ మైమరచి పాడేటప్పుడు చూడాలని ఆమె కెప్పుడూ కోరికే. చివరి క్షణాల్లో కూడా ఆ ఆశను వదులుకో లేదు ఆ ప్రేమమయి.

పాట పూర్తిచేసి, మీనాక్షి శరీరానికి కన్నీటితో అభిషేకం చేశాడు రామకృష్ణ. సరస్వతి—అకస్మాత్తుగా హృదయంలో ఏర్పడిన లోటుతో, దుఃఖాన్ని అదిమి పట్టి సార్ద్ర నయనాలతో వంగి, గానప్రియ అయిన అత్తగారి పాదాలకు నమస్కరించింది.

డాక్టరుతో ఇంట్లోకి అడుగుపెట్టిన మీనాక్షి భర్తకి చూడటానికి కింకేమీ మిగలలేదు అక్కడ. మీనాక్షి పెదవులపై మిగిలిన ఒక్క చిరునవ్వు, ఆమె నుదుటి రేఖలలోని సంతృప్తి మాత్రమే చూడగలిగాడు.

మీనాక్షి జీవిత సంగీతం ముగిసిపోయింది. అక్షరాలా ఆమెది జీవిత సంగీతమే! ★

సత్యాంపద...

17—వ పేజీ తరువాయి

ఇంతసేపూ మౌనంగా చూస్తున్న నిర్మల, "అంత తొందర ఎందుకు నాన్నగారు? ఈయన చదువుకున్నవారిలాగ కన్పిస్తున్నారు. అప్పుడే దొంగ అని నిర్ధారణ చేస్తే ఎలాగ? ఇందులో ఏదో పొరపాటు ఉన్నట్టుంది. స్వామిజీ ధ్యానంలోనుంచి లేచాక వారిని అడగండి'' అని సలహా ఇచ్చింది.

ఆమె మాటలు సత్యానికి కొంత ధైర్యం కలిగించాయి. అహా ఏమిటా కంఠమాధుర్యం అనుకొన్నాడు.

"అవునమ్మా! నువ్వు చెప్పింది బాగుంది. అలాగే చేద్దాం. అయినా ఇతణ్ణి ఇలాగ వదలివేయడం మంచి పనికాదు'' అంటూ రామారావుగారు ప్రక్కనే ఉన్న ఇంకొక చిన్న గదిలోనికి సత్యాన్ని తీసుకు వెళ్ళారు. "నేను మళ్ళీ పిల్చేవరకు ఇక్కడ కూర్చో'' అని తను బయటకువచ్చి గదికి గొళ్ళెంపెట్టారు.

కొంత సేపటికి స్వామిజీ ధ్యానంపూర్తి అయింది. అది కనిపెట్టి రామారావుగారువెళ్ళి జరిగినదంతా వారికి విన్నవించుకున్నారు.

స్వామిజీ కళ్ళు మూసుకొని అంతా శ్రద్ధగా విన్నారు. రామారావుగారు చెప్పడం పూర్తి కాగానే, "అతణ్ణి ఇక్కడకు తీసుకురండి'' అన్నారు చిరునవ్వుతో.

పోలయ్య, రామారావుగారు, నిర్మల ముద్దాయిని తీసుకువచ్చి స్వామిజీ ఎదుట నిలబెట్టారు.

"సత్యానంద్! ఇదేనా రావడం? ప్రయాణం సుఖంగా నెరవేరిందా?'' అని పలకరించారు స్వామిజీ.

ఒక్కక్షణం నిర్ఘాంతపోయాడు సత్యం. వెంటనే చిన్న ఆశారేఖ ఉదయించిన అతడి ముఖంలో. "నమస్కారం". అన్నాడు. తక్కిన ముగ్గురూ ఆశ్చర్యంగా చూస్తున్నారు.

"యోగాభ్యాసంలో గల శక్తి గురించి మా సత్యానందుకు అంతగా నమ్మకంలేదు. అతడికి ప్రత్యక్ష నిదర్శనం ఇవ్వాలని సంకల్పించి రైలు అనే యంత్ర బలంపైన ఇతణ్ణి రెండవ తేదీని హరిద్వారంనుండి పంపించాము. ఆనాడే యోగబలంతో మేము ఒక లిప్తలో ఇక్కడికి వచ్చాము'' అని రామారావుగారితో చెప్పి, తిరిగి సత్యంతో, "ఇక్కడ మమ్మల్ని చూడగానే నీ కళ్ళని నువ్వే నమ్మలేకపోయావు కదూ'' అన్నారు స్వామిజీ.

రక్షించారు స్వామి అనుకొన్నాడు సత్యం. లేకపోతే ఈ అనుకోని అవాంతరంవలన తను ఎంత అప్రతిష్టపాలు కావలసింది! మనసారా సాష్టాంగ నమస్కారం చేశాడు సత్యం.

అనవసరంగా అనుమానించి అవమానించినందుకు రామారావుగారు సత్యాన్ని క్షమాపణ వేడుకున్నాడు. "ఇందులో మీ పొరపాటు ఏమిలేదు. జరిగింది మరచిపోండి'' అన్నాడు సత్యం.

"ఆ మాటకు వస్తే ఇందులో నాదే కొంత

[illegible]

సత్యం పద...

లోపం ఉన్నది. 'ఈ విధంగా జరిగింది. మా శిష్యుడు వస్తాడు' అని ముందుగా మేము మిమ్మల్ని హెచ్చరించవలసింది. ఇంతకీ ఇప్పుడు మునిగింది ఏమీ లేదు" అన్నారు స్వామీజీ. రామారావుగారు తృప్తి పొందారు.

"నేను, మా సత్యానంద్ అలాగ తోటలో తిరిగి వస్తాము" అని లేచారు స్వామీజీ. సత్యం వారి వెంట పడ్డాడు.

తోటలో స్వామీజీ ఒక బెంచిపైన కూర్చున్నారు. సత్యం ప్రక్కన నిలబడ్డాడు.

"ఎంత ప్రమాదమైన పని చేశావో చూశావా?" అని అడిగారు స్వామీజీ.

అవును అన్నట్లు తల ఊపాడు సత్యం.

"సిక. ఎంత మహాపకారం చేశావో గ్రహించావా?" అన్నారు స్వామీజీ.

కృతజ్ఞతా పూర్వకంగా తల ఊపాడు సత్యం.

"ఇప్పుడు నిజం చెప్పు. నువ్వు ఏ గ్యాంగువాడివి? నీ ప్లాను ఏమిటి?" అని అడిగారు స్వామీజీ.

ఆ మాటలో గల అర్థం సత్యానికి కొన్ని క్షణాల వరకూ బోధపడలేదు. అర్థం కాగానే వెలవెల బోతూ, "రామ రామ! నేను దొంగ మాటలతో ఈ యింట్లో ప్రవేశించటం నిజమే కానీ, నేను దొంగల ముఠాలోవాడిని మాత్రంకాదు. భగవంతుడి సాక్షిగా చెప్తున్నాను. నేను ఇక్కడికి రావడానికి గల కారణం ఇది" అని సత్యం తన కథంతా స్వామీజీకి చెప్పాడు. తన రహస్యం బయట పెట్టవద్దని వారిని అర్థించాడు.

అంతా విని, స్వామీజీ చిరునవ్వు నవ్వారు: "నువ్వు చెప్పింది నాకు నిజంలాగే కనిపిస్తున్నది. కుర్ర తనపు చేష్టలు!" అని లేచారు.

3

సత్యాన్ని రామారావుగారింట్లో అందరూ గౌరవంగా చూచేవారు. స్వామీజీ సలహాపైన అతడికి వసతిగా మేడపైనే ఒక గది ఇచ్చారు. తన ప్లాను మొదట్లో ఘోరమైన ప్రమాదంలోపడ్డా, చివరకు ఫలించినందుకు సత్యం చాలా ఆనందించాడు.

నిర్మల సత్యం—మనస్సు నిట్టే ఆకర్షించింది. ఆమెను మొదట చూడగానే "భేష్" అనుకొన్నాడు. సాధారణంగా సార్థకనాములు అరుదు. నిర్మలమైన శరీరచ్ఛాయ, నిర్మలమైన ముఖ వర్చస్సు, నిర్మలమైన మనస్సు గల ఆమెకు నిర్మల అనే పేరు సమంజసంగా ఉన్నది. చాలా తెలివైనది ఎంతో దూరాలోచన కలగి ఆమె పి. యు సి. చదువుతున్న రోజులలో తల్లి చనిపోయింది. ఇంట్లో ఇంకొక ఆడ దక్షత లేకపోవడంవల్ల రామారావుగారు ఆమెను చదువు మాన్పించి ఇంటికి రప్పించారు. ఈమె గురించి సత్యం స్నేహితుడు, చెల్లెలిని పొగుడుతున్నాడు అని అప్పుడు అనుకొనేవాడు సత్యం. కాని, ప్రత్యక్షంగా చూస్తుంటే ఈమెను పూర్తిగా వర్ణించలేకపోయాడేమో అనిపిస్తున్నది. నిత్యం సత్యం నిర్మలకోసం తహతహ లాడడం మొదలెట్టాడు. అవకాశాలు కల్పించుకొని, ఆమెతో కాలం గడిపేవాడు. నిర్మల కూడా ఏ అరమరిక లేకుండా సత్యంతో స్నేహంగా ప్రవర్తించేది. ఇద్దరూ అనేక విషయాల గురించి చర్చించుకొనేవారు. రోజులు ఎంత త్వరగా దొర్లిపోతున్నవో సత్యం గ్రహించలేదు.

ఒకరోజు సత్యం "పెళ్ళి గురించి మీ ఉద్దేశాలు ఏమిటి?" అని అడిగాడు.

నిర్మల ఆశ్చర్యంగా "మీరు నిత్యానందస్వామి శిష్యులు. మీ కీ పెళ్ళి ప్రస్తావన లెందుకు?" అన్నది.

"నేను వారి శిష్యుణ్ణే అంటే, వారిలాగ సర్వసంగ పరిత్యాగిని కాను. నేను ఫిలాసఫీ గ్రేడ్యుయేట్‌ని. పూర్వ పశ్చిమ వేదాంతాలలో గల భిన్న దృక్పథాల గురించి నేను కొంత రిసెర్చి చేస్తున్నాను. స్వామీజీ గొప్ప వేదాంతి. వారివలన మన హిందూ వేదాంతంలో గల కొన్ని కొత్త విషయాలు తెలుసుకొనేందుకు ప్రస్తుతం వారి శిష్యరికం చేస్తున్నాను. అంతే కాని, నేనేమీ సన్యాసిని కానండోయ్" అని సత్యం చెప్పాడు.

రాజారావుని ఫోర్జరీ నేరం మీద బోనులో నుంచోపెట్టారు.

నా కసలు నా పేరు రాయడమే రాదే! నే నొక నిరక్షరాస్యుడిని..." అని గోల పెట్టాడు రా. రా.

"నీ పేరు రాసినందుకు కాదుగా నిన్ను నిర్బంధించింది!" అన్నారు జడ్జిగారు.

కె. వి. ఎస్.

"అలాగా" అన్నది నిర్మల. స్వామీజీ లాగున ఈయన కాషాయ వస్త్రాలు కట్టకుండా లాల్చీలు, గాస్కో పంచెలు, చేతికి రిస్టువాచీ ధరిస్తాడేమిటి? అని నిర్మలకు ఒక సందేహం ఉండేది. అది ఇప్పుడు నివృత్తి అయింది.

"మరి నా ప్రశ్నకు జవాబు ఇచ్చారుకాదు" అన్నాడు సత్యం.

"మన పెద్దవాళ్ళు చూచిన సంబంధం చేసుకొనడం, ఆపైన భగవంతుడిదే భారం అనుకోవడం— అదే పెళ్ళి అంటే నాకు గల అభిప్రాయం" అన్నది నిర్మల.

"అయినా మీ కొక స్వంత అభిప్రాయం అంటూ ఉండాలికదా? ఇప్పుడు — మాటకు అనుకుందాం. మీ తండ్రిగారు మిమ్మల్ని నా కిచ్చి పెళ్ళి చేద్దామనుకొన్నారనుకోండి. మీ రిప్పుడు చెప్పిన దానిని బట్టి, మీరు ఎలాగా అంగీకరిస్తారు. కాని, వ్యక్తిగతంగా నన్ను పెళ్ళి చేసుకోవడం అంటే మీకు కొంచెం అయినా ఇష్టతో, అయిష్టతో ఉంటుందంటారా?" అన్నాడు సత్యం.

"ఉంటుంది" అన్నది నిర్మల.

"ఇంతవరకూ ఈ విషయంలోనికి వచ్చాం కాబట్టి ఒక ప్రశ్న అడుగుతున్నాను. అటువంటి పరిస్థితే సంభవించింది అనుకోండి. నేనంటే మీరు ఇష్టపడతారా?" అని అడిగాడు సత్యం.

"అటువంటి పరిస్థితి ఏర్పడనివ్వండి. అప్పుడు చెప్తాను అన్నది నిర్మల నవ్వుతూ.

సత్యం ఎంత ప్రయత్నించినా ఆమె అంతకంటే ఎక్కువ ఏమీ చెప్పలేదు.

ఆ రాత్రి భోజనాలు చేస్తున్నప్పుడు, "అన్నయ్య అనవసరంగా విశాఖపట్టణంలో ఉండిపోయాడు. వాడిని రమ్మని వ్రాశారా?" అని తండ్రిని అడిగింది నిర్మల.

"అన్నట్టు ఆ సంగతే మర్చిపోయానమ్మా. పోనీ, నువ్వైనా వ్రాయలేకపోయావా. ఇంతకీ ఇవ్వాళ తొమ్మిదవ తేది. రేపు వాడు ఎలాగా వస్తాడు" అన్నారు రామారావుగారు.

"వస్తాడో, లేకపోతే 'స్వామీజీ రాలేదు' ఇంకా కొన్నాళ్ళు నిరీక్షించమంటారా?' అని ఉత్తరం వ్రాస్తాడో" అన్నది నిర్మల.

"అవునమ్మా! నీపాటి ఆలోచన నాకు లేకపోయింది. స్వామీజీ ఇక్కడకు వచ్చినట్లు పాపం వాడికి తెలియదుకదూ. వెంటనే రమ్మని ప్రొద్దుట టెలిగ్రాం ఇస్తాను" అన్నారు రామారావుగారు.

సత్యం ఆ రాత్రి మంచంమీద కూర్చుంటూ, తన కర్తవ్యం గురించి ఆలోచించాడు. తెల్లవారితే పదవతేది. ఎంత వేగంగా వచ్చేసింది! ఈ రాత్రివరకూ తనకు గుర్తుకు రానేలేదు. ఇక ఈ రాత్రే తను పయనం కావాలి; తప్పదు. లేకపోతే రేపు విశ్వం దిగుతాడు. వాడు రాగానే, "ఏమిరా సత్యం! నువ్వెప్పుడు వచ్చావురా?" అని పలకరించాడా ఇక చూడు రసాభాస. దానికితోడు "ఏడి మాటే నాన్నగారు! మన నిర్మల సంబంధం గురించి నేను వ్రాసింది" అన్నాడంటే తను అవ్‌డన్! రామారావుగారు, నిర్మల, ఆ మాటకు వస్తే విశ్వం కూడా తనని అతడు వంచించాడని బాధ పడక తప్పదు. సాక్షిగా నడుస్తున్న వ్యవహారం పాడయిపోతుంది. పైగా నిత్యానందులవారు తనని "నా శిష్యుడు' అని చెప్పారు. వారి మాట అబద్ధం అని అందరికీ తెలిసిపోతుంది. తనకు స్వామీజీ అంత ఉపకారం చేసినందుకు ఇదా ప్రతిఫలం?

ఇంకా నయం. అనుకోని గండం గడిచింది. ఈ సంగతి సత్యానికి ఇంతవరకూ తోచనేలేదు. ఈ తండ్రీ, కూతురూ మరచి పోబట్టిగాని, లేకపోతే తను వచ్చిన మర్నాడో, మూడవనాడో ఆ విశ్వం దిగి ఉంటే, కొంప మునిగిపోను.

ఇప్పుడు సత్యంకు నిర్మలను విడిచి వెళ్ళిపోవడం ఎంతమాత్రం ఇష్టంలేదు. నిర్మలకి కూడా తన పైన అనురాగం ఏర్పడ్డట్టే కనబడుతోంది. కాని, పైకి ఏదీ స్పష్టంగా చెప్పడంలేదు. ఆమెకు తనని వివాహం చేసుకోవడం అంటే ఇష్టమే అనే సంగతి తనకు పూర్తిగా తెలియాలి. అంతవరకు తను ఎలా పోగలడు?

బాగా ఆలోచించాడు సత్యం. తను మొదట వేసిన ప్లాను ప్రకారం ఈ రాత్రి తను అంతర్థానం కావలసిన అవసరం ఇప్పుడు అంతగా లేదు. ఎందుకంటే, స్వామీజీ తనకంటే ముందుగా ఇక్కడికి రావడం, తనని వారు తమ శిష్యుడని అనుకోకుండా చెప్పడం జరిగాయి. ఇక ఒక్క విశ్వం తన రహస్యం బయట పెట్టకుండా ఉన్నాడా, తను మరి వెళ్ళిపో వక్కరలేదు. నిశ్చింతంగా ఎన్నాళ్ళైనా ఉండిపోవచ్చును. కనీసం స్వామీజీ ఉన్నంతకాలం ఉండవచ్చును. ఈలోగానే తనకు, నిర్మలకి పెళ్ళి నిశ్చయం కావడం జరుగుతుంది. అప్పుడు నిజం బయట

పెట్టడానికి ఏమీ అభ్యంతరం ఉండదు. కథ సుఖాంతంగా పూర్తవుతుంది. అంటే, విశ్వం రేపు రాగానే తనని గుర్తుపట్టకూడదు. ఉత్తరంలో వాడు వ్రాసిన సత్యం, ఈ సత్యానందే ఒక్కడే అన్నమాట రామారావుగారిక్కీ, నిర్మలకి తెలియనివ్వకూడదు. విశ్వం తనని ఇదే మొదటిసారిగా చూచినట్టు ప్రవర్తించాలి. ఈ సంగతి వాడు ఈ ఇంట్లో కాలుపెట్టేలోగా వాడికి తెలియచెయ్యాలి. వాడేమైనా నొచ్చుకుంటే, "నీ పెళ్ళి గురించి నీ ఉద్దేశం నెరవేరుతున్నది. నా షరతు నాకు నెరవేరింది. ఇందులో నువ్వు కోపం తెచ్చుకోవలసింది ఏమీలేదు" అని నచ్చచెప్పాలి. తన రహస్యం బయటపెట్టవద్దని వాడిని బ్రతిమాలాలి.

రేపు విశ్వం రైలు దిగగానే, స్టేషనువద్ద ఇదంతా చెప్పాలి అనుకొన్నాడు సత్యం. కాని, వెంటనే ఇందులో ఒక ప్రమాదం ఉన్నదని గ్రహించాడు. విశ్వం వస్తున్నాడని రామారావుగారు కాని, నిర్మల కాని, కనీసం పోలయ్య కాని స్టేషనుకు వస్తే? తను ఇక విశ్వం చుట్టుప్రక్కలకు పోవడానికి వీలుండదు. మరి తను విశ్వానికి ఇదంతా ఎలాగ చెప్పడం? చివరికి ఈ రాత్రి తను విశాఖపట్టణం వెళ్ళడం, విశ్వంతో అన్ని సంగతులు చెప్పడం, తిరిగి రేపు మెయిలులో రావడం ఒక్కటే మార్గం అనే నిశ్చయానికి వచ్చాడు సత్యం. బహుశ తను అక్కడ ఉన్నప్పుడే, రేపు రామారావుగారు ఇవ్వబోయే టెలిగ్రాం విశ్వానికి అందవచ్చును. వెనకనుంచి ఎక్స్‌ప్రెస్‌లో రమ్మని విశ్వంతో చెప్పాలి.

తనకు ఈ రాత్రి హఠాత్తుగా ఎక్కడికో వెళ్ళవలసిన అవసరం కలిగింది అని వీళ్ళకు ఎప్పుడు చెప్పడం? అనే చిక్కు వచ్చింది. టైము చూచాడు సత్యం. పన్నెండున్నర అయింది. ఇల్లంతా నిశ్శబ్దంగా ఉన్నది. అంతా నిద్రలో ఉన్నారు. వీళ్ళకు నిద్రా భంగం చెయ్యడం మంచిపనికాదు. పైగా ఇప్పటి కిప్పుడు ఏం మునిగింది అని ఎవరైనా ప్రశ్నిస్తే, ఏమిటి సమాధానం చెప్పడం? అంతకంటే "అర్జంటు పని జ్ఞాపకం వచ్చి గ్రామాంతరం వెళ్ళవలసివచ్చింది. రేపు మెయిలులో తిరిగి వస్తాను. ఈ విషయం ఉదయం స్వామీజీకి, అయ్యగారికి, అమ్మాయిగారికి చెప్పు" అని తలుపు తీసే పోలయ్యతో చెప్పి వెళ్తే మంచిది. విశ్వంతో చెప్పవలసింది కాస్తా చెప్పి వస్తే తన ఆందోళన తగ్గుతుంది. తిరిగి మెయిలులో వస్తున్నప్పుడు ఏదో కారణం ఆలోచించి [illegible]గానే వీళ్ళకు చెప్తే వదిలిపోతుంది.

తన ప్రయాణానికి ఇంకొక ఘంట టైము మున్నది. ఎవరైనా లేచి చూస్తారేమో అని ప్రయాణ సన్నాహాలు పూర్తిచేసి, లైటు ఆర్పి, గప్‌చిప్‌గా కుర్చీలో కూర్చున్నాడు సత్యం. మనకు అవసరం కలిగినప్పుడు కాలం ఎంత నెమ్మదిగా తిరుగుతుందో ఇప్పుడు అర్థం అయింది సత్యానికి. పెద్దముల్లు కదలడం మానేసింది. ఇక చిన్న ముల్లు మాట సరేసరి. ఎంతసేపు నిరీక్షించాడో తెలియదు. ఎలాగైతేనేం, చివరికి ఒంటి ఘంటన్నర అయింది. ఇక బయల్దేరవచ్చును అనుకొని లేచాడు సత్యం.

ఇంతలో, "దొంగ, దొంగ" అన్న కేక వినిపించింది.

సత్యానికి ఆ కేక అర్థం కావడం, అది నిర్మల గొంతుక అని గుర్తుపట్టడం, రెండు క్షణాలు తీసుకుంది. అప్పటి కప్పుడే [illegible] పాదాలు వేస్తూ, ఎవరో పరిగెత్తి పోతున్నట్టు చప్పుడు వినిపించింది. ఒక్క గెంతుతో గదిలో నుంచి పైకి సత్యం ఉరికాడు. అదే సమయానికి దొంగ ఆ గది ద్వారం దాటి పోతున్నాడు. అమాంతంగా సత్యం దొంగని పట్టుకున్నాడు.

కాని, దొంగ రెండు కుదిలింపులతో సత్యాన్ని వదిలించుకొని పారిపోయాడు. ఈ పెనుగులాటలో దొంగ చేతిలో ఉన్న సంచిమాత్రం సత్యం చేతిలో ఉండిపోయింది. ఎలాగైనా దొంగను తిరిగి పట్టుకోవాలనే పట్టుదలతో సత్యం దొంగ వెంట పరిగెత్తాడు. పది అడుగులు వేశాడో, లేదో వెనకనుంచి రెండు బలమైన చేతులు వచ్చి అతడిని పట్టుకున్నాయి. ఉత్తర క్షణంలో వరండా అంతా దీపాల వెలుతురుతో నిండిపోయింది.

సత్యం వెనకకి తిరిగి చూచాడు. పోలయ్య తనని పట్టుకొన్నాడు. వెనకనుంచి "వదలకు; వదలకు" అంటూ రామారావుగారు, వారి వెనక నిర్మల వస్తున్నారు.

"నేను దొంగనుకాను; సత్యానందాన్ని. దొంగ పారిపోతున్నాడు. వెళ్ళి వాడిని పట్టుకో. నన్ను పట్టుకొంటావేం?" అని అరిచాడు సత్యం కోపంతో.

"నోర్ముయ్. దొంగతనం చెయ్యడమే కాకుండా, ఇంకా దొంగ పారిపోతున్నాడని బొంకుతున్నావా?" అని గర్జించారు రామారావుగారు.

4

ఇదేమిటి అనుకున్నాడు సత్యం. "నేనా దొంగని? దొంగని పట్టుకొందామని నేను పరిగెత్తుతూంటే నన్ను పట్టుకొని దొంగ అంటారా? నయం" అన్నాడు.

"ముందు ఆ చేతిలోని సంచి ఏమిటో నన్ను చూడనీ" అని సత్యం చేతిలోని సంచి రామారావుగారు చివాలున లాగి, విప్పి చూశారు. వంద రూపాయల నోట్ల కట్టలు, పది రూపాయల నోట్ల కట్టలు, నగలు కళ్ళు జిగేలుమన్నట్టు సంచినిండా నిండి ఉన్నాయి.

"నా ఇనప్పెట్టె ఖాళీ చేశావా? ఇన్నాళ్ళూ వారి శిష్యుణ్ణి అని చెప్పి నా ఇంట్లో చేరి, చివరికి ఈ దుర్మార్గానికి పూనుకొన్నావన్నమాట. నిన్ను ఏం చేస్తానో చూడు" అన్నాడు రామారావుగారు.

"మీరు పొరపాటు పడుతున్నారు. నేను దొంగను పట్టుకొన్నాను. కాని, వాడు నన్ను విడిపించుకొని పారిపోయాడు. ఆ పెనుగులాటలో ఈ సంచిమాత్రం నా చేతిలో ఉండిపోయింది. ఇది నిజం; నా మాట నమ్మండి" అన్నాడు సత్యం.

"అమ్మాయి దొంగ దొంగ అని కేక వేసేటప్పటికి నువ్వు ఎక్కడ ఉన్నావ్?" అని రామారావుగారు అడిగారు.

"నా గదిలో ఉన్నాను."

"ఏమిటి చేస్తున్నావ్."

"అర్ధరాత్రి ఏమిటి చేస్తాను? పడుకొన్నాను"

"మరి ఆ ఇస్త్రీ—మడతలు చెదని సిల్కు లాల్చీ, ఆ గ్లాస్కో ధోవతి ఎప్పుడు వేసుకొన్నట్టు? ఎందుకు వేసుకొన్నట్టు?" అన్నారు రామారావుగారు.

చచ్చాం అనుకొన్నాడు సత్యం. ఏమిటి చెప్పడం? హఠాత్తుగా తను ప్రయాణం తల పెట్టానని ఇప్పుడు చెప్పినా, వీళ్ళు నమ్మరు. కాళ్ళలోంచి మళ్ళీ కంపం మొదలెట్టింది.

"నోటి వెంట మాట రాకుండా ఉన్నదేం?" అని రామారావుగారు హెచ్చరించారు.

"నేను నిర్దోషిని అని మీకు ఎలాగ రుజువు చెయ్యాలో నాకు తెలియడం లేదు" అన్నాడు సత్యం.



ఐస్‌క్రీంలూ, కూల్‌డ్రింకులూ [illegible] తినిపించింది మరెందుకనుకొన్నావ్...?! ఓ చావుకబుర్లు చల్లగ చెబుదామని!

సత్యం వద...

"నువ్వు నాకేమీ బుజావు చెయ్యనక్కరలేదు. ఇప్పుడే పోలీసు వాళ్ళని రప్పిస్తాను. వాళ్ళకే రుజావు చేసుకో. పోలయ్యా, పోలయ్యా! ఏడి? ఎక్కడికి పోయాడు వాడు?" అన్నారు రామారావుగారు.

"తొందరపడకండి నాన్నగారు. వీరు నిత్యానంద స్వామిజీ శిష్యులు. జరిగినదంతా వారికి చెప్పడం మన విధి. ఆ తర్వాత వారు ఎలాగ చెప్తే అలాగ చెయ్యవచ్చును" అన్నది నిర్మల.

"అవునమ్మా. అలాగే చేద్దాం. ఇతణ్ణి వదిలేసి ఈ పోలయ్యగాడు ఎక్కడికి పోయినట్టు?" అని రామారావుగారు సత్యంతో, "నువ్వు తప్పించుకు పారిపోయావా, త్రిలోకాలలోనైనా నిన్ను పట్టించగలను. మర్యాదగా నిత్యానందస్వామివారి వద్దకు పద" అన్నాడు.

"నిత్యానందస్వామిజీ వచ్చారు నాన్నగారు" అంటూ రంగంలో ప్రవేశించాడు విశ్వం.

అందరూ ఒక్కసారిగా చూశారు. తెల్లటి బట్టలు, తెల్లటి రూపం, తేజోవంతం అయిన ముఖం గల ఒకాయన విశ్వం వెనక నిల్చి ఉన్నారు.

"ఏమిటి" అన్నారు రామారావుగారు.

"నిత్యానందస్వామిజీ, నాన్నగారు! అలాగ అర్థం కానట్టు నిలబడి చూస్తారేం?" అంతా సవ్యంగా లేనట్టు అప్పుడు తెలుసుకొన్నాడు విశ్వం. "ఏదో గొడవ జరుగుతున్నట్టుందే! వీధి తలుపులు తీసే ఉన్నాయేం? ఇంటినిండా అర్ధరాత్రి వేళ ఈ లైట్లు వెలగడం ఏమిటి? దొంగతనం జరిగిందా? అదెవరు—సత్యంలాగ ఉన్నాడే! సత్యమే! ఏంరా సత్యం, నువ్వెప్పుడు వచ్చావు, వీడి మాటే నాన్నగారు నేను మీకు ఉత్తరం వ్రాసింది—మన నిర్మలను ఇచ్చి పెళ్ళి చెయ్యమని" అన్నాడు.

అంతా నిశ్శబ్దం అయిపోయింది. ఎవరినోటా మాట లేదు. సత్యం మాత్రం, "హలో విశ్వం" అన్నాడు వెర్రిమొహం వేస్తూ.

నిశ్శబ్దం ఛేదిస్తూ, రామారావుగారు అన్నారు. "నీకు మతిపోయిందా నాకు మతిపోయిందా? వారం రోజులనుంచి నిత్యానందస్వామిజీ మన ఇంట్లో ఉంటున్నారు. ఇప్పుడు వీరెవరినో తీసుకువచ్చి నిత్యానందస్వామి అంటావేమిటి? వారి శిష్యుడు ఈ సత్యానంద్ తిన్న ఇంటికే వాసాలు లెక్కపెట్టి మన ఇనప పెట్టె కొట్టేశాడు. ఇతడు నీ స్నేహితుడు సత్యం ఎలాగయ్యాడు?"

ఈసారి బోధపడక పోవడం విశ్వం వంతు. తనతో వచ్చిన వారితో "మీకు జరుగుతున్న అగౌరవానికి క్షమించండి. ఇక్కడి వ్యవహారం అంతా అయోమయంగా ఉన్నది" అని చెప్పి, "ఏమిటమ్మాయ్ ఈ గొడవ? నాకు కాస్త అర్థం అయినట్టు చెప్పు" అని విశ్వం నిర్మలను అడిగాడు.

నిర్మల టూకీగా సత్యానంద్ రావడం, అంతకు ముందే నిత్యానందస్వామిజీ రావడం, ఇన్నాళ్ళు ఎలాగ గడిచింది, ఈ రాత్రి తనకు నిద్రలో మెలకువ రావడం, పెద్ద గదిలో దొంగ చిన్న టార్చి లైటు వెలుతురుతో ఇనపపెట్టె తీస్తూండడం, తను చూచి కేకలు వెయ్యడం, సత్యం పట్టుబడడం వగైరా అన్నీ చెప్పింది.

"మరి నా వద్ద టార్చి లైటు లేదే" అన్నాడు సత్యం.

"ఇదేదో పెద్ద గొడవవే. ముందు ఆ మొదటి నిత్యానందస్వామి. వారెవ్వరో వారివద్దకు వెళ్దాం పదండి. అక్కడే ఉన్నది కీలకం. అన్ని సంగతులు తెలిసిపోతాయి" అన్నాడు విశ్వం.

మేడదిగి అందరూ నిత్యానందస్వామి వారి గదివద్దకు వెళ్ళారు. తలుపులు తెరిచే ఉన్నై. లైటు వెలిగించాడు. విశ్వం. నిత్యానందస్వామివారు లేరు. నేలమీద ఒక మాయగడ్డం, ఒక జత కాషాయ వస్త్రాల మాత్రం పడిఉన్నై.

"ఈ గడ్డం, ఈ కాషాయ వస్త్రాలు మనకు బహూకరించి పలాయనమంత్రం చిత్తగించినట్టుంది పీ స్వాములవారు" అన్నాడు విశ్వం.

"పచ్చి దొంగ, పారిపోయాడు. దొరికితే వాడి పని పట్టేద్దును" అంటూ పోలయ్య వచ్చాడు. అందరూ ప్రశ్నార్థకంగా చూచారు.

"నాకు మొదటినుండీ ఈ స్వామి అంటే అనుమానమే. అందుకే సత్యానందంబాబు 'నేను దొంగనుకాను, దొంగ పారిపోతున్నాడు' అనగానే నేను ఆయనను విడిచి తిన్నగా ఈ గదివద్దకు వచ్చాను. అప్పటి కప్పుడే వాడు వీధి తలుపులు తెరుచుకొని పారిపోతున్నాడు. నేను కొంత దూరం వెంట పరుగెత్తాను. కాని, లాభం లేకపోయింది" అన్నాడు పోలయ్య.

"ఇప్పటికి నిత్యానందస్వామిజీ ఎవరో మీకు రూఢి అయిందా? వెంటనే వారి క్షమాపణ కోరండి" అని తండ్రితో విశ్వం చెప్పాడు.

5

రామారావుగారు రెండు చేతులు జోడించి నిత్యానందస్వామిని క్షమాపణ వేడుకొన్నారు. స్వామిజీ వెంటనే "నాకు పరిస్థితి అంతా బోధపడింది. మీరేమీ బాధ పడకండి" అన్నారు.

"స్వామిజీ రేపు వస్తామని ఒకరోజుముందుగానే ఎలాగ రాగలిగారు?" అని కొడుకుని ప్రశ్నించాడు రామారావుగారు.

"వారు వ్రాసిన ప్రకారం ఇవ్వాళ మెయిలు లోనే వచ్చారు. నేను వారి దర్శనార్థం దివ్యజ్ఞాన సమాజానికి సాయంత్రం వెళ్ళాను. అప్పటికి వారెవరితోనో మాట్లాడుతున్నారు. ఆ తర్వాత నేను వారితో మాట్లాడాను. వారి రాక కోసం నేను వారం రోజుల నుండి అక్కడ నిరీక్షిస్తున్నానని చెప్పాను. "అయ్యో అలాగా ఐతే ఇప్పుడే మీ వూరు వెళ్ళిపోదాం పద" అన్నారు. అప్పటికి సరిగ్గా ఎక్స్‌ప్రెస్‌కు వేళ అయింది. వెంటనే బయల్దేరి వచ్చాం" అని విశ్వం చెప్పాడు.

"అంటే విశాఖ పట్టణంనుండి అర్థరాత్రి వస్తుందే—ఆ బండిలో వచ్చారన్నమాట" అన్నాడు పోలయ్య.

"అసలు ఈ దొంగవెధవ మనఇంట్లో ఎలాగ ప్రవేశించగలిగాడు ?" అని అడిగాడు విశ్వం.

పోలయ్య చెప్పడం ప్రారంభించాడు.

ఒకరోజు రామారావుగారు వీధిలోకి వెళ్ళే టప్పటికి ఈ మాయసన్యాసి వారి మేడవైపు పరిశీలించి చూస్తున్నాడు. పోలయ్య రామారావుగారి వెనకనే ఉన్నాడు.

"ఏం కావాలయ్యా ?"అని రామారావుగారు ఆ సన్యాసిని అడిగారు.

"సర్వం వదలిన సన్యాసులం— మాకేమి కావాలయ్యా" అని తిరిగి ప్రశ్నించాడు స్వామి. వాడి మాటలలో ఎంత తీవి, ఎంత గర్వం !

"అయితే మీ రిక్కడికి ఎందుకువచ్చారు ?" అని రామారావుగారు మర్యాదగా అడిగారు.

"నిన్ను తరింప చెయ్యడానికి" అన్నాడు సన్యాసి.

"తమరు ఎక్కడినుండి వచ్చారు ?" అని అడిగారు రామారావుగారు.

"మేము— హరిద్వారం నుంచి" అని ఒక్క క్షణం ఆలోచించి చెప్పాడు సన్యాసి.

వాడు 'హరిద్వారంనుంచి' అనడం వాడిరొట్టె నేతిలోపడింది. వెంటనే రామారావుగారు "తమరు నిత్యానందులా ?" అని అడిగారు.

"అవును. మేము నిత్యమూ మీరు చెప్పినట్టు ఆనందులమే" అన్నాడు వాడు.

ఇక చెప్పేదేముంది ? "దయచెయ్యండి స్వామి" అని రామారావుగారు అతి మర్యాదగా వాడిని ఇంట్లో ప్రవేశపెట్టారు. చావిట్లో కుర్చీపైన వాడిని

ఒక చిన్న ఊళ్ళో జబ్బుపడ్డ పెద్దమనిషి అక్కడ డాక్టర్ని కన్సల్ట్ చేశాడు.

"ఒక వారం వరకూ ఈ ఊళ్ళోనే ఉండి, పళ్లు తప్ప వేరేమీ తినరా" దన్నాడు డాక్టరుగారు.

"గుణమిస్తుందంటారా?" అని అడిగాడు పె. మ.

"మీకు గుణం ఇచ్చినా ఇవ్వక పోయినా, ఈ ఊళ్లో మా తమ్ముడి పళ్ళషాపుకి మంచిదే" అన్నాడు డాక్టరుగారు.

కె. ఎ. ఎస్.

కూర్చుండబెట్టి "తమరు పదవతేదీకి వస్తామని ఉత్తరం వ్రాసి ఇంతముందుగా వచ్చేస్తే తమరని మాకు ఎలాగ తెలుస్తుంది? మా అపచారాన్ని మన్నించండి" అని రామారావుగారు అన్నారు.

"ప్రోగ్రాముల ప్రకారం రావడానికి మేమేమీ మినిస్టర్లం కామే ! ముందుగా ఎందుకువచ్చామో ముందు ముందు మీకే తెలుస్తుంది" అన్నాడు సన్యాసి.

"అంటే ఇదే అర్థం కాబోలు వాడిధైర్యం మండా !" అని ముగించాడు పోలయ్య.

"నాకు ఇరవైనాల్గు ఘంటలూ నిత్యానంద స్వామిజీవారి ధ్యాసే. ఇదివర కెన్నడూ వారిని లేదుకదూ, గడ్డాలూ మీసాలూ ఉంటాయను కొన్నాను. సరే ఏదో మోసపోయాను. శిక్షకూడా అనుభవించాను. ఇక నా సందేహాలన్నీ తీర్చండి. ఈ సత్యానంద్ నీ రూముమేటు సత్యనారాయణ అంటున్నావే. ఇతడికీ ఈదొంగకీ ఏమిటి సంబంధం ?" అని రామారావుగారు అడిగారు.

"దాని గురించే ఇంతసేపూ ఆలోచిస్తున్నాను. నాన్నగారు! ఈ సత్యంగారిని ఈ దొంగసన్యాసి ఎరగనే ఎరగడు. ఇక్కడకు వచ్చాకే వీళ్ళు ఒకరి నొకరు ప్రథమంగా చూడడం అని నా అభిప్రాయం" అన్నది నిర్మల.

"అలాగైతే ఈ సత్యంగారు తన శిష్యుడని బొంకవలసిన అవసరం వాడికి ఏమిటి కలిగింది ?" అన్నారు రామారావుగారు.

"సత్యంగారు సత్యానంద్‌గా మన ఇంట్లో ప్రవేశించినప్పుడు మీరు పోలీసులనిపిల్చి ఆయనని అప్పగిస్తామన్నారుకదూ. ఒక ధ్యానంచేస్తూ వాడు అంతా విన్నాడు. పోలీసులు ఇక్కడికి రావడం అంటే వాడి భయం వాడిది. వీరిని తన శిష్యుడని ఒప్పుకొంటే ఆ ప్రమాదం తప్పుతుందని చిన్ననాటకం ఆడాడు. వీరెవ్వరో, ఎందుకి మారువేషంతో ప్రవేశించారో వివరాలన్నీ ఆ తర్వాత వాడు వీరిని అడిగి తెలుసుకొని ఉండాలి" అన్నది నిర్మల సత్యంవైపు చూస్తూ.

నిజమే అన్నట్టు తలవూపాడు సత్యం.

"అంటే వీరు నిజంగా నిత్యానందస్వామిజీ శిష్యులే అయివుంటే ఆ మాయ సన్యాసి సంగతి అప్పుడే బయల్పడి ఉండునన్నమాట. సరే బాగుంది. కాని ఇంతకీ ఈ సత్యం మన ఇంటికి ఇంత ప్రచ్ఛన్నంగా రావలసిన అవసరం ఏమిటి ?" అన్నారు రామారావు గారు.

"అది మాత్రం నాకు బోధపడలేదు" అన్నది నిర్మల.

"వీడికి మనస్సులో ఒకబాధ ఉన్నది. తను పెళ్ళి చేసుకోబోయే అమ్మాయిని— తను కాబోయే భర్త అని ఆమెకు తెలియనివ్వకుండా— దగ్గరనుండి కొంతకాలం ఆమె నడత గమనించాలట. అన్ని విధాలా తనకు నచ్చితే అప్పుడు చేసుకొంటాడట. అందుకే వేషంలోవచ్చి ఉంటాడు" అని చెప్పాడు విశ్వం.

నిర్మల మొహం ఎర్రబారింది.

"నీ వాలకం చూస్తే ఈ రాత్రి ప్రయాణం పెట్టుకొన్నట్టు కనబడుతోంది. ఎక్కడికి బయల్దేరావ్ సత్యానంద్ — సత్యం ?" అని ప్రశ్నించారు రామారావుగారు.

విశ్వం వైపు తల ఎత్తిచూచి "ఈ రాత్రి నీవద్దకే బయల్దేరబోయాను. నన్ను ఇదివరకు చూడనట్టు ఈ ఇంట్లో నిన్ను ప్రవర్తించమని చెప్పడానికి" అన్నాడు సత్యం.

"నేను పదవతేదీని ఇక్కడికి వస్తానని నీకు మొదటినుండీ తెలుసును. ఎందుకైనా మంచిదిదని రెండురోజులుముందే నువ్వు రావడంగాని కనీసం ఒక ఉత్తరం వ్రాయడంగాని చెయ్యలేక పోయావా? అన్నాడు విశ్వం.

"నిర్మలను చూచాక ప్రపంచమే మరచి పోయాను. ఆఖరి క్షణంలో నీ సంగతి జ్ఞాపకం వచ్చింది." అన్నాడు సత్యం.

"మా నిర్మల అంటే ఈ సత్యంగారికి బాగానే ఇష్టం కలిగినట్టుంది. పాపం ఇన్ని బాధలుకూడా పడ్డాడు. మరి ఇతడంటే మా అమ్మాయికి ఇష్టమేనా ?" అని నవ్వుతూ నిత్యానంద స్వామిజీ రామారావుగార్ని అడిగారు.

"ఏమమ్మా ఏమంటావ్ !" అని రామారావుగారు కూతుర్ని అడిగారు.

"ఛీ! ఛీ! పచ్చి అబద్ధాలమనిషి! నాకు ఇష్టం లేదు." అన్నది నిర్మల. ★

తామరకొలను

12 వ పేజీ తరువాయి

"మీ రిలా మాట్లాడితే ఏం చెప్పాలో తెలియటంలేదు."

"అకస్మాత్‌గా నేను చనిపోతే ఎవ్వరూ బెంగ పెట్టుకోకండి" అతి సహజంగా అంది కాంత.

"ఛా, అదేం మాటలాడితే ?"

"ఏమిటో అలా అనిపిస్తోంది. చెప్పాను."

"మీ కేమయిందని, చావటానికి ? ఇక్కడి కొచ్చాక మూడువంతులు నయమయింది."

రమేశుడి భరోసా చూసి చిరునవ్వు నవ్వింది కాంత.

"మృత్యు నిరీక్షణలో ఉన్నాను నేను" అంది మెల్లిగా.

"మీకు భ్రమ; అంతే."

"లేదు రమేశ్! నాకు దాని అడుగుల చప్పుడు వినిపిస్తోంది. రోజురోజుకు క్రుంగిపోతున్నట్లు, మునిగిపోతున్నట్లు అనిపిస్తోంది. నేను చనిపోతే మీ అన్నయ్యను మరో పెళ్లి చేసుకోమను. నువ్వు..."

"నేను వెళ్లిపోతున్నాను" అంటూ కుర్చీని వెనక్కు తోసేసి అగ్నిపర్వతంలా నిప్పులు కురిపిస్తూ, గాలిదుమారంలా బయటికి వెళ్లిపోయాడు.

మర్నాడు రమేశ్ హాస్పిటల్‌కు రానేలేదు. భర్త, అత్తగారు వచ్చినప్పుడు కాంత:

"రమేశుడిని ఓ మారు పంపండి" అని చెప్పింది.

సుశీలమ్మగారు ఆశ్చర్యంతో:

"ఈ రోజు రానేలేదా" అన్నారు.

"లేదు."

"మీరేమైనా దెబ్బలాడుకున్నారా ?" కృష్ణమూర్తి అడిగాడు.

"దెబ్బలాటాలేదు; ఏమీలేదు."

"వాడేమన్నా దురుసుగా మాట్లాడితే పట్టించుకోకు" అని కృష్ణమూర్తి భార్యను ఓదార్చాడు.

"రమేశ్ రేపు రాకపోతే, నేను మందు తాగను. అలాగని అతనితో చెప్పండి" అని భర్తతో చెప్పింది కాంత.

"నేను చెప్తానులే. కాని, వాడు రాకపోతే మేము బలవంతంగా పంపటానికి వీలుపడుతుందా ? మందు తాగనని మాత్రం పట్టుపట్టకేం" అన్నాడు కృష్ణమూర్తి.

"అతడు రాకపోయినప్పుడుకదా; మీరు నా మాట చెప్పండి. తప్పక వస్తాడు" అంది కాంత ఆత్మ విశ్వాసంతో.

ఆమాటే నిజమయింది. మరునాడు రమేశ్ ధుమధుమలాడుతూ వార్డులోకి అడుగుపెట్టాడు.

"నిన్న రాలేదేం ?"

"ఇలా బెదిరించి నన్ను రప్పించుకోవటంవల్ల మీకు కలిగిన లాభం ఏమిటో అడగొచ్చా ?"

కాంత నవ్వింది: "లాభమా ! నువ్వు ఇక్కడికి రావటమే నాకు పెద్ద లాభం."

"మీరు పిచ్చిపిచ్చిగా వాగుతూండండి. నేనేమో వింటూ కూర్చుంటాను. నే నేం రాతిబొమ్మ ననుకున్నారా ? మీ మాటల ప్రవాహానికి రాతిబొమ్మ కూడా కొట్టుకుపోతుంది తెలుసా ?"

"రమేశ్! నా కేమనిపిస్తుందో చెప్పనా ? ప్రతి మనిషీ ఓ రాతిబొమ్మే. రాతిబొమ్మలు ఊపిరి

మే 3 నుండి

వి. శాంతారాం ప్రొడక్షన్స్ వారి

సెహరా



విజయ రిలీజ్

VANAJA

పీల్చవు. మనం ఊపిరి పీలుస్తాం. అంతే తేడా వాటికీ మనకూ !"

రమేశ్ రెచ్చిపోయి: "మనుషుల్ని రాతిబొమ్మలతో పోల్చటం చాలా అన్యాయం వదినా! మనకు హృదయముందన్న విషయం మరిచిపోతున్నారు" అన్నాడు.

"హృదయమంటే ఏమిటో డాక్టరవబోతున్న మీకే నాకన్నా బాగా తెలిసిఉండాలి."

"మనకు అనుభవాలంటూ ఉండవా ? సంతోషమయితే సంతోషిస్తాం; దుఃఖం కలిగితే ఏడుస్తాం. మనం అన్నిటినీ అనుభవిస్తాం; అవునా కాదా ? మనుషులను రాతితో పోల్చే మీ మాటలను వెనక్కు తీసుకోండి వదినా!"

రమేశుడి ఉద్రేకాన్ని చూసి శాంత నవ్వింది.

"మాటల ప్రవాహం అన్నావుగా. అదే తీసుకో. రాతిబొమ్మ కూడా ప్రవాహంతో పడితే, తడిసిపోతుంది. గాలికి, ఎండకు తగిలి క్రమంగా అరిపోతుంది; అలాగే మానవుల మనస్సుకూడా అంటున్నా. సుఖ— దుఃఖాలు ఎంతసేపుంటాయి. కాల ప్రవాహంతో అన్ని గాయాలూ మానిపోతాయి."

రమేశ్ వ్యంగ్యంగా:

"సరే; ఇంత వేదాంతం చెపుతున్నారే — ఈ మాటకు సరిగ్గా జవాబు చెప్పండి చూద్దాం. వన్నెందుకింత పట్టించుకుంటున్నారు ? చెప్పండి మరి" అన్నాడు. ఈ దెబ్బతో వదినను ఓడించాననుకున్నాడు రమేశ్.

శాంత వాడిపోయిన మొహంలోకి చిరునవ్వు తొంగిచూసింది.

"దానికీ కారణముంది. అందులోనూ స్వార్థమే ఉంది."

"స్వార్థమా?"

"అవును. నాకో బిడ్డ పుట్టిఉంటే, నీవైపు కన్నెత్తికూడా చూసేదాన్ని కాదేమో. మనసులో మమత పేరుకున్నప్పుడు దానిని ప్రవహింపచెయ్యకపోతే భరించలేం. ఆ బరువు దింపుకోవటం స్వార్థం కాదా?"

శాంత నవ్వుతూ మాట్లాడినా, ఆమె కంఠం క్షీణంగా ధ్వనిస్తోంది.

"ఇహ మాట్లాడకండి వదినా! మీకు ఆయాసమవుతుంది."

"కళ్లున్నంతవరకూ చూపు; నాలికున్నంతవరకూ మాట."

"మీరు ఇలా మాట్లాడితే నే నసలు రానే రాను. నేను రావాలనుంటే, మీరు ఇలా మాట్లాడటం మానెయ్యాలి."

"లేదులేరా. ఇహ ఇలా మాట్లాడనులే" అని భరోసా ఇచ్చింది శాంత.

ఏ దుర్ముహూర్తంలో 'కళ్లున్నంతవరకూ చూపు, నాలికున్నంతవరకూ మాట' అని శాంత అన్నదో కాని, ఆ మాటే నిజమయింది.

రాత్రి పదిగంటల ప్రాంతంలో డాక్టరు ఆఖరి రౌండుకు వచ్చినప్పుడు శాంతవైపు చూసి:

"ఎలా ఉన్నారు ?" అని అడిగారు.

శాంత మాట్లాడలేదు. ఊరికే కళ్లప్పగించి డాక్టర్ని చూసింది. ఆమె కనురెప్పలు మూతపడగానే రెండు కన్నీటి బిందువులు ఆమె చెక్కిళ్లమీదుగా

తామరకొలను

జారిపోయాయి. ఆమె పెదిమలు చలించాయి. కాని మాట బయటికి రాలేదు.

డాక్టరు దగ్గరగా వచ్చి ఆమె దుర్బల హస్తాన్ని తన చేతిలోకి తీసుకుని "ఎలా ఉన్నారు ?" అన్నారు.

శాంత మాట్లాడలేదు. కన్నీళ్ళు ముత్యాలలా ఆమె చెక్కిళ్ళమీద ప్రవహించసాగాయి.

"మాట్లాడలేరా ?"

శాంత తల అడ్డంగా తిప్పింది. డాక్టరు, నర్సు వైపుకు తిరిగి "ఎప్పటినుండి ఇలా అయింది" అని అడిగారు.

"సాయంకాలం బాగానే మాట్లాడారు. బహుశా వినిమిది గంటల తరువాతనే ఇలా అయుండాలి" అంది నర్సు.

డాక్టరు మళ్ళీ శాంతను మాట్లాడించటానికి ప్రయత్నించారు. కళ్ళనుండి ప్రవహించే కన్నీరే లేకపోయినట్టయితే ఆమెను చెక్కబొమ్మ అని తేలిగ్గా చెప్పవచ్చును. ఆఖరికి డాక్టరుగారు తమ ప్రయత్నంలో విఫలులై వెళ్ళిపోయారు.

మరునాడు ఉదయం కాఫీ తెచ్చిన కృష్ణమూర్తికి ఈ వార్త పిడుగులా తగిలింది. కాఫీ గ్లాసులోకి పోసి "తాగు" అన్నాడు.

శాంత మాట్లాడలేదు.

"నేనే తాగిస్తాను" అంటూ కృష్ణమూర్తి కొద్దికొద్దిగా కాఫీ తాగించాడు.

"ఎలా ఉంది నీకు ? ఊరికే ఏడవకు శాంతా! నీకు తొందర్లోనే నయమవుతుంది" అంటూ ఆమె కన్నీళ్లను తుడిచాడు కృష్ణమూర్తి.

శాంత పెదవులు కదిలించాయి. కన్నీటి ప్రవాహం కట్టలు తెంచుకుంది.

"ఆమె మాట్లాడలేకపోతున్నారు" అని చెప్పారు పక్కమంచంమీదున్నావిడ.

"ఆఁ."

"నిన్నరాత్రినుండి ఇలాగే ఉంది. అప్పటినుండి ఏడుస్తూనే ఉన్నారు."

"శాంతా! ఏమయిందో చెప్పవూ ? గొంతు నొప్పిగా ఉందా...." గబాగబా మెడికల్ కాలేజికి పరిగెత్తాడు కృష్ణమూర్తి.

కనిపించిన విద్యార్థిని అడిగాడు: "ఫైనల్ ఇయర్‌లోని రమేశ్ ఎక్కడుంటారో తెలుసా ?"

"తెలీదు."

ఇంకా కొంతమందిని అడిగాక కాని, రమేశ్ ఉండే చోట కనుక్కోలేకపోయాడు కృష్ణమూర్తి. ఆఖరికి రమేశ్ కృష్ణరాజేంద్ర హాస్పిటల్‌కు వెళ్లాడని తెలిసింది. కృష్ణమూర్తి తమ్ముడిని వెతుక్కుంటూ పరుగుతీశాడు.

జనరల్ వారులో రోగి జబ్బు గురించిన చార్టు చూస్తూ నిల్చున్నాడు రమేశ్. రోగితో పరిహాసంగా మాట్లాడుతూ ఉండటంవల్ల అతడిమొహంమీద నవ్వు వెలుగుతోంది.

కృష్ణమూర్తి వార్డులోకి పరిగెత్తుకుంటూవచ్చి, "రమేశ్! తొందరగా రా" అన్నాడు.

అన్నయ్యా—మొహం చూసి రమేశుడి కాళ్ళూ, చేతులూ ఆడలేదు.

"ఏమయిందన్నయ్యా ?" అనే రమేశుడి కంఠంలోని ఆర్ద్రతను గమనించి కృష్ణమూర్తి ధైర్యం తెచ్చుకున్నాడు.

"ఏమో తెలీదు గాని, శాంతకు రాత్రినుండి మాట్లాడటానికి చేతకావటం లేదట. ఊరికే ఏడుస్తోంది. నువ్వోసారి వచ్చి పలకరించి చూడు" అన్నాడు కృష్ణమూర్తి.

రమేశ్ వెంటనే అన్నయ్యతో కలిసి హాస్పిటల్‌కు వెళ్ళాడు.

అంతకుముందురోజు శాంత అనిన "నాలికున్నంత వరకూ మాట" అనే వాక్యం అతడి చెవుల్లో గింగురుమంటోంది.

రమేశుడిని చూడగానే శాంత దుఃఖం మరింత ఎక్కువయింది.

"వదినా! మీకు ఏమవుతోంది చెప్పండి. నాతో కూడా మాట్లాడరా మీరు? మామీద కోపం కాదు కదా?" అంటూ ఎన్నో విధాలుగా పలకరించాడు రమేశ్.

వాటి కన్నిటికీ ఒక్కటే జవాబు—కన్నీరు.

రమేశ్, ఆస్పత్రి ప్రధాన వైద్యులను చూడటానికి వెళ్ళాడు. ఆమె లేబర్—వార్డులో ఉందని తెలిసి, బయట బెంచిమీద కూర్చున్నాడు. తను లోపలికి వెళ్ళటానికి వీల్లేదు. బయటనే కూర్చుని నిమిష నిమిషానికి తలుపు వైపుకే చూస్తూ, ముళ్ళమీద కూర్చున్నవాడిలా మహా ఆరాటపడిపోతున్నాడు.

ఆఖరికి బయటకు వచ్చిన నర్సును అడిగాడు: "డాక్టరుగారు ఏం చేస్తున్నారు?"

"ఫోర్సెప్స్ కేసు అటెండ్ చేస్తున్నారు" అని చెప్పి, చకచకా వెళ్ళిపోయింది నర్సు.

లోపలనుండి వినబడుతున్న మూలుగు, ఏడుపు, అరుపులు వింటూ, బయట కూర్చున్నాడు రమేశ్.

ఈవిధంగా లేబర్—వార్డుముందు కాచుకూర్చునేరోజుకోసం ఎన్నేళ్ళు ఎదురుచూశాడు తను!

ఆఖరికి ఆరోజు రానేలేదు.

ఒక్కసారి—పెళ్ళయిన పదేళ్ళ తరువాత, శాంత తల్లి కాబోయే సూచనలు కనబడినప్పుడు ఇంట్లో అందరూ సంతోషంతో పొంగిపోయారు.

అంతవరకూ ఇంట్లో అందరికీ "బిడ్డ" అయిన రమేశుడికి అప్పటినుండే తను పెద్దవాడన్న భావం కలుగసాగింది.

కాని, రెండు నెలలకే తాము కన్న కలలన్నీ వల్లలయినపుడు ఇంట్లోనివారికి కలిగిన నిరాశమాత్రం ఎంతటిది!

ఆరోజు రమేశ్ శాంతను చూడటానికి వెళ్ళినపుడు, ఆమెను అప్పుడే వార్డులోకి తెచ్చి పడుకోబెట్టారు.

తెల్లటి పక్కమీద అంతకన్నా తెల్లగా పాలిపోయిన శాంతను చూసినపుడు రమేశుడి హృదయం దుఃఖంతోనూ, జాలితోనూ నిండిపోయింది. అసలే బాధ పడుతున్న ఆమెను మరింత బాధపెట్టడం ఇష్టంలేక నవ్వుతూనే పలకరించాడు.

"ఎలా ఉన్నారు వదినా?"

"కులాసాగానే ఉన్నాను."

"ఇప్పటినుండి ఆరోగ్యం బాగా చూసుకోండి. ఇంకోసారు ఇలా కాకుండా......"

ఆ మాట విని శాంత వెక్కి వెక్కి ఏడ్చింది.

రమేశుడు కోపంగా, "వదినా! మీకు చాలా దురాశ" అన్నాడు.

"ఏం?"

"నాకన్నా మంచికొడుకు కావాలనుకోవటం దురాశ కాదా ఏం? నాలో మీకేం లోటు కనిపించింది చెప్పండి. చూడటానికి అందంగా లేనా? చదువు

లేదా? మంచివాడని కానా? చెప్పండి. మీ రిలా ఏడిస్తే నామీద ఒట్టే."

ఆ మాటలు విని, అంత ఏడుపు—మధ్యలోనూ చిరునవ్వు నవ్వింది.

"మువ్వాక బంగారు కొండవి" అంది.

"ఏడవవని మాటివ్వండి మరి నాకు"

"ఏడవనులేరా బాబూ."

"ఏడవటానికి మీకేముయిందేమిటి? మీ ప్రేమను మాకంతా పంచిపెట్టండి. దానికి మీ బిడ్డే కావాలని లేదు."

రమేశుడి మాటలతో తేరుకుంది శాంత.

కాని ఇప్పుడో?

మళ్ళీ తేరుకోగలదా? ఎందుకో రమేశుడికి అను మానం వేసింది.

లోపలనుండి పసిబిడ్డ ఏడుపు విని, తన ఆలో చనలనుండి బయటపడి తలుపువైపుకు చూశాడు.

డాక్టర్ బయటకు రాగానే, రమేశ్:

"డాక్టర్! వదినకు మాటపడిపోయింది. మీరో మారు వచ్చి చూడండి" అన్నాడు.

డాక్టర్, శాంతను మళ్ళీ ఆమూలాగ్రంగా పరీక్షించారు. ఆమె బయటికి వెళ్ళగానే, తనూ ఆమెను అనుసరించి వెళ్ళాడు. ఆమె మొహంలో నిరాశ స్పష్టంగా కనిపిస్తోంది.

"ఆశ లేదా డాక్టర్" అన్నాడు రమేశ్ ఆదు ర్దాతో.

"నాకూ కొంచెం అనుమానంగానే ఉంది. ఇప్పుడే ఏమీ చెప్పలేను. వెన్నెముకలో నీరు చేరింది. దాన్ని తీసెయ్యాలి. ఆమె అదృష్టమే ఆమెను కాపాడాలి" అని నిట్టూర్చి, గబగబా అక్కడినుండి వెళ్ళిపోయారు.

తన కళ్ళముందు ప్రపంచమంతా గిర్రున తిరిగినట్టనిపించింది రమేశుడికి. అలాగే గోడ నానుకుని నిల్చున్నాడు. ఒక్క నిమిషం డాక్టరు గారు చెప్పిన విషయాన్ని అర్థం చేసుకుని జీర్ణించు కోవడానికి ప్రయత్నించాడు. తరువాత మెల్లిగా తేరుకుని, లేని నవ్వు మొహంమీదికి తెచ్చుకుని, రంగ స్థలం మీదకువెళ్ళే నటునిలా శాంత దగ్గరకు వచ్చాడు.

శాంత—మంచం—పక్కనున్న కుర్చీమీద కూర్చున్న కృష్ణమూర్తి మౌనంగా తమ్ముడివైపు చూశాడు. రమేశ్ వదినక్కూడా వినిపించేలా:

"బలహీనతవల్ల ఇలా అయిందిట. కంగారు పడక్కర్లేదు. నయమవుతుందన్నారు" అన్నాడు.

ఆ మాటలు విని, శాంత విషాదంగా నవ్వింది.

కృష్ణమూర్తి ఆఫీసుకు టైమయిపోతోం దని లేచాడు.

"నేను వెళ్ళనా శాంతా?"

శాంత తలూపింది.

"మళ్ళీ సాయంకాలం వస్తాను" అంటూ వెళ్ళిపోయాడు కృష్ణమూర్తి.

రమేశ్ శాంతను పలకరించటానికి పలు విధాల ప్రయత్నించి విఫలు డయ్యాడు.

"ఆడవాళ్ళు ఎక్కువగా మాట్లాడటం మంచిది కాద"ని ఏ పిష గడియలో అన్నాడో తను?

ఒక్క నిమిషం కూడా మాట్లాడకుండ ఉం డ లేని మాటకారి వదిన ఇప్పుడు మాట్లాడకుండా ఎలా ఉందో? ఆమె హృదయంలో ఎంతటి కల్లోలం బయల్దేరిందో ఎవరికి తెలుసు? ఎవరితో మాట్లా

[illegible]

తామరకొలను

గలుగుతుందని ఆశ పెట్టుకున్నాడే తను! తనతో ఇహ వదిన మాట్లాడదా?

అతడి కళ్ళలో నీళ్ళు తిరుగుతున్నాయి. గద్గద కంఠస్వరంతో, "వదినా! మా కింత కఠినశిక్ష విధించ కండి. మే మెవ్వరం ఏ తప్పూ చేయలేదు" అంటూ అక్కడినుండి వెళ్ళిపోయాడు.

పదిహేనురోజులు తనలోని బాధను ఎవరి తోనూ చెప్పుకోలేక మూగబాధ అనుభవించింది శాంత. తనను చూడటానికి వచ్చిన వారిని కను రెప్ప వేయకుండా దీనంగా చూసేది. వాళ్ళ సాంత్వన వచనాలు వినగానే ఆమె కళ్ళనుండి అశ్రు ప్రవాహం ప్రవహించేది. వాళ్ళు ఇక వెళ్ళిపోవాలని బయలు దేరగానే, తన దుర్బల హస్తాన్ని చాచి, వాళ్ళ చేతిని పట్టుకునేది.

కృష్ణమూర్తి, రమేశులకు ఆమె చేతి—పట్టు నుండి విడిపించుకుని బయట పడటం అతి ప్రయా సగా ఉండేది.

పదిహేను రోజుల తరువాత ఆమె దృష్టి శూన్యమయిపోయింది. ఇంతవరకూ బయట ప్రపంచం, మనుష్యులను గుర్తించే జ్ఞానం ఉండే దామెకు. కాని, ఇప్పు డామె దృష్టి దిగంతాని కావల దాక్కున్న కాలదూతకోసం చూస్తున్నట్టుండేది.

ఈ మధ్య మద్రాసు బీచిలో ఒక చిన్న పిల్లవాడిని కలిశాను. నాలుగైదు సంవత్సరాలుంటా యేమో; ఏం చదువుతున్నావని అడగ్గా, "పిచ్చిక గూళ్ళు కట్ట డంలో స్పెషలయిస్ చేస్తున్నా" నన్నాడు.

ఎం. వి. ఎ.

ఆమె కళ్ళో?

పట్టే గాజు; సూర్యరశ్మికూడా మెరవని గాజు.

ఆమె ఇప్పుడు జీవచ్ఛవం. ఎవరైనా తనను చూడవస్తే, సంతోషంలేదు. రాకపోతే దుఃఖమూ లేదు. సుఖ దుఃఖాలు, ఆకలి దప్పులు—వీటన్నిటి నుండి దూరమయిపోయింది.

చూడవచ్చినవాళ్ళు ఎన్నో విధాలుగా ఆమె గుణగణాలను పొగుడుతూ, కళ్ళనీరు పెట్టుకునే వారు.

శిలాప్రతిమ ముందు తల పగలకొట్టుకున్నట్టే వాళ్ళ కన్నీరు, దుఃఖం శాంతను తాకేదికాదు.

కృశించిన ఆమె చేతివేళ్ళు మాత్రం అప్పుడప్పుడు ఐదను విప్పుతూ, అల్లుతూ ఉండేవి. తన పొదురు, ఈ—వీటని చేతితో నిమురుకుంటూ ఉండేది. అప్పుడప్పుడు పక్కనేఉన్న పేము కుర్చీమీద వేళ్ళతో కొట్టి శబ్దంచేసి, తనలో తానే నవ్వుకుంటూ ఉండేది.

ఒక విధమైన అపూర్వమైన ప్రశాంతి ఆమె మొహాన్ని ఆవరించింది.

కృష్ణమూర్తి, రమేశులకు [illegible] ఉంది.

ఆఖరికి డాక్టరుగారు శాంత—జబ్బుకు "మెనిం జైటిస్" అని పేరు పెట్టారు.

"ఆశేమీ లేదా డాక్టర్" అని రమేశుడు అడిగి నపుడు డాక్టర్ బదులేమీ చెప్పకుండా విషాదంగా నవ్వి, తల అడ్డంగా తిప్పి వెళ్ళిపోయారు.

శాంత — మంచం — పక్కనే అటూ, ఇటూ కుర్చీలు వేసుకుని కూర్చునేవారు కృష్ణమూర్తి, రమేశ్.

చేపట్టిన భర్తని, ఇన్నేళ్ళుగా తనను ప్రేమతో ఆదరించిన మరిదిని గుర్తించే శక్తిని కోల్పో యింది శాంత.

జీవితంమీదనున్న వ్యామోహమే ఆమె నింత వరకూ జీవించేట్టు చేసింది.

తనకు ఆకలిగా ఉందన్న విషయం కూడా ఆమెకు తెలిసేదికాదు. సుశీలమ్మగారే టైంప్రకారం ఆహారం ఇచ్చేవారు.

ఆమెకు చావటం అంటే ఇష్టం లేదేమో?

మృత్యువుతో పోరాడి పోరాడి అలసిపోయింది శాంత.

ఆరోజు పున్నమి. ఆ రాత్రి డాక్టరుగారు శాంతను పరీక్షించి, "ఈ రాత్రి గడవటం కష్టం. మీ రిక్కడే ఉండేటట్టయితే ఉండవచ్చు" అని చెప్పారు.

కూతురి అంతిమయాత్ర చూడటానికి శాంత—తలిదండ్రులు కూడా వచ్చారు.

స్పెషల్ వార్డు కనుక శాంత బంధువర్గమంతా సంకోచం లేకుండా రోదించింది.

వైద్యుల చికిత్సలన్నీ విఫలమయ్యాయి.

ఆరోజు పూర్ణిమ. కాని, శాంత ఆత్మీయుల కది అమావాస్య.

రాత్రి పది గంటల ప్రాంతంలో శాంత తన ఆత్మీయుల నందరినీ దుఃఖసముద్రంలో ముంచి తెలియని లోకానికి పయనమైపోయింది.

అప్పుడప్పుడూ అవ్యక్త వేదనతో ముకుళించు కుని పోయే ఆమె మొహం ఇపుడు ప్రశాంతంగా ఉంది.

ఆమె హృదయంలో ఎన్ని ఆశలు—ఆకాంక్షలు ఉండేవో—అన్నీ అనంత వాయువులో లీనమైపోయా యి.

"పునిస్త్రీ చావు; పుణ్యం చేసుకుంది" అంది ఆ భాగ్యంలేని ఓ స్త్రీ.

"జీవితంలో ఏమీ అనుభవించకుండానే వెళ్ళి పోయే పునిస్త్రీ చావు ఎలాంటిది!"

కృష్ణమూర్తి హృదయం విదీర్ణమయింది.

సుమారు నెలరోజులుగా హాస్పిటల్‌కూ, ఇంటికీ ఆదుర్దాగా తిరుగుతున్న అందర్నీ ఒక్కసారిగా నిర్లి ప్తత ఆవరించింది.

మరుగుతున్న నీళ్ళను దింపగానే చల్లారిపోయి నట్టు, వాళ్ళ మనసుల్లో మరుగుతున్న ఆత్రుత, ఆవే దన కూడా ఒక్కసారిగా తప్పగా చల్లారిపోయాయి.

అన్నమానం ఇంట్లో వాళ్ళందరికీ "శాంత ఎలా ఉందో" అనే బెంగే ఉండేది.

కాలేజిలో పాఠం వింటూండగా రమేశుడికి 'వదిన ఎలా ఉన్నారో' అనిపించగానే, ఏదో కారణం కల్పించుకుని బయటకు వెళ్ళేవాడు.

కాని, ఇపుడు అందరి హృదయాలనూ శ్మశాన మౌనం ఆవరించింది. [సశేషం]

రు. 1395,528 లు నష్టం వచ్చింది.

ఇంకా ఈసంఘం నివేదికలో పేర్కొన్నట్లు 'ఇండియన్ ఆయిల్ కంపెనీకి పరిపాలనలోను, పంపిణీ లోను అంత డబ్బు ఖర్చుపెట్టగలిగి, దాని తయారీలో ప్రభుత్వం నిర్ణయించిన ధరకు అమ్మటం జరిగితే, హెచ్ ఎస్ డి. మీద ఒక కిలో లీటరుకు 56 న. పై చొప్పున, మంచి తరగతి కిరసనాయిల పయిన కిలో లీటరుకు 17


న్యూఢిల్లీ లేఖ

7-వ పేజీతరువాయి

రూపాయలు లాభం వస్తుందని, సాక్ష్యంలో వెల్లడయింది. ఈ పద్ధతిలో నూనె సంస్థకు 1961 – 62 సంవత్సరం నాటికి తన లావాదేవీలలో రు. 29 53 లక్షల లాభం వచ్చిఉండాలి. లాభానికి బదులుగా ఈ కాలంలో రు. 17 లక్షల నష్టం వచ్చిందంటే, ఎంతో ఆశ్చర్యం కలుగుతున్నది.

నూనె పంపిణీ చేసే ఒక సంస్థకు ఎలాంటి పరిస్థితులలోనూ అంత భారీ నష్టం రావటం ఏమాత్రం సమర్థనీయం కాదని ఈ సంఘం అభిప్రాయ పడుతున్నది."

"వివిధ ప్రభుత్వ నిర్వాహక వ్యవస్థల అవసరాలను ఆదుకునేందుకుగాను, లోగడ ఈ సంస్థ చేసి



ప్రయత్నాలు అంత ఫలవంతంగా లేవని ఈ సంఘం అభిప్రాయపడుతున్నది. ప్రభుత్వ రంగంలోని అన్ని సంస్థలకు పెట్రోలియం సంబంధమైన వస్తువులు ఎన్ని కావాలో, అభివృద్ధికరంగా అవసరాలను ఆదుకునేందుకు ఎంత ఉత్పత్తి లక్ష్యంగా ఉండాలో, ఒక వివరమైన పథకం లేకుండా ఈ సంస్థ వేస్తున్న భవిష్యత్ప్రణాళికలు కూడా అంత ఆశాజనకంగా లేవని చెప్పేందుకు ఈ సంఘం విచారిస్తోంది" అని పేర్కొన్నారు.

హిందూస్థాన్ సంస్థతో ఇండియన్ ఆయిల్ కంపెనీ చేసుకున్న ఒప్పందాన్ని ఈ అంచనాల సంఘం తీవ్రంగా విమర్శించింది.

కాంగ్రెసుపార్టీలో పేరు గడించిన ఒక పార్లమెంటు సభ్యుడు అధ్యక్షుడుగా పార్లమెంటు నియమించిన ఒక సంఘం నివేదిక ఇది! నూనె మంత్రిత్వశాఖకు కావలసిన పద్దులపై చర్చ జరిగినప్పుడు ఈ అంచనాల సంఘం నివేదికను గురించి ప్రస్తావన కూడా రాలేదు. నూనె శుద్ధి, పంపిణీ శాఖలను కలిపి వేయాలనే ఉద్దేశ్యాన్ని వెల్లడించిన వాళ్లెవరైనా ఉంటే, వాళ్లు ఆ మంత్రిత్వశాఖ ఉద్యోగులు మాత్రమే! తమ శాఖమీద వచ్చిన విమర్శల నెదుర్కొని సరైన సమాధానం చెప్పటానికి బదులుగా, నూనె శాఖ మంత్రి "సామ్యవాద మనేది మన చావో, బ్రతుకో తేల్చివేసేంతటిది. అదేదో విలాసమూ కాదు; వేదాంత సూత్రాల బోధనా కాదు. భవిష్యత్తులోని అరాజకము, దారిద్ర్యము, అఘాతల నుండి తప్పుకోవాలంటే, ప్రస్తుత పరిస్థితిలో ఇంతకన్నా మంచి మార్గం లేదని నా నమ్మకం" అంటూ పాఠాలప్పజెప్పారు.

బెర్ట్రండ్ రస్సెల్ "భూమి పైన, ధనంపైన సామూహిక అధికారమును నిర్వచించే ఎవరైనా సామ్యవాదానికి సన్నిహితుడు. అన్నిరకాల సామ్యవాదాల్లోను సామ్యంగా ఉన్నదేమిటయ్యా అంటే, ప్రస్తుత పెట్టుబడిదారీని పూర్తిగా గానీ, నామకా గానీ, నిషేధించటం. కృత్రిమమైన అసమానతను, అన్ని రకాల అక్రమ అవకాశాలను నిర్మూలించటమే వీటి ఉద్దేశం కనుక ప్రజాస్వామ్యం ప్రకారమే ఉన్నాయని చెప్పవచ్చు" అంటాడు.

మన నూనెశాఖ మంత్రి, ఈనాటికీ జీవించి ఉన్న ఆ వృద్ధ తత్త్వవేత్త పలుకులు, ఇప్పుడు మంత్రులు నివసిస్తున్న తీరుమబట్టి, సామ్యవాదానికి ఎలా తోడ్పడుతున్నాయో ఆలోచించుకోవాలి. ఎయిర్ కండిషన్డ్ గదులు, అంగరక్షక బలాలు, ఖరీదైన సామగ్రి, చిటికి మాటికి విమాన ప్రయాణాలు చేసే వ్యక్తులకు సామ్యవాదం గురించి చెప్పే యోగ్యతా లేదు; దారిద్ర్యాన్ని పారద్రోలుతున్నామని గొప్పలూ చెప్పుకో నక్కరలేదు. వ్యయం మీద మన పార్లమెంటు ఎలాంటి అదుపు ఉంచుతోందనేందుకు ఇది ఒక నిదర్శనం. పన్ను చెల్లించేవాడి ధనాన్ని అంచనాల సంఘం తెల్పిన రీతుల్లో ఎందుకు దుబారా అవుతున్నదన్న విషయాన్ని ఆఖరికి సామ్యవాద పండితుల్లు శ్రీ మాళవియా కూడా విమర్శించలేదు.


రాజధాని కబుర్లు

9—వ పేజీ తరువాయి

పడటం యెందుకు! మంచిదే; యిలాంటి పనిని ఎవరైనా తలపెడితే! వారు జీవించినంతకాలం, వారి ప్రభావం ఆంధ్రులమీద యెంతగానో పడింది. కాలం గడుస్తున్నకొద్దీ, వారి కీర్తి చంద్రికలు నలుదిశలా ప్రసరిస్తూ, వారి ప్రభావంయొక్క విశిష్టత మరింత స్పష్టమవుతూనే ఉంది.

ఆనాడు జాతీయ శక్తులన్నింటిని ఆయత్తపరచి, స్వరాజ్యస్థాపనకై ప్రజల్నందర్నీ ఉత్తేజపరిచారు. కుల, మత, ప్రాంతీయ, భాషా దురభిమానాలకు అతీతులై, సర్వమానవ శ్రేయస్సుకు పాటుపడ్డారు. ఆనాడు పరాయిదేశాన్ని, 'మనింట్లోంచి' వెళ్లకొట్టటానికి ఏకమైతే, ఈనాడు ఇంకో పరాయిదేశం 'మనింట్లో' దూరబడకుండా రక్షించుకోవటానికిగాను, మళ్లీమనం అంతా ఏకం కావాలి! ఆనాటి సాంఘిక సామాజిక పరిస్థితుల కంటే, ఈనాటి పరిస్థితులు ఏ విధంగానూ మెరుగ్గా లేవనే చెప్పాలి! కొంత మార్పు వచ్చిన మాట నిజమే! మార్పు సహజంగానే వస్తూనే ఉంటుందిగా! సాంఘిక దురన్యాయాలను అరికట్టాలసిన అవసరం యెంతైనా ఉంది. మనిషికీ, మనిషికి మధ్య అడ్డుగోడల బిగింపు ఇంకా ఎక్కువగానే కనిపిస్తోంది. ఆర్థిక వ్యత్యాసాలు ఎక్కువయి పోతున్నాయి. లక్షాధికారి కోటీశ్వరుడవుతుంటే, మధ్య — తరగతి కుటుంబీకుడు బీదవాడయిపోతున్నాడు. భాషా దురభిమానం వెర్రితలలు వేస్తోంది. ఉన్న చెడు — తత్వాలతోపాటు వర్గ పోరాటం కూడా హెచ్చిపోతోంది. ప్రజాస్వామ్యం పేరిట నియంతృత్వం చోటు చేసుకుంటోంది. సామాన్య మానవుని జీవితం రాను రాను దుర్భరమయిపోతోంది. నాడు జాతీయ పోరాటంలో ప్రముఖపాత్ర వహించిన కాంగ్రెసు సంస్థ దేశమంతటా అధికారాన్ని చేపట్టి దాన్ని సుస్థిరం చేసుకోవటానికి మాత్రమే భారీ ఎత్తున కుట్ర జరుగుతోంది. ప్రాథమిక హక్కులకే భంగం కలుగుతోంది. అశాంతి, అనిశ్చిత వాతావరణం, ప్రజల మనస్సుల్లో పేరుకొని ఉన్నాయి. ప్రభుత్వంవారు ప్రజలకు యిచ్చేది పోయి, ప్రజల దగ్గర మిగిలిఉన్న కాస్త 'పరపతిని' కూడా లాక్కుంటున్నారు. నాయకుడనే మాటకు గౌరవం నశించింది. ప్రజల్లో ఆత్మవిశ్వాసం సన్నగిల్లిపోతోంది. అశక్తత ప్రబలిపోతోంది. ఇలాంటి దుర్భరమైన, దురదృష్టకరమైన వాతావరణం వ్యాపించిఉన్న పరిస్థితుల్లో పెద్దల అడుగుజాడలను అనుసరించాలసిన ఆవశ్యకత, అవసరం ఎంతైనా ఉన్నవి. బాధ్యుడైన ప్రతి ఒక్కడూ తనను తాను విమర్శించుకోవటం చాలా అవసరం. పదిమందీ కూర్చుని, పంతులుగారి చిరస్మరణీయ జీవిత విశేషాలను సంస్మరించుకోవటంతోపాటు, ఆచరణ భాగంలో, ఎవరెవరు ఎంతెంత సాకేపడ్డారో లెక్కలు చూసుకోవటం అవసరం. వారికి స్మృతి చిహ్నం ఏర్పాటు చేయటంకన్నా, ఈ లెక్కలు తేల్చటం ఎంతో అవసరం.

ఇ. ఎల్. ఎన్. ★



బ్రిటిష్ నాట్యతార "బార్బరా టర్నర్".

వింత మనస్తత్వాలు గల "తల్లీ - బిడ్డలు"

ఆశ అనేది అందరికీ ఉంటుంది; ఉండాలి కూడా. తనూ, తనవాళ్ళూ, బాగుపడాలనీ పైకి రావాలనీ ఉండటం సృష్టిలో సహజం. అదే ప్రగతికి గతికూడా. అయితే ఈ 'ఆశ' వివిధమైన వ్యక్తిత్వాలనుబట్టి వివిధ రూపాలుగా మారుతుంది. దుర్బుద్ధి కలవారిలో వికటమవుతుంది. మంచి మనసుకలవారిలో ఇది అదో విశిష్టతగా ఉంటుంది. ఈ సూత్రాన్ని విరుద్ధ మనస్తత్వాలుగల భార్యాభర్తలలో నిరూపిస్తూ శ్రీ హరిహరా మూవీస్ వారు తీసిన చిత్రం 'తల్లీ బిడ్డలు'

అనే పేరుతో పెద్దవాడై పోలీసు ఇన్‌స్పెక్టరవుతాడు.

జమిందారింట్లో దత్త పుత్రుడుగా వెంకన్న సుపుత్రుడు కుమార్ (హరనాథ్) జన్సీ 'సద్బుద్ధు'లూ నేర్చుకోవటం, కొడుకు చెడునడతలు గమనించినా, మమతతో వెంకన్న 'ఇంటిగుట్టు'ను భద్రంగా దాచటం జరుగుతుంది.

కొడుకు ప్రయోజకుడయ్యాడని జమిందారుగారు తెలుసుకొని, అతని అకతాయితనం మాన్పేందుకు గుడి[illegible] కట్టాలని నిర్ణయించటం



'అందంగా కృష్ణకుమారి హుందాగా బాలయ్య' (తల్లీ బిడ్డలులో)

సంతానం లేదని పరితపించే తన భార్య ముచ్చట తీర్చేందుకు ఓ జమిందారు (నాగయ్య) గారు ఓ పిల్లవాణ్ణి దత్తు చేసుకోవాలనుకుంటారు. తన బిడ్డ బాగా బ్రతకాలని ఆశించి, జమిందారుగారి కారు డ్రైవరు వెంకన్న తన కొడుకునే తన భార్య లక్ష్మి (హేమలత) వద్దంటున్నా వినకుండా తీసుకువచ్చి అనాథ శిశువని జమిందారుకు ఇవ్వటం జరుగుతుంది.

ఈ లోగా జమిందారువారి భార్య ఓ కొడుకుని కనటం, తన కొడుకు భవిష్యత్తుకు అడ్డు వస్తాడని, వెంకన్న (లింగమూర్తి) ఆ పురిటి శిశువుని అపహరించుకు వెళ్ళి చంపబోగా, లక్ష్మి శిశువుతో పారిపోవటం జరుగుతుంది. కన్నకడుపు దూరమైందన్న ఆ వేదనతో జమిందారిణి మరణిస్తుంది. [illegible]

వల్ల ఆ గుడిబండ (కృష్ణకుమారి) కోసం తన మిత్రుడు డా. శివరామకృష్ణయ్య (డి టో) సంప్రదింపులు జరపటం జరుగుతుంది. కాని గీతా (కృష్ణకుమారి) అనబడే ఆ గుడిబండ, లక్ష్మి పెంచిన పోలీసు ఇన్‌స్పెక్టరు ప్రకాష్(బాలయ్యను) ప్రేమించటంలో కథ అడ్డంతిరిగి కుమార్‌తో ప్రకాష్‌కు విరోధం ఏర్పడుతుంది.

ఈలోగా పుష్ప (రాజశ్రీ) అనే వన్నెలాడి వలలో పడిన కుమార్ ఆస్తిని ధారాదత్తం చేయబోయేసరికి వెంకన్న అడ్డుపడగా, పుష్ప కత్తిపోటుకు గురై మరణించటం, ఆ నేరంమీద జమిందారు బందీకావటం కుమార్ బందీ అయ్యేదాకా రావటం అన్ని సినిమాల్లోనూ మాదిరే నాయకుడు ఆపదలో ఉండగా పోలీసులువచ్చి ఆదుకోవటం వక్కరాలన్నీ జరుగుతాయి. తన పుట్టు పూర్వోత్త[illegible]

నేరాలు ఒప్పుకుంటూ వెంకన్న [illegible] ప్రకాష్, గీతల వివాహంతో కథ ముగుస్తుంది.

నటీనటుల్లో బాగా నటించారని చెప్పుకోదగినవారు ఆ వెంకన్న, లక్ష్మి పాత్రలు ధరించిన లింగమూర్తి, హేమలతలకు పోతుంది. కథలో బిగువు, సెంటిమెంటు తగ్గించటానికి హాస్యజంట యథాశక్తి ప్రయత్నించారు. చిత్రం పొడుగునా కృష్ణకుమారి, రాజశ్రీ అందంగాను, బాలయ్య హుందాగాను ఉన్నారు. హరనాథ్‌కు ఇప్పుడిప్పుడే వివిధపాత్రల నటన అంతుపడుతున్నట్లనిపిస్తుంది.

టి. శంకర్రావు సంగీతం బాగానే వుంది, దేశవాళీయేగాక, విదేశీ బాణీ కావాలనుకున్న వారికి 'కం సెప్టెంబరు' లాంటివి కూడా చక్కగా విన్పిస్తాయి.

రచయిత యడవల్లి సాహిత్యం చాలా బిగువుగానే సాగింది. పాటల సాహిత్యం కూడా పసందుగా గాకపోయినా, గాయకులలో విస్పష్టత కొంత కొరవడటంవల్ల పూర్తిగా ఆనందించేందుకు వీల్లేకపోయింది.

కొన్ని దృశ్యాలలో ప్రతిభ కనపడినా, శ్రీ పి.యస్. శ్రీనివాసరావుకు తెలుగు సినిమా దర్శకత్వం అంతగా అలవాటుకానిదిగా కన్పిస్తుంది. ముందు ముందు ఇంకా మంచి ప్రయత్నాలు చేస్తారని ఆశించవచ్చు.

నేరపరిశోధక చిత్రాలు తీయాలంటే, ఇంకా మనం ఎంత అభివృద్ధి సాధించాలో అన్న విషయం అన్ని విధాల ఔత్సాహికతను నిరూపించే ఈ చిత్రం చూస్తే తెలిసిపోతుంది.

"నాగరాజ్"

అవీ • ఇవీ • అన్నీ

ఈనెలకుగాను, కొత్తగా వినబడే సినిమాల్లో 'అనుబంధాలు' ఒకటి, 'ఆప్తమిత్రులు' రెండూ వినవస్తున్నాయి.

శ్రీ రామకృష్ణ దర్శకత్వంగల 'అనుబంధాలు' వాసవీ వారి చిత్రం—ఇది వీరి తొలి ప్రయత్నం. ఇందులో జగ్గయ్య, కృష్ణకుమారి, గుమ్మడి మొదలైన అనుభవం గలవారేగాక, స్వర్ణ, నాగరత్నంలాంటి కొత్తవారు కూడా ఉన్నారు. ఈ తెలుగు చిత్రానికి తొలిసారి ఎం. బి. శ్రీనివాసన్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. బహుశా ఈ చిత్రం 'పాచ్' వర్క్ పూర్తి చేసుకొని మేలో సిద్ధం కావచ్చును. ఇందులో బేబీపద్మిని పేరు ప్రత్యేకం 'ఆప్తమిత్రులు' ఇదివరకే పేర్కొన్నట్లుగా అనుభవంగలసంస్థ శ్రీ రాజరాజేశ్వరీ వారి సాంఘిక చిత్రం. ఇందులో రామారావు, కాంతారావు, కృష్ణకుమారి, రాజసులోచన, రేలంగి ఉన్నారు. వీరు పైనెలకు దేశాటనం వస్తారు. దీని దర్శకత్వం శ్రీ నాగభూషణమే నిర్వహించారు. ప్రస్తుతం సెట్‌లమీద హడావుడిలోవున్నవాటిలో "లక్షాధికారి" "కానిస్టేబులు కూతురు" "లారీ డ్రైవరు" "[illegible]" [illegible] వారి "[illegible]" [illegible] న్నాయి. విష్ణుమాయలో కాంతారావు, కృష్ణకుమారి, రాజనాల, గుమ్మడి మొదలగువారు నటిస్తున్నారు. ఇటీవల వీరు అంజనేయుడు 'రాము డొక్కడే దేవు

తోనే నమ్మకంతో, గోపికలచేత 'కృష్ణగానా'నికి బదులు రామభజన చేయించడం చిత్రీకరించారు. మరోచిత్రం రాజ్యం పిక్చర్స్‌వారి 'సర్వసకాల' ఇందులో రామారావు, సావిత్రి నటిస్తున్నారు. పద్మజా ఫిలిమ్స్ అనే సంస్థ తీయదల్చుకున్న సాంఘికంలో భానుమతి, యస్వీ రంగారావులు బుక్ అయినట్లు తెలుస్తోంది. కోల్లావారి—మానాపురం అప్పారావు దర్శకత్వంలో

అవీ - ఇవీ - అన్నీ

'పరువు ప్రతిష్ఠ' పూర్తైంది. మే లోనే విడుదల కావచ్చును.

* * *

'విప్రనారాయణ' తో మరోసారి ఆంజనేయులుగా ప్రేక్షకుల నలరించనున్న తమిళ తెర విలన్ శ్రీ రాజ నాల ఈ 'సొద్య' చిత్రంపై అనుమానాలు. అందు విగ్రహం కూ ఈ నటుడిలో విగ్రహానికి "విగ్రహం" అవసరమైనవాట విందులకు కూడా ఉన్నాయి. పైగా కేవలం 'నమస్కార' వంటి "ఖాళీ" వని పూరించే నమస్కార బాణాలు వేయడం, ఏమ్ 'మిరియాలు' వాడరు కూడా, ఈయనలోని కలుపుగోలుతనం.

'రాజకీయ' తో రాజు పేదలో 'రాజసం' గానూ, ఇతరత్రా కూడా చమత్కరించిన ఈ నటుడు సేలం 'డ్రైవర్' చిత్రంలోను, 'బొబ్బిలియుద్ధం' లోనూ కూడ నటిస్తున్నారు.

ఈ వరకే నటులు, నటీమణులు కలిసి "ఎన్. టి. ఆర్" కు నిధి సేకరించే ప్రయత్నాల పైనం తెలిపి ఉన్నాము. ఈ నెలలో ఏలూరు, కరణ్ణాలు, విజయవాడ, హైద్రాబాద్‌లలో ప్రదర్శన లిస్తారుట. కాంతారావు, రాజనాల ప్రభృతులు "అలెగ్జాండర్" నాటకం లోని సీను నొకదానిని ప్రదర్శిస్తారు. రేలంగి, రేలంగి కూడ ఒక ప్రదర్శనము యిస్తారు మొత్తం మీద ఈ చిన్న ప్రదర్శనలన్నీ గల మేటి నటుల బృందం యిచ్చే "కదంబా" నికి హీరో ఎన్. టి. ఆర్. ఆధ్వర్యం వహిస్తారు.

* *

'పెళ్ళినంది' వారి 'బొబ్బిలియుద్ధం'

యిప్పుడే ప్రత్యక్షమైన ('పెళ్ళినంది' వారు రెండో చిత్రంగా 'బొబ్బిలి యుద్ధం' తీస్తున్నారు. దీని నిర్మాత, దర్శకుడు, నటుడు ('వెంగళరాయుడు') అయిన శ్రీ సీతారాం. దీనిని బ్రహ్మాండంగా నిర్మించే సూచనలు అగుపిస్తున్నాయి. ఇందులో తారాగణంగా భానుమతి, జమున, ఎన్. టి. రామారావు, రాజనాల, ముక్కామల, ఎస్. వి. రంగారావు, సి. ఎస్. ఆర్. మొదలైన పేరు పొందిన తారలు ఉన్నారు. పైగా మరో సంగతి. ఈ చిత్రంలో హైదరాబాద్ కు చెందిన ఎమ్. ఆర్. రాధా, (ప్రఖ్యాత తమిళ నటుడు) నటిస్తున్నారు.

ఈ చిత్రం 'బొబ్బిలి యుద్ధం' ను చిన్న వాళ్ళకి, ఆ వైపం ఎరిగిన వాళ్ళకి కూడా పెంపొందే పెద్ద తారల జాబితాతో కలిపి చూసుకుంటే ఈ సినిమా మీద మోజు ఎక్కువ పెరగొచ్చును. దీనికి సముద్రాల కలం అందిస్తున్నారు. నిర్మాణం సాగుతుంది సంగీత దర్శకత్వం [illegible]

'గాంధారీ గర్వభంగం' వారి 'పెంచిన ప్రేమ'

వెనుక గాంధారీ గర్వభంగం నిర్మించిన శ్రీకృష్ణ సాయి పిక్చర్సువారు ప్రఖ్యాత తమిళ చిత్రం 'అన్నై'ని 'పెంచిన ప్రేమ'గా డబ్ చేసి తెలుగులో మే నెలలోనే విడుదల చేయనున్నారని తెలుస్తున్నది. ఈ సంస్థ నిర్మాత శ్రీ వీరా అప్పారావు.

అన్నై చిత్రానికి ప్రెసిడెంట్స్ సర్టిఫికెట్ వచ్చిందని ఇదివరకే తెలుసుకున్నాము. ఇందులో భానుమతి, సావిత్రి, రంగారావు, చంద్రబాబు, [illegible] ప్రతి, హరనాథ్ మొదలగువారు నటించారు. ★



'పరువు ప్రతిష్ఠ'లో రామారావు.



'చదువుకున్న అమ్మాయిలు'లో నాగేశ్వరరావు.



సాధనా వారి 'తోబుట్టువులు'లో ఒక దృశ్యం.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra PatrikaPress 6 & 7, Thambuchetty Street Madras-1. Chief Editor: S. Sambhu Prasad.



కల్పన